ఆదివారం
గత వారంలోకి పై వెలుగులు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam


12-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 314 పేజీలు: 10+4 వెల: 6.50



ఇండియా కూటమిలో మమతకు పెరుగుతున్న మద్దతు

కోర్టులోనే మహిళా జడ్జిపై నిందితుడి దాడి

5లో

# హెల్దీ..వెల్దీ..హ్యాపీ

● మన ప్రభుత్వ నినాదం అదే ● ప్రజలే తొలి ప్రాధాన్యం ●మానవీయ కోణంలో సమస్యల పరిష్కారం ● స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ రేపు విడుదల ● కలెక్టర్ల సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి అధికారి పెత్తందారులా కాకుండా ప్రజాసేవకుల్లా పనిచేయాలని, పీపుల్ ఫస్ట్ అనేది మన విధానమని, హెల్దీ, వెల్దీ,హ్యాపీ మన నినాదం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజా సమస్యలను ఒక అధికారిలా కాకుండా.. మానవతా కోణంలో చూడా లని చెప్పారు. ప్రజలతో మన ప్రవర్తన మర్యాద పూర్వకంగా ఉండాలని, మనం మంచి పనులు చేస్తే ప్రజలు కచ్చితంగా అభినందిస్తారని ముఖ్య మంత్రి అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా సమస్యలు తెలుసుకోవడం, ప్రజల వినతుల వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రథమ ఈ రాష్ట్రంలో సంపదతో మళ్లీ అభివృద్ధి సాధ్యమవు తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.అభివృద్ధితో సంపద వస్తుందని, సంపదతో మళ్లీ అభివృద్ధి సాధ్యం అవుతుంద న్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు.

సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జి. జయలక్ష్మి సమావేశానికి హాజరైన మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపి, ప్రిన్సిపల్ సెక్రటరీలు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులకు స్వాగతం తెలిపారు. ఈ ఏడాది ఆగస్టులో మొదటి సారి కలెక్టర్ల సమావేశం జరిగిందన్నారు. ఆ సమావేశంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేస్తామన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. అనంతర క్రమంలో సిఎం చంద్రబాబునాయుడు మాట్లాడుతూ విధ్వంసం జరిగాక దాన్ని పునరుద్ధరించేందుకు చాలా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రతీ సంక్షోభంలోనూ అవకాశాలుంటాయని, వాటిని వెతుక్కోవడమే నాయకత్వం అవుతుందని చెప్పారు. సాధారణంగా ఈ తరహా సదస్సుల్లో విజన్ గురించి ప్రస్తావించి దాన్ని సాధించేందుకు లక్ష్యాలను నిర్దేశించాలన్నారు. ఇటీవల ఐటీ మంత్రి లోకేశ్ అమెరికాకు వెళ్లి గూగుల్ సంస్థను ఎపికి తీసుకువచ్చే ప్రయత్నం చేశారని, దానిఫలితమే విశాఖలో ఆసంస్థ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తోందని వెల్లడించారు. విశాఖకు గూగుల్ లాంటి సంస్థలు వస్తే అది గేమ్ చేంజర్ అవుతుందని అభిప్రా యపడ్డారు.

మొదటి కలెక్టర్ల కాన్ఫరెన్సు సమయానికి రాష్ట్రం మరీ చీకట్లో ఉందన్న చంద్రబాబు ఇప్పుడు పరిస్థితి కొంత మారిందని, ప్రజలు స్వేచ్ఛగా వ్యక్తీకరించే స్థితిలో ఇప్పుడు ఉన్నారని చెప్పారు. నవ్వుతూ ఆహ్వానిస్తున్నప్పటికీ, హెచ్చరికలూ చేస్తూ అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. గతంలో నెలలో మొదటి తేదీన జీతాలు ఇవ్వని >>2

# తప్పు జరిగితే జనం తిరగబడతారు..



## సరికొత్త ఎపి కోసం సమన్వయంతో పనిచేద్దాం -కలెక్టర్ల సదస్సులో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ, డిసెంబరు 11, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవస్థల మూలాలు గత ఐదేళ్లలో కదిలిపోయాయి. వాటిల్లోకి నిర్లక్ష్యం నిర్లిప్తత ఆవహించిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. పట్టాలు తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలో పెట్టడానికే చాలా సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. శాఖాపరంగా సమీక్షలు చేస్తున్నప్పుడు గత ఐదేళ్లలో వ్యవస్థలు ఎంత దారుణంగా పని చేశాయో తెలుసుకొంటుంటే ఆశ్చర్యపోవడమే నా వంతవుతోందన్నారు. ఈ పద్ధతి పూర్తిగా మారాలని, ప్రజల బాగు కోసం, రాష్ట్ర క్షేమం కోసం పనిచేసే విధానం అందరిలో రావాలని ఆకాంక్షించారు. రెండు రోజుల పాటు జరిగే జిల్లా కలెక్టర్ల సమావేశం బుధవారం సచివాలయంలో సిఎం చంద్రబాబునాయుడు అధ్యక్షతన మొదలైంది. ఈ సదస్సులో >>2



బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబు సమక్షంలో గూగుల్‌తో ఎంఒయు కుదిరిన దృశ్యం

# విశాఖలో 'గూగుల్'

## వ్యూహాత్మక పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం

### సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఒయు

**విశాఖపట్నం, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ వ్యూహాత్మక పెట్టుబడులకు విశాఖపట్నం కేంద్రంగా మారనుంది. గూగుల్ సంస్థకు చెందిన ప్రతినిధుల బృందం బుధవారం అమరావతిలో సిఎం చంద్రబాబు నాయుడును కలిసింది. ఈ ప్రతినిధి బృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలే నాయకత్వం వహించారు. వివిధ కృత్రిమ మేధ కార్యక్రమాలపై సహకరించే ప్రక్రియలో భాగంగా గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య డిసెంబరు 5న విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తర్వాత ఈ బృందం పర్యటన జరిగింది. భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు, దాని భవిష్యత్తు ప్రణాళికలు ముఖ్యంగా విశాఖపట్నం కేంద్రంగా ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టుబడుల ప్రణాళికలపై ఈప్రతినిధి బృందం ముఖ్యమంత్రికి వివరించింది. గూగుల్ గ్లోబల్ నెట్వర్క్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఉపాధ్యక్షుడు బికాష్ కోలే మాట్లాడుతూ గూగుల్‌కు >>2

# మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు

## షెడ్యూలు విడుదల చేసిన మంత్రి లోకేష్

### వాట్సప్ ద్వారా 153 పౌరసేవలకు కార్యాచరణ రెడీ

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం విడుదల చేశారు. వచ్చే ఏడాది మార్చి 17 నుండి 31 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఒత్తిడి లేకుండా రోజు విడిచి రోజు పరీక్షలు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ వెసులుబాటును సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని సూచించారు.

వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించే అంశంపై కలెక్టర్ల సదస్సులో మంత్రి నారా లోకేష్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఇక నుండి వెబ్‌సైట్ ద్వారా ప్రభుత్వ సమాచారం అంతా వచ్చేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జనన మరణాల ధ్రువ పత్రాల జారీకి పాటిస్తున్న విధానంపై సమీక్షించాలన్నారు. విద్యాశాఖలో ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ ఎకౌంట్ రిజిస్ట్రీ(అపార్) ఐడీ >>2

# ఆర్థిక సంక్షోభంనుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం

## ప్రతి రూపాయి సంపాదనకు ఎంతో కష్టపడుతున్నాం: ఆర్థిక మంత్రి పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు ప్రతి రూపాయి సంపాదించడానికి ఎంతో కష్టపడుతున్నామని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ ట్యాక్సెస్, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో అందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నామన్నారు. మిగిలిన శాఖలు కూడా ప్రతి రూపాయి ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి ఖర్చు చేయాలని ఆర్థిక మంత్రి అన్నారు. బుధవారం జరిగినకలెక్టర్ల సమావేశంలో పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా ఈ సమావేశంలో చర్చిద్దామన్నారు. సీఎం చంద్రబాబు సూచనలు, సలహాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. చంద్రబాబు మొదటిసారి సీఎం అయినప్పుడు ఎంత తపనతో పని చేశారో ఇప్పుడు కూడా అదే కమిట్‌మెంట్‌తో ముందుకెళ్తున్నారు.. మిగిలిన జీవితం ప్రజల కోసమే, ప్రతి పనిలోనూ మానవత్వం ఉండాలనే విధంగా అదే తపనతో పరిపాలన అందిస్తున్నారు అన్నారు. చంద్రబాబు పనితీరు అందరికీ మార్గదర్శకం.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వారసత్వంగా వచ్చిన ప్రధాన సమస్య రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పు.. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి నెలలో 99 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే సరిపోయిన పరిస్థితి.. అంతకుముందు రెండేళ్ల 107 శాతం రాష్ట్ర ఆదాయం జీతభత్యాలకే వెచ్చించిన పరిస్థితి.. ఒక లక్షా 14 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో



బుధవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల

ప్రతి వ్యవస్థను నిర్వీర్యం చేశారు. తాజాగా రెండు జిల్లాల్లో రివ్యూ చేపట్టడం జరిగింది.వాస్తవ పరిస్థితులు చూస్తే చాలా బాధనిపిస్తోంది. రూ.3 కోట్లు ఖర్చు పెడితే సరిపోయేది కానీ అలాకూడా చేయలేదు. దీంతో కెసి కెనాల్ గత ఐదేళ్లలో నాశనం అయిందిఅన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒకవైపు అప్పులు, ఆగిపోయిన ప్రాజెక్టులు, మరోవైపు ప్రజల ఆశలు, >>2



# హెల్మెట్ నిబంధన ఎందుకు అమలు చేయరు?

## పోలీసులను ప్రశ్నించిన హైకోర్టు

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిధి:** హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్న నిబంధనను అమలు చేయకపోవడంపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకోవడం లేదని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ ఏడాది జూన్ నుండి సెప్టెంబరు వరకు జరిగిన రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించక పోవడం వల్ల చాలా మంది మృతి చెందారని పిటీషనర్ కోర్టుకు తెలిపారు. దీనికి ఎవరు భాధ్యత వహిస్తారని న్యాయస్థానం ప్రశ్నించింది. హెల్మెట్ ధరించాలన్న నిబంధన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించింది. ట్రాఫిక్ విభాగంలో 8 వేల మంది సిబ్బంది అవసరం కాగా ప్రస్తుతం 1800 మంది మాత్రమే ఉన్నారని పోలీసుల తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. జరిమానా విధించినా వాహనదారులు చెల్లించడం లేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన ధర్మాసనం రవాణా శాఖ కమీషనర్‌ను సుమోటోగా ఇంప్లీడ్ చేసి వారంలోగా కౌంటర్ వేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# 2035కల్లా భారత్ అంతరిక్ష కేంద్రం

## కేంద్రమంత్రి జితేంద్రసింగ్ వెల్లడి

### 2040 నాటికి చంద్రునిపై కాలుమోపే అవకాశం



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** భారత్ సొంత అంతరిక్ష కేంద్రాన్ని 2035 కల్లా సిద్ధంచేసుకుంటున్నదని కేంద్ర శాస్త్రసాంకేతిక అంతరిక్ష శాఖ సహాయ మంత్రి జితేంద్రసింగ్ స్పష్టంచేసారు. 2040 నాటికిచంద్రుడిపై భారతీయుడు కాలుమోపే అవకాశం ఉందని తెలిపారు. సైన్స్ అండ్ టెక్నాలజీ, అంతరిక్ష మంత్రిత్వశాఖలుఈ ఏడాది ప్రతిష్టాత్మకంగాచేపట్టిన కార్యక్రమాలపై విలేకరుల సమావేశంలోమాట్లాడిన ఆయన ఈ వివరాలు తెలిపారు. చంద్రునిపై భారతీయ వ్యోమగామిని దింపాలనే ప్రణాళికలతో అంతరిక్ష పరిశోధనలో ప్రధాన మైలురాయిని సాధించడానికి సిద్ధంగా ఉంది. 2035 నాటికి భారత్‌సొంత స్పేస్‌స్టేషన్‌ను ఏర్పాటుచేసుకుంటుందని అంతరిక్ష కేంద్రాలుకలిగి ఉన్న అమెరికావంటి దేశాలసరసన త్వరలో భారత్ నిలవనుందని ఆయన అన్నారు. దేశ మొట్టమొదటి అంతరిక్షయాత్ర గగన్‌యాన్ మిషన్‌కు సంబంధించిన వివరాలు చెపుతూ 2026 లోగా భారతీయ వ్యోమగామి గగన్‌యాన్ మిషన్‌కింద అంతరిక్షంలోకి వెళతారని ఆయన అన్నారు. అంతే కాకుండా భారత్‌చేపడుతున్న తొలి మానవ సహిత డీప్ ఓషన్‌మిషన్ సముద్రయాన్‌లో భాగంగా మత్స్య 6000 జలాంతర్గామిని రూపొందిస్తున్నామన్నారు. జలాంతర్గామిలో ముగ్గురు కూర్చుని ఆరు కిలోమీటర్ల సముద్ర గరిష్టలోతుకు చేరుకోవచ్చని దాంతోసముద్రవనరులు జీవ వైవిధ్యాన్ని అధ్యయనంచేయొచ్చని తెలిపారు.

సముద్ర గర్భ అన్వేషణలో తోడ్పడే మానవ సహిత జలాంతర్గామి ఇదేనని చెప్పారు. ఈ నౌకను చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ అభివృద్ధి చేసిందన్నారు. ఇదే ప్రారంభం అయితే దేశ మొట్టమొదటి మానవసహిత సముద్ర అన్వేషణ మిషన్‌గా దీనికి గుర్తింపు దక్క >>2

# కొత్త పర్యాటక విధానం విడుదల చేసిన సర్కార్

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పర్యాటక పాలసీ 2024 29 జీవో (ఎం.ఎస్.నంబర్ 17)ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. 2025, మార్చి 31తో పాత టూరిజం పాలసీ ముగియనుడటంతో నూతన పర్యాటకపాలసీని సర్కార్ రూపొందింది. స్వర్ణాంధ్ర టూరిజం పాలసీ 2029లో పలు ముఖ్యాంశాలను పొందుపర్చారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పనతో రాష్ట్ర పర్యాటకానికి ఊతంలభించనుంది. రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి ప్రోత్సాహం, ఉద్యోగాల కల్పన, సాంస్కృతిక మార్పిడి సులభతరం చేసేలా పాలసీ రూపకల్పన చేశారు. రాష్ట్ర గ్రాస్ వ్యాల్యూ యాడెడ్ (జీవీఏ)లో పర్యాటక రంగం వాటా 4.6శాతంనుంచి 8 శాతానికి పెంచడంతో.. 20 శాతం పైబడి జీవీఏను కంట్రిబ్యూట్ చేయాలన్నది సర్కార్ యోచన. పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలను 12 శాతం నుంచి 15 శాతానికి పెంపొందించాలని నిర్ణయించారు. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడం, విదేశీ పర్యాటకుల రాకలో టాప్ 10 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని చేర్చేలా పర్యాటక పాలసీని రూపొందించారు. పర్యాటకుడు పెట్టేఖర్చును (సగటు వ్యయం)రూ.1700నుంచి రూ.25000కు పెంచారు.

ఏదైనా పర్యాటక ప్రాంతంలో పర్యాట కులు 1 నుంచి 5 రోజులు ఉండేలా మౌలిక వసతులను కల్పించేలా ఏర్పాట్లు చేయనున్నారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థం పెంచే ప్రక్రియలో భాగంగా హోటళ్లలో గదుల సంఖ్యను 3,500 నుంచి 10,000కు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ విధా నంలో ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడం, స్థానిక పర్యాటకాన్ని, జనసమూహాలను కృషి చేయనున్నారు. దీర్ఘకాలిక పర్యాటకం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు.

## వేడుకలకు రమ్మంటున్న

# ఫ్లెమింగో విహంగాలు

### పక్షుల పండుగకు పులికాట్ సిద్ధం

**తడ, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ఉమ్మడి రాష్ట్రంలోనే పులికాట్ సరస్సు కేంద్రంగా ఫ్లెమింగో ఫెస్టివల్ పేరుతో పక్షుల పండగ నిర్వహించేవారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో ఈ పండుగను ఇంకా ఘనంగా నిర్వహించి పర్యాటకులను విశేషంగా ఆకర్షించాలని ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈసారి 2001లో ఈ పండుగ ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో పక్షుల పండుగపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. జనవరి నెలలో ఖచ్చితంగా ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించాలని అధికార యంత్రాంగం కూడా ఏర్పాట్లు ప్రారంభించింది. ప్రస్తుతం తిరుపతి జిల్లాకు మారిన సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో తడ, సూళ్లూరుపేట, అటకానితిప్ప, నేలపట్టు, భీములవారిపాలెం తదితర చోట్ల పండుగ జరుపుతామని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ఇటీవల ప్రకటించారు. దీనికి తగ్గట్లే సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఒకటికి రెండుసార్లు ముఖ్యమంత్రిని కలిసి ఈ పండుగకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తాజాగా ఆమె మంగళవారం తాడేపల్లిలో సిఎంను కలిసి ఫ్లెమింగో ఫెస్టివల్‌పై మాట్లాడారు. ఈ సారి ఉమ్మడి ప్రభుత్వంలోని పలువురు ప్రముఖులను ఈ పండుగకు ఆహ్వానించి పక్షుల పండుగకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రయత్నిస్తున్నారు. ఇటీవల భారీ వర్షాలు కురిసిన కారణంగా పులికాట్ సరస్సులో సంమృద్ధిగా నీరు చేరింది. నేలపట్టు చెరువులోని కడప చెట్లపై పక్షులలో రారాజుగా పిలిచే పెలికాన్లు ఎక్కువ సంఖ్యలో కొలువుతీరాయి. గూడబాతుగా ఈ ప్రాంతంవారు ఈ పక్షులను పిలుస్తు >>2



పులికాట్, నేలపట్టులో విదేశీ విహంగాల విన్యాసాలు



రాజ్‌కపూర్ 100వ జయంతి సందర్భంగా బుధవారం ఆయన కుటుంబ సభ్యులతో ప్రధాని మోడీ

# హెల్దీ..వెల్దీ..హ్యాపీ

>> పరిస్థితి ఉంటే ఇప్పుడు పెన్షనర్లకూ మొదటి తేదీనే పెన్షన్ ఇవ్వగలుగుతున్నామన్నారు. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టప్రకారం శిక్షించాల్సిందే అని, ఆ విషయంలో కలెక్టర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పాలనలో వేగం పెరిగితేనే ప్రజలకు వేగంగా సేవలు అందుతాయని, అప్పుడే పెట్టుబడులు కూడా వస్తాయని పేర్కొన్నారు. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీ పడినట్టే జిల్లాల మధ్య కలెక్టర్లు కూడా పోటీ పడాలన్నారు.

**సంక్రాంతి కల్లా రహదారుల మరమ్మతులు**

ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని, 48 గంటల్లో డబ్బులు జమ చేస్తున్నామని, ఐదేళ్లలో పాడైన రోడ్లన్నింటికీ మరమ్మతులు చేస్తున్నామని.. సంక్రాంతి కల్లా గుంతలు పూడుస్తామని ముఖ్యమంత్రి అన్నారు. గూగుల్ సాయంతో విశాఖ ఏజెన్సీలో గంజాయి సాగును కనుగొన్నామని, సాయిల్ టెస్టింగ్, సాయిల్ హెల్త్ వంటి వాటికి కూడా టెక్నాలజీ సాయం తీసుకుంటామన్నారు.

**స్వర్ణాంధ్ర - 2047 విజన్‌తో పాలన**

స్వర్ణాంధ్ర విజన్ - 2047ను ఈనెల 13న ఆవిష్కరిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీ స్థాయిలో విజన్ రూపొందించామని దాని ఆధారంగా పాలన సాగాలన్నారు. 15 శాతం వృద్ధి రేటును లక్ష్యంగా పెట్టుకుని జిల్లాల కలెక్టర్లు ఫలితాలు రాబట్టాల్సి ఉంటుందన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ లేనంతగా 64 లక్షల మంది పేదలకు పింఛన్లు ఇస్తున్నామని, ప్రతీ ఏడాది 33 వేల కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. విజన్ ఆంధ్రా 2047 డాక్యుమెంట్‌లో ప్రస్తావించిన ప్రస్తుత ధరల వద్ద స్థూల జిల్లా దేశీయ ఉత్పత్తి అంచనాలో పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ2022- 23 లో విశాఖపట్నం జిడిపిఎస్ రూ.1,19,268 కోట్లు ఉండగా అది 2028- 29 నాటికి రూ.2,64,781 కోట్లకు చేరుకోవడానికి కారణం పరిశ్రమలు, సర్వీసు రంగాల కంట్రిబ్యూషన్ అధికంగా ఉండటం, తిరుపతి, కృష్ణపట్నం, శ్రీ సిటీ, నెల్లూరు, చెన్నై ట్రై సిటీ హబ్‌గా తిరుపతికి లాజిస్టిక్ అవకాశాలు ఉండటం వల్ల ఆ జిల్లా ప్రస్తుత జిడిపిఎస్ రూ.67,487 కోట్లు 202829 నాటికి రూ.1,69,469 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేయడం జరిగింది.ఒకప్పుడు అనంతపురం, కర్నూలు, కడప చాలా వెనుకబడిన జిల్లాలుగా ఉండేవి, అయితే అవి ఇప్పుడు బాగా అభివృద్ధి చెందాయన్నారు.

**మారిన పరిస్థితులతో భారీగా పెట్టుబడులు**

అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిపై 7 శ్వేత పత్రాలు విడుదల చేశామని, 20 పాలసీలు తీసుకువచ్చామని.. ఇవన్నీ చూసి రూ. 4 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని, వీటి ద్వారా 4 లక్షల ఉద్యోగావకాశాలు కలుగుతాయని వివరించారు. అమరావతి అభివృద్ధికి రూ. 31 వేల కోట్లు సమకూర్చామని, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఒకేరోజు గ్రామ సభలు నిర్వహించడం ద్వారా గ్రామాల్లో తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులను వచ్చే సంక్రాంతి నాటికి పూర్తయ్యేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు.



బుధవారం కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న వివిధ జిల్లాల కలెక్టర్లు

# విశాఖలో 'గూగుల్'

>> ఆంధ్రప్రదేశ్ కీలక భాగస్వామి రాష్ట్రమని పేర్కొన్నారు. భవిష్యత్తులో చేపట్టనున్న ముఖ్యమైన కొత్త కార్యక్రమాల గురించి ఆయన తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తన నాయకత్వంలో చేసిన కృషి ఫలితంగా ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధిపై ఐటీ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఐటి రంగం ఘణనీయమైన అభివృద్ది జరిగిందని గుర్తు చేశారు. అంతేగాక దేశంలో ఐటీ రంగాన్ని ఆంధ్రప్రదేశ్ ఎలా మారుస్తుందో సిఎం తెలియజేశారు. రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదించిన పెట్టుబడులను స్వాగతిస్తున్నట్టు సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. అంతేగాక గూగుల్ సంస్థకు అవసరమైన ప్రోత్సాహకాలను అందించనున్నట్టు సిఎం హామీ ఇచ్చారు. ఈ చర్యలు రాష్ట్రంలో పటిష్టమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడం మరియు ఉపాధి అవకాశాలను మెరుగు పరిచేందుకు దోహద పడనున్నాయి.లక్ష్యంగా పెట్టుకున్నాయి. గూగుల్ సంస్థ రాష్ట్ర భాగస్వామ్యంతో పురోగమిస్తున్నందున గూగుల్ గ్లోబల్ మరియు స్థానిక బృందం క్రమం తప్పకుండా నిమగ్నమవ్వడం కొనసాగించనున్నాయి.దీని కోసం రెండు వైపుల వ్యూహాత్మక సహకార ఆవగాహనా ఒప్పందంపై కూడా సంతకం చేశాయి.ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేశ్ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ లీడర్‌షిప్‌తో తన సమావేశాన్ని గుర్తు చేసుకున్నారు. అక్కడ గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడానికి అనంతకు చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో చర్చించే అవకాశం కూడా లభించిందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.కొత్త ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడిదారుల అభిప్రాయంలో గణనీయమైన మార్పును సాధించిందని.కొత్త ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే రాష్ట్రం ఇప్పటికే రిలయన్స్ ఇండస్ట్రీస్,టాటా గ్రూప్,ఆర్సెలర్ మిట్టల్, నిప్పన్ స్టీల్ మరియు భారత్ ఫోర్జ్ వంటి గ్లోబల్ ఇండియన్ మేజర్‌ల నుండి పెద్ద ఎత్తున పెట్టుబడుల ప్రతిపాదనలను ఆకర్షించింది. ఈ పరిణామాలు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే పరిమితం కాకుండా యావత్ దేశానికి ఐటి రంగం అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్‌గా దృఢంగా నిలబెట్టనున్నాయి. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచస్థాయి వసతులతో ఏపి మారిటైమ్ పాలసీ

## ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఇక్కడే

## 2024-29 మారిటైమ్ పాలసీ విడుదల చేసిన ప్రభుత్వం

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపి మారిటైమ్ పాలసీ2024-29ని ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రంలో పోర్టు ఆధారిత అభివృద్ధి, పారిశ్రామిక ప్రాజెక్టులు, షిప్ బిల్డింగ్ క్లస్టర్లు, లాజిస్టిక్స్, ఇతర మారిటైమ్ సేవలు అందించేలా నూతన పాలసీని రూపొందించింది. ఏపీ మారిటైమ్ విజన్‌ను ఆవిష్కరించటంతో పాటు భారీ ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేలా ప్రభుత్వం కొత్త విధానం రూపొందించింది. సుదీర్ఘమైన తీరప్రాంతం, వ్యూహాత్మకంగా అనువైన ప్రాంతాన్ని పోర్టులు, ఇతర ప్రాజెక్టుల అభివృద్ధికి వినియోగించేలా విధాన రూపకల్పన చేసింది. 2030 నాటికి భారత మారిటైమ్ గేట్ వేగా ఏపీని మార్చేందుకు వీలుగా కార్యాచరణ చేపట్టింది.

**పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కొత్త విధానం:**

ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాలు కల్పించేలా విధానాన్ని ప్రభుత్వం రూపొందించింది. కార్గో హ్యాండ్లింగ్ సామర్థ్యాన్ని పెంపొందించేలా మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించింది. పోర్టుల పరిధిలోని ప్రాంతాలను పారిశ్రామిక, లాజిస్టిక్ క్లస్టర్లుగా అభివృద్ధి చేయటంతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా కొత్త విధానం ఉండనుంది. షిప్ యార్డులు, షిప్ బిల్డింగ్, మరమ్మతులు చేపట్టేలా కార్యాచరణతో పాటు అనుబంధ మారిటైమ్ సేవలు అందించేలా కొత్త విధానం ఉండనుంది.

ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండేలా: ప్రపంచంలోని 20 భారీ పోర్టుల్లో ఒకటి ఏపీలో ఉండే విధంగా సామర్థ్య పెంపు లక్ష్యంగా కొత్త మారిటైమ్ పాలసీ రూపొందించింది. 2047 నాటికి దేశంలోని పోర్టుల్లో నిర్వహిస్తున్న మొత్తం కార్గోలో 20 శాతం ఏపీలోనే నిర్వహించేలా కార్యాచరణ చేపట్టింది. నౌకల టర్న్ అరౌండ్ సమయాన్ని 15 గంటల కంటే తక్కువకు తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. పోర్టు సంబంధిత వ్యవహారాల్లో 5 వేల మంది నిపుణులను 2028 సంవత్సరం నాటికల్లా తయారు చేయాలని లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది. మారిటైమ్ పాలసీ అమలుకు ఏపీ మారిటైమ్ బోర్డును నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ ఉత్తర్వులు ఐ అండ్ ఐ శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్ జారీ చేశారు.

# మార్చి 17 నుంచి టెన్త్ పరీక్షలు

>> జారీ సమయంలో ఎదరైన ఇబ్బందులను ప్రస్తుతం మార్పు చేసి సరిచేస్తున్నట్లు తెలిపారు. విధానాలను సగం నుండి డిజటలైజ్ చేయడమే కాక పూర్తిగా వాటి ప్రాసెస్‌ను రీ-ఇంజనీరింగ్ చేయాల్సి ఉందని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచంలో యుఎఇ మాత్రమే ఒకే ప్లాట్‌ఫాంపై పౌరసేవలనందిస్తోందన్నారు. ప్రభుత్వ సమాచారం ఒకే చోట ఉండేలా హెచ్‌టిటిపిఎస్‌ష//డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఎపి.జిఓవి.ఇన్/ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని వెల్లడించారు. 153 పౌరసేవలు వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేసామన్నారు.

# ఫ్లెమింగో విహంగాలు

>> న్నారు. పులికాట్ సరస్సులో సంవృద్ధిగా నీరు చేరడం వలన విహంగాల విన్యాసాలు ఎక్కువగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ఇక్కడ సముద్రపు రామచిలుకలు అని పిలిచే ఫ్లెమింగోలు గుంపులు గుంపులుగా విహరిస్తున్నాయి. వీటిని తిలకించేందుకు పర్యాటకులకు ఉత్సాహపడుతున్నారు. అయితే స్థానిక వన్యమృగ సంరక్షణవారు విదేశీ విహంగాలపై తగిన ప్రచారం చేయలేకపోతున్నారు. గతంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు కూడా క్రమబద్ధీకరించలేక పర్యాటకులకు ఏ విధంగాను సహకారం అందించడం లేదని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ సారి ఫ్లెమింగో ఫెస్టివల్ ఘనంగా నిర్వహించి దూరప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి విహరించి పర్యాటకులకు వినోదం కలిగించే విహంగాలపై ప్రచారం విస్తృతం చేయాలని భావిస్తున్నారు. ఆ మేరకు ఈసారి ఫలితం ఉంటుందని స్థానికులు కూడా గట్టిగా నమ్ముతున్నారు.

# ఆర్థిక సంక్షోభంనుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం

>> ఆకాంక్షలు. మరో వ్యక్తి అయితే నిద్రపోలేని పరిస్థితి.. కానీ సిఎం చంద్రబాబు ప్రజాక్షేమమే ధ్యేయంగా కష్టపడుతున్నారు. నేను ఈరోజు ఒక ఆర్థిక శాఖ మంత్రిగా ఈ స్థాయికి రావడం వెనుక సిఎం అందించిన ప్రోత్సాహమే కారణమన్నారు. మనమంతా ఆయన అడుగుజాడల్లో పని చేద్దాం.. ఆయన హైదరాబాద్‌ని ఎలా ట్రాన్స్ ఫార్మ్ చేశారో అలాగే ఈ రాష్ట్రాన్ని కూడా మళ్లీ పరుగులు పెట్టిస్తారు.చంద్రబాబు వద్ద పనిచేయడం ఒక గొప్ప అవకాశం.. ముఖ్యమంత్రి ఈ ఆరు నెలల్లో మూడు నెలల పాటు తన డిన్నర్‌ని సెక్రటరియేట్‌లో చేశారు. ఆయన ఎందుకు అంత కష్టపడుతున్నారు అంటే ప్రజలకు సేవ చేయాలి, పని చేయాలి అనే తపన.. ఆయన పని చేస్తున్న తీరు చూస్తే, మనలో ఓ నమ్మకం ఏర్పడుతుంది.. ఈ రాష్ట్రాన్ని పునర్మించడానికి మనవంతు పని చేద్దాం.మన సీఎం టీమ్ గా.. ప్రజల కోసం పనిచేద్దాం. రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని ఇచ్చే పరిస్థితుల్లో మీరున్నారు.. దీన్ని సద్వినియోగం చేసుకుందామన్నారు.

# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి జైపూర్ నుంచి ఢిల్లీకి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు11:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైపూర్ పర్యటన ముగించుకున్నారు. తన బంధువులకు సంబంధించిన శుభకార్యం ఉండటంతో తన కుటుంబ సభ్యులతో కలిసి సిఎం జైపూర్‌కు వెళ్లారు. శుభకార్యం అనంతరం బుధవారం సాయంత్రం ఢిల్లికి వెళ్లారు. కాగా, రెండు రోజుల పాటు సిఎం ఢిల్లీలో పర్యటించనున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున కేంద్ర మంత్రులు దిల్లీలో అందుబాటులో ఉంటారు. దీంతో పలువురు మంత్రులను కలిసేందుకు అపాయిమెంట్ తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆయా శాఖల నుంచి వివిధ పథకాలు, గ్రాంట్ల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధుల విడుదల చేయాలని కేంద్రమంత్రులకు విజ్ఞప్తి చేసే అవకాశం ఉంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 604609
2nd Prize Rs.7000/- 15899
3rd Prize Rs.3500/-
01687 11885 32621 50279 50909
62363 64806 82774 83060 87776
4th Prize Rs.200/-
0360 1699 2010 3994 5994
7389 7885 8177 8662 8821
5th Prize Rs.100/-
0366 1423 2453 2591 3214
3790 4233 7813 8062 8831
6th Prize Rs.50/-
0067 2076 3441 5405 6901 8537
0122 2331 3463 5416 6922 8559
0467 2334 3507 5531 7225 8731
0514 2360 3911 5548 7351 9127
0521 2406 3971 5564 7641 9142
0562 2421 4030 5608 7647 9200
0675 2515 4093 5681 7683 9330
0738 2562 4341 5819 7721 9457
0948 2595 4545 5862 7780 9479
1041 2702 4641 6000 7876 9514
1143 2726 4796 6014 8117 9679
1313 3061 4829 6026 8265 9691
1361 3292 4973 6147 8296 9807
1394 3326 5123 6278 8343 9983
1401 3345 5128 6499 8344 9990
1710 3356 5265 6579 8459
1890 3420 5312 6877 8508

SINGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 369847
2nd Prize Rs.7000/- 84653
3rd Prize Rs.3500/-
01735 12869 34629 38766 42097
47898 53555 60344 70428 95037
4th Prize Rs.200/-
0696 0883 1505 2578 3477
5702 6679 7093 7707 8487
5th Prize Rs.100/-
0398 1460 1510 3592 3860
4605 5836 6403 8547 9903
6th Prize Rs.50/-
0100 1556 3480 5241 6857 8746
0197 1581 3518 5419 6913 8769
0340 1703 3762 5433 6961 8831
0343 1951 3838 5605 6971 8836
0346 2011 3910 5606 7035 8858
0487 2412 3983 5698 7137 8922
0621 2513 4008 5849 7359 9027
0700 2527 4019 6111 7411 9069
0769 2595 4117 6250 7486 9148
0801 2636 4302 6290 7503 9388
0863 2690 4411 6357 7527 9554
1040 2709 4622 6368 7626 9568
1273 2807 4850 6518 7860 9592
1389 3090 4936 6723 8137 9715
1472 3131 4986 6807 8325 9742
1516 3214 5142 6812 8442
1525 3397 5157 6818 8644

KUIL SERIES Dr No:24
1st Prize Rs.100000/- 085239
2nd Prize Rs.7000/- 13019
3rd Prize Rs.3500/-
18940 42061 44402 55219 59815
65435 74786 74816 75849 96675
4th Prize Rs.200/-
0826 1016 1173 2346 3910
4437 5484 6525 8349 8901
5th Prize Rs.100/-
0710 1541 3037 3857 4768
5826 6564 6987 9150 9901
6th Prize Rs.50/-
0060 1922 4214 5205 7095 8757
0267 1934 4282 5335 7132 8761
0377 2037 4330 5384 7508 8786
0595 2108 4390 5406 7542 9269
0763 2168 4423 5461 7565 9279
0765 2237 4555 5608 7711 9310
0867 2524 4676 5872 7779 9315
0961 2605 4683 5939 7808 9457
1018 2641 4769 6050 7837 9485
1226 3253 4773 6075 8031 9488
1228 3549 4795 6114 8064 9669
1236 3648 4879 6144 8069 9711
1668 3822 4882 6191 8286 9731
1671 3835 4902 6304 8292 9856
1719 3842 4981 6373 8656 9858
1809 4084 5107 6645 8688
1829 4097 5189 6927 8739

ROSA SERIES Dr No:24
1st Prize Rs.100000/- 845268
2nd Prize Rs.7000/- 69623
3rd Prize Rs.3500/-
03999 08915 62843 65985 73406
74221 75687 76141 94217 94454
4th Prize Rs.200/-
0152 1287 2361 3547 6166
6321 6926 8125 8468 8983
5th Prize Rs.100/-
0240 0953 1523 1604 4749
6543 8221 9047 9255 9910
6th Prize Rs.50/-
0034 1784 2902 4791 6860 8775
0061 1799 2917 4984 7013 8791
0106 1902 2942 5149 7092 8849
0140 2033 3064 5210 7107 8902
0196 2057 3121 5249 7188 8944
0219 2157 3156 5314 7227 9086
0289 2175 3252 5450 7316 9087
0394 2243 3400 5529 7515 9115
0514 2291 3515 5711 7802 9162
0522 2301 3659 5791 7860 9464
0703 2334 3860 5855 7867 9673
0705 2461 3893 5865 7872 9825
0942 2473 3980 5890 8323 9839
1322 2484 4012 6120 8356 9956
1365 2540 4183 6415 8411 9979
1748 2646 4279 6744 8422
1779 2845 4620 6768 8479

DEAR SERIES Dr No:24
1st Prize Rs.100000/- 273895
2nd Prize Rs.7000/- 56284
3rd Prize Rs.3500/-
03078 24576 25214 27932 38074
48686 58350 68916 72534 80540
4th Prize Rs.200/-
0268 0778 1009 1289 1656
2676 3234 5671 7948 9809
5th Prize Rs.100/-
2106 2166 2296 5101 6459
6911 7271 8866 9000 9588
6th Prize Rs.50/-
0147 1342 3052 5309 7048 8659
0160 1422 3241 5451 7211 8668
0406 1601 3446 5510 7246 8769
0438 1605 3555 5602 7255 8911
0450 1648 3572 5612 7364 9001
0502 1795 3583 5630 7492 9090
0575 1915 3775 5867 7554 9430
0606 2033 3820 5891 7749 9475
0689 2076 4422 5976 7797 9521
0814 2403 4722 5985 7858 9541
0866 2530 4773 6012 7905 9589
0926 2594 4868 6189 8071 9605
1004 2661 5082 6241 8379 9679
1041 2777 5092 6261 8382 9860
1114 2835 5107 6370 8600 9996
1273 2839 5201 6407 8607
1298 3047 5303 6473 8653

THANGAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 923421
2nd Prize Rs.7000/- 45476
3rd Prize Rs.3500/-
09514 16765 17792 25480 44904
55838 63607 69916 80617 96753
4th Prize Rs.200/-
1133 1580 1929 2882 3246
5521 6793 7528 9011 9319
5th Prize Rs.100/-
1394 1843 3206 4450 5201
5565 5844 7874 9226 9438
6th Prize Rs.50/-
0018 1957 3526 5195 7131 8857
0087 2013 3729 5388 7152 8966
0094 2136 3895 5405 7193 9040
0353 2198 4079 5416 7206 9051
0372 2229 4084 5431 7383 9089
0544 2359 4115 5467 7537 9119
0631 2370 4284 5552 7645 9152
0835 2409 4367 5589 7698 9267
0876 2425 4384 5611 7787 9296
0883 2605 4395 5688 7914 9337
1009 2643 4434 5724 7943 9358
1149 2985 4536 5913 8213 9649
1178 3145 4568 6312 8390 9824
1360 3203 4779 6476 8399 9851
1813 3266 4818 6895 8506 9980
1830 3432 4961 6905 8559
1832 3516 4990 7014 8595

THE GOVERNMENT OF BODOLAND
Results of 11/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:24
1st Prize Rs.100000/- 186350
2nd Prize Rs.7000/- 59504
3rd Prize Rs.3500/-
04426 11864 15656 18035 20099
51751 60777 65768 76018 92321
4th Prize Rs.200/-
0446 1048 2161 2437 3463
3505 5301 8115 8458 9841
5th Prize Rs.100/-
1224 3824 4327 4869 5025
7140 7997 8681 8991 9758
6th Prize Rs.50/-
0008 1494 3346 5562 6958 8570
0059 1719 3601 5574 7059 8783
0097 1938 3883 5580 7117 8896
0132 2049 3909 5781 7126 8904
0398 2066 3984 5906 7185 9308
0443 2237 4108 5989 7446 9318
0523 2306 4111 6074 7468 9339
0525 2361 4240 6075 7622 9352
0574 2409 4612 6090 7874 9522
0686 2425 4630 6093 8020 9530
0737 2514 4722 6113 8056 9562
0911 2658 4753 6173 8098 9786
0933 2719 4824 6223 8133 9801
0995 2926 4841 6224 8256 9833
1024 2928 4972 6474 8312 9892
1145 3021 4995 6651 8479
1253 3103 5228 6878 8528

NALLANERAM SERIES Dr No:24
1st Prize Rs.100000/- 998592
2nd Prize Rs.7000/- 76643
3rd Prize Rs.3500/-
02428 08527 12032 24497 43332
54288 62393 74550 86832 95464
4th Prize Rs.200/-
0556 2210 2971 3790 3940
4787 6004 7829 9094 9561
5th Prize Rs.100/-
1259 3732 5147 6105 6251
7314 7703 8119 8301 8658
6th Prize Rs.50/-
0019 1315 2615 4590 7471 8758
0024 1388 2637 4958 7476 8844
0108 1461 2797 5021 7507 8939
0157 1536 2818 5390 7557 8940
0292 1538 3110 5439 7571 8999
0295 1579 3393 5691 7578 9136
0368 1582 3408 5703 7665 9493
0409 1605 3412 5735 7775 9518
0615 1673 3463 6053 7808 9546
0731 1882 3571 6075 7868 9621
0840 1939 3590 6620 7950 9661
0986 1959 3728 6737 8142 9772
1066 1971 3806 6812 8365 9878
1149 2069 3903 7072 8555 9926
1152 2192 4098 7084 8582 9946
1176 2370 4389 7197 8616
1280 2468 4585 7242 8639

KUMARAN SERIES Dr No:24
1st Prize Rs.100000/- 622156
2nd Prize Rs.7000/- 57335
3rd Prize Rs.3500/-
04016 07090 12006 17721 55390
72740 74277 76078 79479 90794
4th Prize Rs.200/-
1203 3268 5126 5377 6260
6668 7548 7884 8015 8813
5th Prize Rs.100/-
1153 3147 4707 4797 5274
5646 7059 7544 9157 9851
6th Prize Rs.50/-
0315 1968 3942 5590 7177 8808
0460 2165 4114 5605 7213 8896
0657 2359 4262 5629 7259 9056
0688 2362 4387 5686 7273 9122
0754 2387 4449 5829 7351 9291
0844 2569 4458 5958 7498 9391
0951 2579 4471 5979 7753 9396
1018 2602 4475 6039 7819 9424
1031 2835 4550 6132 7962 9445
1132 2911 4675 6466 7987 9467
1288 3220 4733 6497 8065 9632
1399 3385 5061 6698 8116 9703
1417 3501 5067 6796 8137 9704
1615 3566 5176 6911 8258 9824
1703 3599 5460 6920 8421 9850
1776 3669 5509 7054 8542
1821 3673 5576 7070 8758

VISHNU SERIES Dr No:24
1st Prize Rs.100000/- 432181
2nd Prize Rs.7000/- 42217
3rd Prize Rs.3500/-
11287 17350 23212 39322 50472
55639 59065 66282 82791 90521
4th Prize Rs.200/-
0187 1298 2657 4940 5126
5281 7196 7721 8598 9464
5th Prize Rs.100/-
0407 0838 1837 2996 4353
6216 7113 7129 7855 9792
6th Prize Rs.50/-
0085 1596 3436 5172 6746 7628
0131 1609 3566 5252 6798 7844
0153 1727 3616 5287 6806 7861
0414 1919 3738 5427 6814 8079
0457 1927 3790 5451 6851 8200
0597 1937 3797 5465 6997 8209
0630 2066 3810 5588 7132 8434
0685 2095 3863 5861 7271 8435
0791 2161 3883 5973 7284 8632
0915 2443 4218 6131 7337 8715
0935 2450 4258 6144 7376 8796
1009 2521 4270 6378 7405 8836
1049 2628 4311 6435 7430 9011
1068 2645 4586 6490 7450 9351
1236 2695 4675 6623 7531 9434
1326 3109 4726 6663 7601
1490 3415 5159 6704 7621

SWARNALAXMI SERIES Dr No:24
1st Prize Rs.100000/- 527436
2nd Prize Rs.7000/- 62459
3rd Prize Rs.3500/-
16559 27258 27929 38851 51153
51842 62846 73782 84496 95406
4th Prize Rs.200/-
0316 1065 1828 2518 3356
4012 4216 4865 7192 8548
5th Prize Rs.100/-
1092 3951 4694 4984 5335
6324 6504 6945 8049 8132
6th Prize Rs.50/-
0022 1789 3735 5626 7119 8609
0043 1891 3923 6010 7187 8649
0160 1921 3989 6012 7433 8852
0349 1930 4069 6105 7487 8910
0437 1945 4175 6148 7583 8976
0776 2026 4318 6195 7600 9125
0937 2105 4501 6305 7644 9357
1030 2189 4754 6351 7709 9394
1076 2347 4871 6356 7732 9396
1171 2556 5015 6426 7782 9509
1263 2648 5035 6497 7798 9534
1299 2686 5126 6518 7969 9591
1414 2924 5135 6607 8150 9801
1464 3059 5260 6640 8202 9928
1535 3095 5347 6757 8279 9937
1537 3435 5384 7027 8343
1638 3437 5574 7116 8586

LION SERIES Dr No:24
1st Prize Rs.100000/- 859598
2nd Prize Rs.7000/- 72251
3rd Prize Rs.3500/-
15228 26151 26407 37401 48327
59372 61347 72790 83895 94580
4th Prize Rs.200/-
0308 0433 0912 0940 3438
6146 7424 7666 8530 9591
5th Prize Rs.100/-
0245 0999 1660 4498 4911
6120 6298 6835 7893 9491
6th Prize Rs.50/-
0054 2037 3193 5046 6794 8319
0155 2137 3487 5059 6812 8407
0328 2184 3499 5073 6851 8411
0330 2190 3585 5213 6926 8497
0404 2276 3810 5535 7218 8510
0624 2328 3869 5541 7298 8519
0756 2366 3886 5603 7402 8663
0909 2463 4016 5847 7518 8801
1286 2514 4181 5870 7649 8840
1321 2559 4213 6153 7679 9330
1335 2647 4347 6255 7700 9331
1395 2887 4358 6290 7732 9424
1396 2913 4515 6399 7918 9549
1457 3037 4536 6498 7969 9956
1789 3084 4682 6654 8002 9967
1958 3087 4775 6721 8202
1988 3105 4793 6762 8272

# జనం తిరగబడతారు..

>> పవన్ కల్యాణ్ మాట్లాడుతూ ప్రజల అభ్యున్నతి కోసం పాలసీలు చేయాల్సిన బాధ్యత పాలకులుగా మాపై ఉంటే... దానిని అంతే సక్రమంగా ప్రజలకు అందించాల్సిన బాధ్యత కార్యనిర్వాహక వ్యవస్థగా కలెక్టర్లపైన ఉంటుంది. అప్పుడే ప్రజలకు మంచి పాలన, సుస్థిరమైన అభివృద్ధి సమపాళ్లలో అందుతుంది. గత ఐదేళ్లుగా ఈ పద్ధతి పూర్తిగా పక్కన పెట్టేశారు. ప్రజాస్వామ్య విరుద్ధంగా సాగిన అప్పటి పాలనను కలిసికట్టుగా ఎదుర్కోవాలనే గత ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్లి వారి ఆశీర్వాదం పొందాం. గత ప్రభుత్వ హయాంలో మేము ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొనే ముందుకు వెళ్లాం. అప్పటి పాలకులు చట్టాలు, నిబంధనలు పట్టించుకోలేదు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పవన్ కల్యాణ్ అన్నారు.చంద్రబాబు నాయకత్వంలో ఎపి అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు, రాష్ట్రానికి గూగుల్ వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది. మూలాలనే పెకలించేసింది. భారీగా అవకతవకలకు పాల్పడింది ప్రజలు మనపై బృహత్తర బాధ్యత పెట్టారు. మేము పాలసీలు మాత్రమే తీసుకురాగలం. క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సింది ఐఎఎస్ లే.గత ప్రభుత్వంలో రెవెన్యూ సిబ్బందితో సినిమా టికెట్లు విక్రయం మొదలు.. ఎన్నో పనులు చేయించారు. ఇంతమంది ఐఎఎస్‌లు ఉండీ ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు. గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పులు తెచ్చింది. నేడు ప్రభుత్వం దగ్గర డబ్బు లేదు. ఇంతటి సంక్షోభంలోనూ సమర్థ పాలన అందించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమైంది. రాళ్లు, రప్పలున్న ప్రదేశంలో చంద్రబాబు సైబరాబాద్ లాంటి నగరాన్ని సృష్టించారు. ఆయన నాయకత్వంలో పనిచేయడం మన అదృష్టం మీ అందరి సహకారంతో ప్రజా పాలన అందించాలని మేము కోరుకుంటున్నాం.కాకినాడ పోర్టు నుంచి మూడు చెక్ పోస్టులు పెట్టినా బియ్యం అక్రమ రవాణ ఆగడం లేదు సముద్ర మార్గం ద్వారా పాకిస్తాన్ నుండి వచ్చిన ఉగ్రవాదుల వలన 300 మంది ప్రాణాలు పోయాయి. మంత్రి మనోహర్ తనిఖీలకు వెళితే సహకరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందా లేదా? పాలన అంటే ఎపిలో లాగా ఉండాలని దేశమంతా అనుకోవాలి. అందుకు ఐఎఎస్‌లే బాధ్యత తీసుకోవాలి.స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాదించడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ రెండో సమావేశం ఎంతగానో దోహదపడనుంది. గతంలో జరిగిన తొలి కలెక్టర్ల సమావేశంలో ఎన్నో క్లిష్టమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయడంతో పాటు మంచి సూచనలు, సలహాలు, ఆదేశాలను జారీచేశారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించేందుకు, ఉచిత ఇసుక పంపిణీకి, 15 శాతం జిఎస్డిపి లక్ష్య సాధనకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు, వృత్తి నైపుణ్యం పెంపు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రక్రియను వేగవతం చేసేందుకు, గవర్నెన్సులో డ్రోన్స్ ఆధారిత అప్లికేషన్ల వినియోగాన్ని పెంచేందుకు, జీరో పవర్ కట్స్ విధానం అమలు, ఆరోగ్య పరిస్థితులను మెరుగుపర్చడం, బాల్య వివాహాల నియంత్రణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగింది.అయితే ఈ సమావేశంలో గత ఆరు మాసాల్లో జరిగిన అభివృది, గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై చర్చిండం జరుగుతుంది.వీటితో పాటు స్వర్ణాంధ్ర పది మార్గదర్శకాలు, ప్రజా సమస్యల పరిష్కార ప్రగతి, రియల్ టైమ్ గవర్నెన్సు, వాట్సఆప్ గవర్నెన్స్, పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, 4 పీ - పబ్లిక్, పీపుల్, ప్రైవేట్, పార్టిసిపేషన్, గుంతలు రహిత రహదారులు తదితర అంశాలతో పలు శాఖలకు చెందిన పలు అంశాలపై ఈ సమావేశంలో చర్చించడం జరుగుతుంది.ప్రభుత్వం ఈ మధ్య కాలంలో రూపొందించిన పలు పాలసీలపై జిల్లా కలెక్టర్లు సమగ్రమైన అవగాహన ఏర్పర్చుకుని, వాటిని విజయవంతంగా అమలు చేసే అంశంపై దృష్టి సారించాలి.అమరావతి అభివృద్ధి పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు పున: ప్రారంభం తదితర అంశాలపై అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలి ప్రజల నుండి పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయి, వాటిలో చాల పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. కాబట్టి ప్రజా సమస్యల పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. రెవిన్యూ,పోలీస్,పంచాయితీ రాజ్, మున్సిపాలిటీ తదితర శాఖలు సర్వీసు డెలివరీ విధానాన్ని జిల్లా యంత్రాగం ఎంతో మెరుగు పర్చాల్సి ఉందని సూచించారు.

గతంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారులంటే దేశం మొత్తానికి ఒక బ్రాండ్ అంబాసిడర్‌గా ఉండేవారని, ఇటీవల ఢిల్లీ పర్యటనలో కూడా కొందరు పెద్దలు చెప్పడం నాకు గుర్తు ఉంది. గత ఐదేళ్లలో ఈ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. సివిల్ సర్వీస్ అధికారులు ఎలా ఉండకూడదో ఆంధ్ర అధికారులను చూపిస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోండి. మీరు ప్రజలకు మంచి చేస్తే మా నుంచి పూర్తి సహకారం ఉంటుంది. మీ ఆలోచనలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేవి అయితే మేము వాటిని ముందుకు తీసుకెళ్లే బాధ్యతను మీ పర్యవేక్షణలోనే తీసుకుంటాం.

ఒకప్పుడు సైబరాబాద్ ప్రాంతం రాళ్లురప్పలుగా ఉండేది. ఆ రాళ్లురప్పల్లోనే భవిష్యత్తును చూపిన గొప్ప నాయకుడు నారా చంద్రబాబు నాయుడు. ఆయన నాయకత్వంలో, మార్గదర్శకంలో మనమంతా పనిచేయడం అదృష్టంగా భావించాలి. రాష్ట్ర భవిష్యత్తు మీద ఆయనకున్న విజన్ అద్భుతం. దానికి అనుగుణంగా మనం ముందుకు వెళ్తే రాష్ట్రం కచ్చితంగా అభివృద్ధి ఆంధ్రగా మారుతుంది. మీ చేతిలో అతి పెద్ద జిల్లా వ్యవస్థలున్నాయి. వాటిని ప్రజల కోసం, పాలసీలను వారికి అందించడం కోసం బలంగా పని చేయించే బాధ్యత మీ మీద ఉంది. దాన్ని పటిష్టంగా అమలు చేసేలా చూడండి. అంతా కలిసి వ్యవస్థలను బలోపేతం చేద్దాం. సరికొత్త ఆంధ్రప్రదేశ్ రూపకల్పనకు సమష్టిగా ముందడుగు వేద్దాం" అన్నారు.

# అంతరిక్ష కేంద్రం

>>నందని అన్నారు. ప్రస్తుత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఉపగ్రహ ప్రయోగాల్లో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని జితేంద్రసింగ్ తెలిపారు. ఇప్పటివరకూ భారత్ శ్రీహరికోటనుంచి 432 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించిందని వాటిలో 397ఉపగ్రహాలను గత పదేళ్లకాలంలోనేప్రయోగించామని అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 12-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి రా.10.27
అశ్వని ఉ.9.52
వర్జ్యం : సా.6.39-8.07
దు.ఉ.10.18-11.02,
2) మ.2.44-3.28
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** సెల్ఫ్ డ్రైవింగ్‌లో జాగ్రత్తలు మెలకువలు అవసరం. నైతిక బాధ్యతలను విస్మరించారు.

**వృషభం:**ఎక్కడా విమర్శలకు తానివ్వరు. అంతర్లీనమైన వేదాంతదోరణిని కలిగి ఉంటారు.

**మిథునం:** వైజ్ఞానిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. క్రయ విక్రయాలలో లాభాలు.

**కర్కాటకం:**వృత్తిపరంగా తెలియని విషయాలను తెలుసుకుంటారు. వస్తువులు కొనుగోలు.

**సింహం:**నిరాడంబరతకు ప్రాముఖ్యత మిస్తారు. ఒక మంచి పనికి గాను విరాళాలను ఇస్తారు.

**కన్య :** పిల్లలకు కూడా సనాతన సాంప్రదాయకమైన ఇష్టతను చేకూర్చడానికి గాను ప్రయత్నిస్తారు.

**తుల :** ఉద్యోగ వ్యాపారాలు అనుకూలమైన బాటలు ఉంటాయి. ఆధ్యాత్మికత పట్ల శ్రద్ధ కనబరుస్తారు.

**వృశ్చికం:** చిన్నచిన్న విషయాలకు కూడా ఎక్కువగా స్పందిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి.

**ధనుస్సు:** నూతన విద్యా, ఉద్యోగావ కాశాలు లాభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలను పొందుతారు.

**మకరం:**పోటీపరీక్షల్లో విజయం సాధిస్తారు. పారిశ్రామిక రంగాల వారికి లాభదాయకంగా ఉంటుంది.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప ఒడిదుడుకులు తప్పవు. సరికొత్త నిర్ణయాలు తీసుకుంటారు.

**మీనం :** అమలుపరచడానికి కావలసిన సహచర సిబ్బందిని సమకూర్చుకుంటారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



కలెక్టర్ల సదస్సులో అధికారుల ప్రజెంటేషన్‌పై మాట్లాడుతున్న చంద్రబాబు

# ప్రజా ప్రతినిధులు తెచ్చిన సమస్యలకు ప్రాధాన్యమివ్వాలి

**- ఆర్థికేతర సమస్యలన్నీ పరిష్కారమవ్వాలి, అందులో రాజీలేదు**

**- వచ్చే కలెక్టర్ల సదస్సులో జీరో పెండెన్సీ ఉండాలి**

**- మనం చేయడానికి వీలు లేని సమస్య గురించి ప్రజలకు వివరించి చెప్పాలి**

**సిఎం చంద్రబాబు**

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాతవార్తప్రతినిది**:జూన్ నుంచి నవంబరు వరకు 1.69 లక్షల ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు సూచించారు.గ్రీవెన్స్ పరిధిలో వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలన చేయడం అవసరమన్నారు.అందులో 1.39 లక్షలు పరిష్కరించామని చెప్పిన అధికారులపరిష్కార వేదిక ద్వారా స్వీకరించే ప్రతి సమస్యా పరిష్కారం అవ్వాల్సిందేనన్నారు.ఆర్థికేతర సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం కావాలని, ఇందులో ఏమాత్రం రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) పై కలెక్టర్ల సదస్సులో అధికారులు ఇచ్చిన ప్రజెంటేషన్ పై ముఖ్యమంత్రి స్పందిస్తూ అధికారులు, కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మనం సమస్యలు పరిష్కరిస్తున్నప్పటికీ ప్రజా సంతృప్తి రాకపోతే మనం చేస్తున్న పనికి ప్రజల అంచనాలకు మధ్య ఎక్కడో తేడా ఉందని, దాన్ని అంచనా వేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆర్థికేతర సమస్యలు వందశాతం పూర్తి చేయాలని తెలిపారు. దీనిపైన తాను చాలా సీరియెస్ గా ఉన్నానని చెప్పారు. జిల్లా కలెక్టర్లు కూడా సమస్యల పరిష్కారం ఎలా అవుతున్నాయనే దానిపై ర్యాండమ్ గా ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. కొన్ని సమస్యలను కొంతమంది మళ్లీ మళ్లీ తీసుకొచ్చి వాటికోసం కార్యాలయాల వెంట తిరుగుతుంటారని అలాంటి వాటిని గుర్తించి మనం వాటిని పరిష్కరించగలమా, పరిష్కరించలేమా అనేది చూసి, ఒక వేళ పరిష్కరించలేకపోతే ఆ విషయం ఆ పౌరుడికి స్పష్టంగా తెలియ జేయాలన్నారు. కోర్టు కేసులు కొన్ని ఇతరత్ర కారణాల వల్ల కొన్ని సమస్యలను మనం పరిష్కరించలేమని, అలాంటి వాటిని కూడా మానవీయ కోణంలో పరిశీలించి దాన్ని పరిష్కరించడానికి సాధ్యమైనంత వరకు ప్రయత్నించాలని, ఒకవేళ అప్పటికీ ఆ సమస్యను పరిష్కరించడం సాధ్యం కాకపోతే ఆ విషయం ఆ ఫిర్యాదుదారుడికి తెలియజెప్పాలి. అలాగే పోర్టల్ లో కూడా ఆ విషయం తెలియజేసి పారదర్శకంగా ఉండాలన్నారు. కోర్టు కేసుల్లో పేదవాడు బలవంతుడితో పోరాడలేకపోతున్నారు. న్యాయం పేదవాడి వైపు ఉందని మనకు అనిపిస్తే అలాంటి వారికి అవసరమైతే న్యాయ సహాయం అందించే వీలుందేమో పరిశీలించాలని, మానవీయ కోణంలో సమస్యలను చూడాలన్నారు. సమస్యల పరిష్కారంలో క్వాలిటేటివ్ డిస్పోజల్ చాలా ముఖ్య మన్నారు. తమది పొలిటికల్ గవర్నెన్స్ అని సీఎం స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నో ఆకాంక్షలు, ఆశలతో తమను గెలిపించారని, ప్రజాప్రతి ధులు ప్రజల సమస్యలు తీసుకొచ్చినప్పుడు వారిని గౌరవించి, వారు తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలకు ప్రజాప్రతినిధుల పట్ల ఆకాంక్షలు ఎక్కువగా ఉంటాయని, వారి వద్దకు సమస్య తీసుకొచ్చినప్పుడు వాటిని అధికారులు పరిష్కరించకపోతే ఎలా అన్నారు. చట్టం పరిధిలో, నిబంధనలకు లోబడి సమస్యలను పరిష్కరించాలన్నారు. గత ఆరు నెలల్లో ప్రజల నుంచి 1,69,200 అర్జీలు స్వీకరించామని సాధారణ పరిపాలన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ తెలిపారు.



# గూగుల్ సెర్చ్ లో ఉప ముఖ్యమంత్రి పవన్ దూకుడు

**గూగుల్ సెర్చ్ 2024 ప్రభావిత వ్యక్తుల్లో ఒకరిగా గుర్తింపు**

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతి నిధి:** గూగుల్ సెర్చ్ 2024లో అత్యంత ప్రభావిత వ్యక్తుల్లో ఒకరిగా జనసేన అధినేత,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు గుర్తింపు లభించింది. గూగుల్ 2024లో దేశవ్యాప్తంగా ఎక్కువమంది వెతికిన పేర్లు, వివిధ అంశాలకు సంబంధించిన జాబితా తాజాగా విడుదలైంది. ఈ జాబితాలో 2024లో మన దేశంలో ఎక్కువ మంది భారతీయులు వెతికిన పేర్లలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ పేరు సైతం ఉంది. మొత్తంగా 2024 గూగుల్ సెర్చ్ ట్రెండ్ లో టాప్ లో నిలిచిన వ్యక్తుల సహా వివిధ అంశాలకు సంబంధించి గూగుల్ విడుదల చేసింది. దక్షిణాది రాష్ట్రాల నుంచి పవన్ కళ్యాణ్ పేరు ఒక్కటి మాత్రమే ఉంది. పవన్ కళ్యాణ్ గూగుల్ సెర్చ్ ట్రెండ్స్‌లో 5వ స్థానంలో నిలిచారు. ఏపీలో జరిగిన ఎన్నికలు, ఆ తర్వాత ఉపముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం, ప్రధాని మోడీ ప్రశంసలతో పాటు పవన్ లేవనెత్తిన అంశాలు ఆయనని అంతా సెర్చ్ చేసేలా చేశాయి. మరోవైపు ఆయన నటిస్తోన్న 'ఓజీ' సినిమా కూడా యాడ్ అవడంతో.. అటు రాజకీయ జీవితం, ఇటు సినిమా జీవితం ఆయనకు మరింతగా ప్రజా ఆసక్తిని తెచ్చి పెట్టి.. 2024లో అత్యధికంగా గూగుల్ చేసిన భారతీయ వ్యక్తుల జాబితాలో 5వ స్థానంలో నిలబెట్టింది.

# సైబర్ నేరాలపై 6 నెలల్లో 25 వేల ఫిర్యాదులు

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గత ఆరు నెలల వ్యవదిలో సైబర్ నేరాలకు సంబంధించి ఫోన్ కాల్స్ ద్వారా 25 వేల ఫిర్యాదులు అందాయి.సచివాలయంలో జరుగుతున్న లెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు శాంతిభద్రతలపై పోలీసుశాఖ నివేదికను అందించినట్లు సమాచారం,ఈ నివేదికను అనుసరించి ఆయా నేరాల్లో బాధితులు రూ.293 కోట్లు నష్టపోయారు. అందులో రే.44 కోట్లు నేరగాళ్ల పరం కాకుండా పోలీసులు స్తంభింపజేయగలిగారు. మరో రూ.3.50 కోట్లు నేరగాళ్ల నుంచి రాబట్టగలిగారు. రాష్ట్రంలో దోపిడీలు ,దొంగతనాలు చోరీల్లో గత 6 నెలలో బాధితులు రూ.79.5 కోట్లు కోల్పోగా సైబర్ నేరాల బారిన పడి అంతకంటే ఎక్కువ మొత్తమే పోగొట్టుకున్నారు ఇలా సవాల్‌గా మారిన సైబర్ నేరాలను ఎదుర్కొనే కార్యాచరణపై పోలీసు శాఖ నివేదికసిద్ధం చేసింది. s సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టిన వారిపై ఇటీవల కాలంలో 572 కేసులు నమోదు చేశారు. 210 మందిని అరెస్టు చేశారు. 175 మంది నిందితులకు నోటీసులిచ్చారు. 315 మంది హ్యాండలర్స్‌ను గుర్తించారు. 151 మందిపై సైబర్ బుల్లీషీట్లు తెరిచారు. దీని వెనక వ్యవస్థీకృత నెట్‌వర్క్ ఉన్నట్లు గుర్తించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో మహిళలపై నేరాలు 10.76 శాతం, చిన్నారులపై నేరాలు 0.76 శాతం తగ్గాయి. ఎస్సీ, ఎస్టీలపై నేరాలు 10.56 శాతం రోడ్డు ప్రమాద మరణాలు 4.5 శాతం తగ్గాయి. అదృశ్యమైన వారిలో 4988 మంది బాలికల ఆచూకీ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. గంజాయిని కట్టడి చేసేందుకు చెక్‌పోస్టులను 4 నుంచి 9 కు పెంచారు. 627 మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. 15 అంతర్ రాష్ట్ర, 17 అంతర్ జిల్లాల గ్యాంగ్‌లను పట్టుకున్నారు. 247 మంది ఎన్‌డీపీఎస్ సస్పెక్ట్ షీట్లు తెరిచారు.

# సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులతో భారత్‌కు ప్రపంచ దేశాల్లో గుర్తింపు

## వర్చువల్ సమావేశంలో ప్రధాని నరేంద్రమోడీ

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 11 ప్రభాతవార్త** తిరుపతి ఐఐటిలో బుధవారం ప్రతిష్టాత్మకమైన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 గ్రాండ ఫినాలే ఆనందోత్సాహాలతో అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ అధ్యక్షతన ప్రారంభమైన సమావేశాలకు ముఖ్య అతిధిగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్‌డాక్టర్ రేణు దీక్షిత హాజరయ్యారు.ఈ సమావేశానికి సంబంధించి భారత ప్రధాని నరేంద్రమోదీ,కేంద్ర విద్యా శాఖ మంత్రి ధరేంద్రప్రధాన్‌జీలు వర్చువల్ సమావేశం ద్వారా తమ సందేశాలను అందించారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 విద్య,సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు భారత దేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటే విధంగా ఉందని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. తిరుపతి ఐఐటిలో బుధవారం ప్రారంభమైన 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2024 ప్రారంభోత్సవ ఉపన్యాసంలో ప్రధాని మాట్లాడుతూ సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఆయన 51 నోడల్ కేంద్రాలనుద్దేశించి వర్చువల్ ప్రసంగాన్ని, సందేశాన్ని అందించారు. మధ్యాహ్నం సెషన్‌లో ఈవెంట్ ప్రాధాన్యతకు నిదర్శనంగా ప్రధాని తన ప్రసంగం ద్వారా యువతకు దిశ దేశ నిర్దేశం చేసారు. భారత ప్రభుత్వం సాంకేతిక రంగంలో ఆవిష్కరణలు,సృజనాత్మకత,సాంకేతిక సంగమాన్ని ప్రోత్సహిస్తుందని వివరించారు. హ్యాకథాన్ పురోగమిస్తున్న కొద్ది విజేతల ప్రకటన కోసం కాకుండా సాఫ్ట్‌వేర్ అభివృద్ది రంగంలో దేశం దూసుకుపోవటం అభినందనీయం అన్నారు.సాఫ్ట్‌వేర్ అభివృద్దిలో యువకులు ఉత్సాహం చూపుతున్నారని వివరించారు. భారతదేశ అభివృద్దిలో యువత భాగస్వామ్యం ఎంతో ఉందని ప్రధాని నరేంద్రమోదీ అభిప్రాయపడ్డారు.

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి 15కిలోమీటర్ల దూరంలోని ఏర్పేడులో తిరుపతి ఐఐటిని ఏర్పాటు చేయటానికి కేంద్రం చొరవ చూపటం ఓ ఎత్తు అయితే నేడు ఆ విద్యాసంస్థ ప్రగతి దేశానికే తలమానికమని కేంద్ర విద్యాశాఖామంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌జీ వర్చువల్ సమావేశంలో అభిప్రాయపడ్డారు.

2024 స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రారంభం ఉపన్యాసం అందించారు.విద్యాశాఖ గుర్తించిన 51నోడల్ కేంద్రాల్లో పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలోని తిరుపతి ఐఐటికి స్థానం లభించడం గర్వకారణం అన్నారు.

ఇక్కడ 36 గంటల కోడింగ్ మారథాన్ నిర్వహించటం అభినందనీయం.




గ్రాండ్‌ఫినాలే ప్రారంభోపన్యాసం చేస్తున్న డైరెక్టర్ సత్యనారాయణ

## సిక్కు కుటుంబం ఫిర్యాదు, స్పందించిన మంత్రి లోకేశ్

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** భూ అక్రమాలపై ఎక్స్‌లో సిక్కు కుటుంబం మంత్రి నారా లోకేశ్ ఫిర్యాదు చేసింది. శ్రీకాకుళం జిల్లా కంచిలి పరిధిలోని తమ పూర్వీకుల భూమి కబ్జాకు గురైందని హర్జీవ్‌సింగ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. దీనిపై మంత్రి నారాలోకేశ్ స్పందించారు. తక్షణమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం

**- వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్**

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం పెంచుతున్నట్లు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి. రాజశేఖర్... కౌలు రైతులకు మరింత మంచి చేకూర్చేలా, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి నూతన కౌలు రైతు చట్టం అమలు చేస్తామన్నారు. గత కలెక్టర్ల సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలు, ముఖ్యమంత్రి చేసిన సమీక్షలు, రాష్ట్రంలో వ్యవసాయ రంగం పరిస్థితి అనే అంశాలను వివరించడం జరిగిందన్నారు.పంట ఉత్పాదకత మరియు ఉత్పత్తిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడంతో 15 వృద్ధి రేటును సాధించడం జరిగింది ఏపీసీఎన్ఎఫ్, ఐఐఎస్ఎస్, ఐసీఏఆర్, భోపాల్ ద్వారా విశ్లేషణ కోసం నవంబర్ 4వ తేదీన ఆల్ఫా ఎంఐఆర్ స్పెక్ట్రోఫోటోమీటర్ కేవీకే, ఎల్‌ఏఎం వద్ద ప్రారంభించబడింది పీఎంఎఫ్‌బీవై కింద కేంద్ర ప్రభుత్వం అందించే బీమాపై రైతులకు అవగాహన.. పీఎంఎఫ్‌బీవై కింద 2024-25 బడ్జెట్‌లో రూ.1,023 కోట్లు కేటాయించడం జరిగింది.పురుగు మందులు బయో ఇనాక్యులేట్‌లను పిచికారీ చేయడానికి డ్రోన్‌ల విస్తృత వినియోగం జరుగుతుందన్నారు. రాబోయే ఐదేళ్లలో ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు.పిలుస్తోంది కార్యక్రమం ద్వారా 28,754 గ్రామాల్లో పర్యటించి 9.44 లక్షల మంది రైతులతో ఇంటరాక్ట్ అవడం జరిగింది. రెంపొలం డు విడతల్లో 1.85 లక్షల మంది రైతులకు రూ.284.56 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ కింద విడుదల చేయడం జరిగింది. 5072 శ్మ్రీ విత్తనాలను 1.97 లక్షల మందికి 80 శాతం సబ్సిడీతో అందించడం జరిగింది. 9.10 లక్షల సీసీఆర్సీ కార్డులు మంజూరు చేయడం ద్వారా 2024 25 సంవత్సరానికి గాను కౌలు రైతులు రూ.2848.77 కోట్లు పొందేందుకు అర్హులయ్యారు.. గుంటూరు, కర్నూలు, రాజమండ్రి, వైజాగ్, అమలాపురంలో ప్రాంతీయ స్థాయి సమావేశాలు నిర్వహించగా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## శ్రీరంగనాధునికి టిటిడి పట్టువస్త్రాలు

**- భక్తితో సమర్పించిన టిటిడి ఇఒ దంపతులు**



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** తమిళనాడులోని ప్రసిద్ధి వైష్ణవ దేవాలయం శ్రీరంగంలోని రంగనాథ స్వామికి తిరుమల తిరుపతి దేవస్థానం పట్టువస్త్రాలు సమర్పించింది. ఈ పట్టువస్త్రాలను ఆనవాయితీ ప్రకారం సంప్రదాయంగా టిటిడి ఇఒ జె.శ్యామలరావు దంపతులు తిరుమల నుండి తీసుకెళ్ళారు. ఆలయం వద్ద పట్టువస్త్రాలను తలపై పెట్టుకుని రంగనాథస్వామి ఆలయ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులకు రంగనాథ ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## త్వరలో టిటిడి ఉద్యోగులకు నేమ్‌బ్యాడ్జి

**- చైర్మన్ బిఆర్‌నాయుడు సంచలన నిర్ణయం**



**తిరుమల,డిసెంబర్ 11 ప్రభాత వార్తప్రతినిధి:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు... కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుండి ప్రతి రోజూ లక్షమంది భక్తులు వస్తున్నారు. ఇక్కడకు వస్తున్న భక్తుల పట్ల టిటిడి ఉద్యోగులు, సిబ్బంది పలు రకాలుగా అమర్యాదగా, దురుసుగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఆలయంలో లోపల వెండివాకిలి, బంగారు వాకిలి వద్ద భక్తులతో సిబ్బంది దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు నూతన టిటిడి ధర్మకర్తలమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు స్వయంగా పలువురు భక్తులు ఉద్యోగుల ప్రవర్తనపై ఫిర్యాదులు చేశారు. దీంతో ఆయన ధార్మికసంస్థ, పుణ్యక్షేత్రంలో ఉద్యోగులు భక్తిభావంతో,సాటి మనిషిపట్ల గౌరవభావంతో మెలగాలని సూచిస్తున్నారు. ఇందుకు తిరుమలలో శ్రీవారి ఆలయంలో, వసతి కల్పన విచారణ కార్యాలయాలు, వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు1,2 క్యూలైన్లలో, కల్యాణకట్ట, ఉప ఆలయాలు పరిసరాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతోబాటు తిరుపతిలోని పరిపాలన భవనంలో, స్థానిక ఆలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, అధికారులుకు వారివారి పేర్లతో ఉండే బ్యాడ్జీలు తయారుచేయాలని నిర్ణయించారు. భక్తుల పట్ల సానుకూలధోరణితో, భక్తివిశ్వాసాలతో మెలగాలని, అందుకు నేమ్‌బ్యాడ్జీలు వేసుకోవడం తప్పనిసరి అని ఛైర్మన్ నాయుడు ఫేస్‌బుక్‌ఖాతాలో ట్వీట్ చేశారు. భక్తుల పట్ల ఎవరైనా దురుసుగా ప్రవర్తిస్తే సులభంగా అలాంటి వారిని గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుకలుగుతుందని తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు దేవుని దర్శనానికి వచ్చే భక్తులు ఎంతో విశ్వాసంతో, భక్తితో తిరుమలకు వస్తున్నారని, అలాంటి వారి మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరించరాదని ఛైర్మన్ సూచించారు. అంతేగాక ప్రతి ఉద్యోగి తన పేరుతో బ్యాడ్జి వేసుకుంటే బాధ్యతతో భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించే వీలుకలుగుతుందని ఆయన అభిప్రాయం వెల్లడించారు.

## అల్పపీడనంతో తిరుమలలో మోస్తరువర్షం



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాత వార్తప్రతి నిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో బుధవారం ఉదయం నుండి తిరుమలలోమోస్తరగూ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీయడంతో బుధవారం ఉదయం నుండి చిరుజల్లులతో మొదలైన వర్షం ఉదయం గంటపాటు మోస్తరుగాకురిసింది. మధ్యాహ్నం కొద్దిసేపు తెరపిచ్చినా మళ్ళీ సాయంత్రం వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను,ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు, భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరు కోవాల్సివచ్చింది. వృద్ధులు గదుల నుండి బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

## జనవరి 10నుండి పదిరోజులు సిఫార్సులు స్వీకరించరు!

**- విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు**



**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా వైదిక కార్యక్రమాలు, నిత్యకైంకర్యాలు జరిగే తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో రానున్న జనవరి 10వతేదీ నుండి పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలు కల్పించనున్నారు. పవిత్రమైన ధనుర్మాసంలో వచ్చే ఏకాదశిని వైకుంఠ ఏకాదశిగా, ద్వాదశిని వైకుంఠద్వాదశిగా ప్రసిద్ధి. తిరుమల ఆలయంలో వైకుంఠద్వారం జనవరి 10వతేదీ తెల్లవారుజామున 1.45గంటలకు తెరచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించే దిశగా కార్యాచరణ రూపొందించారు. రానున్న జనవరిలో కూడా పదిరోజులు వైకుంఠద్వారం తెరచి భక్తులకు మోక్షమార్గం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. పదిరోజులపాటు దాదాపు 7లక్షలమంది భక్తులు ఆరోజుల్లో వైకుంఠద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేయనుంది. జనవరిలో వైకుంఠద్వారం తెరచి ఉంచే 10వతేదీ నుండి జనవరి 19వరకు పదిరోజుల పాటు ఎలాంటి సిఫార్సులేఖలు స్వీకరించరు. రాజ్యాంగపరిధిలోని ప్రొటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే పరిమితంగా బ్రేక్ దర్శనాలు జారీచేస్తారు. ప్రత్యేక దర్శనాలు చంటిపిల్లలు, దివ్యాంగులు,వృద్ధులు, ఎన్ఆర్ఐలు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దుచేశారు. వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి ట్రస్ట్, తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో టోకెన్లు జారీచేయనున్నారు.

# కలెక్టర్ల సదస్సులో సమాచారశాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా పవర్ పాయింట్ ప్రజెంటేషన్



హిమాన్షు శుక్లా

**విజయవాడ, డిసెంబరు 11,ప్రభాత వార్తప్రతినిధి:** కలెక్టర్ల సదస్సులో నవాచారశాఖ (ఐఅండ్‌వీఆర్) సంచాలకులు హిమాన్షు శుక్లా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఇతరంశాలను వివరించారు. ప్రజలకు సంబంధించిన అంశాల్లో అప్రమత్తంగా ఉండాలి. ప్రజా సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. వాటిపై సకాలంలో స్పందించి పరిష్కారం దిశగా కలెక్టర్లు, అధికారుల చర్యలు ఉండాలి. పేదలకు సకాలంలో పెన్షన్, రేషన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే పేదలకు అవి ఎంతో అవసరమైనవి. వాటి పంపిణీ జరగకపోతే ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారు. మనది వ్యవసాయాధారిత రాష్ట్రం. జీడీపీలో వ్యవసాయ వాటా మరింత పెరగాలి. రైతులకు ఎరువులు సకాలంలో అందాలి. లేకపోతే అతని జీవితమే తలకిందులవుతుంది. మన జీవితాల్లో మొబైల్ అత్యంత ప్రధానమైపోయింది. వాట్సాప్ ను మనం విరివిగా వాడతాం. కానీ దాన్ని ప్రణాళికాబద్ధంగా ఎలా ఉపయోగించాలో కూడా తెలుసుకోవాలిఆర్టీసీ బస్సు ఆలస్యంగా వస్తే ప్రజలు ప్రభుత్వాన్ని తిట్టుకుంటారు. అది చెడ్డపేరు తెస్తుంది ఇలా ప్రజలపై ప్రభుత్వ పనితీరు ప్రభావితం చేసే 10 అంశాలను గుర్తించాం. ఈ అంశాలకు సంబంధించి సమస్యలను పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్లందరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి. వీటి పరిష్కారంలో ప్రభుత్వానికి ఒక్కోసారి మంచిపేరు రావచ్చు చెడ్డపేరూ రావొచ్చు. గమనిస్తూ అధికారులు తదుపరి కార్యాచరణతో ముందుకెళ్లాలి.ఆయా జిల్లాలో ప్రజా సమస్యలపైన అన్ని మాధ్యమాల్లో వచ్చే సమాచారం మొత్తం కలెక్టర్లు సులభంగా వీక్షించగలిగే సదుపాయం కల్పిస్తాం. దీనిద్వారా అనాలసిస్ కూడా చేస్తాం. ప్రభుత్వం, ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తాం 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమపై రైతుల సంతృప్తి: ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాల్లోకి డబ్బులు జమ కావడం పట్ల రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది 94.16 శాతం మంది రైతులు తమకు 48 గంటల్లోనే డబ్బులు పడ్డాయని చెప్పారు. తమ ధాన్యం నాణ్యతకు తగ్గ ధర చెల్లించినట్లు 91.6 శాతం మంది రైతులు చెప్పారు. అలాగే ఇంటికే వచ్చి పింఛను ఇస్తున్నారి 87 శాతం మంది చెప్పారు. ఏదైనా కొత్త విషయం చెబితే దాన్ని వెంటనే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా ఉండరు. తర్వాత వాళ్లు అది సాధ్యమేనని నమ్మడం ప్రారంభిస్తారుమెల్లగా ఆచరణలో పెట్టి విజయం సాధిస్తారు. తర్వాత ప్రపంచం మొత్తం ఆ విషయాన్ని ఇంతకు ముందే ఎందుకు నమ్మలేదని ఆశ్చర్యపోతుందన్నారు.

# షార్‌లో అంతరిక్ష పరిశోధన అభివృద్ధికి కృషి చేసిన మొదటి డైరెక్టర్‌కు ఘన నివాళి



**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 11 ప్రభాతవార్త** శ్రీహరికోటలో మొదటి డైరెక్టర్‌గా అంతరిక్ష పరిశోధన అభివృద్ధికి కృషి చేసిన వై.జనార్ధన్‌రావుకు అధికారులు, శాస్త్రవేత్తలు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన ఇటీవల అనారోగ్యంతో 94 ఏళ్ల వయస్సులో మృతిచెందారు. శ్రీహరికోట అభివృద్ధికి వై.జె.రావు చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు గుర్తు చేసుకున్నారు. షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, సిజిఎంలు, సీనియర్ శాస్త్రవేత్తలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొని వై.జె.రావు చిత్రపటానికి పూజలు చేసి నివాళి అర్పించారు. శ్రీహరికోట రాకెట్ కేంద్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదట డైరెక్టర్‌గా పనిచేసి ఇటీవల మృతిచెందిన వై.జనార్ధన్‌రావును గుర్తు చేసుకునే విధంగా షార్‌లోపల ఉన్న ఆసుపత్రికి వై.జె.రావు మెమోరియల్ హాస్పిటల్‌గా పేరు పెట్టాలని ఉద్యోగులు ఇస్రో పెద్దలను కోరారు.

## మాజీ మంత్రి పేర్నినాని సతీమణిపై కేసు

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధపై కేసు నమోదైంది. రేషన్ బియ్యం అక్రమాలపై పౌరసరఫరాల శాఖ అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు మచిలీపట్నం పోలీసుల కేసు నమోదు చేశారు. వైకాంగ్రెస్‌పార్టీహయాంలో జయసుధ పేరిట గిడ్డంగిని పేర్ని నాని నిర్మించారు. దాన్ని పౌరసరఫరాల శాఖకు అద్దెకు ఇచ్చారు. ఇటీవల ఆ గిడ్డంగిని అధికారులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో బియ్యం నిల్వలో వ్యత్యాసాన్ని గుర్తించారు. 185 టన్నుల పీడీఎస్ బియ్యం మాయమైనట్లు తేల్చారు. వేబ్రిడ్జి సరిగా పనిచేయడం లేదంటూ తప్పించుకునేందుకు పేర్ని నాని యత్నించారు. ఈ క్రమంలో అధికారి కోటిరెడ్డి ఫిర్యాదు మేరకు పేర్ని నాని సతీమణిపై కేసు నమోదైంది.

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం.. ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ


# గురుతర బాధ్యత!

సమాజంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆదిమ సమాజం ఆధునికంగా మారినప్పటికన్నా అత్యంత వేగంగా వస్తున్న మార్పులు సమాజగతిని ఏ దరికి చేరుస్తుందో తెలియని పరిస్థితి ఉంది. మానవ సంబంధాలు, కుటుంబ బాంధవ్యాల మధ్య స్థితిగతులు కూడా మారిపోతున్నాయి. పెద్దల ఎడల పిల్లలకు భయభక్తులు కూడా మారిపోతున్నాయి. వీటన్నిటికీ కారణం సోషల్‌మీడియా ప్రభావమేనన్నది జగమెరిగిన సత్యం. ప్రతి బిడ్డకు తల్లి తొలి గురువుగా ఉన్నా, రెండవ అంకంలో వచ్చే గురువులు కూడా పిల్లలను అదిలించలేని, కదిలించలేని పరిస్థితులు వచ్చేశాయి. బాధ్యతలను సక్రమంగా నెరవేర్చేందుకు వారికి సమస్యలు ఎదురవుతున్నాయి. పిల్లల అనాలోచిత చర్యలకు, అమానుష ఆలోచనలకు పేరెంట్స్ అలసత్వమే కారణమా!? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. కొత్తగా అలవాటైన సోషల్ మీడియా ప్రభావం వలన వారిలో ఆలోచనా ధోరణి విధానం మారింది. వాట్సాప్‌ల యావలో పడిఎవరినీ లక్ష్యపెట్టడం లేదనేది జగమెరిగినసత్యం. ఇలాంటి తమ తల్లిదండ్రులు, పిల్లలు, టీచర్లు ఈ ముగ్గురు కలిసినా పిల్లల్లో వైవిధ్యమైన మార్పును కంట్రోల్ చేయలేమనే ఆలోచనలోకి వచ్చారు. కొన్ని సమావేశాలు దుష్ప్రవర్తన పాలవుతున్న పిల్లల మీద కన్నా పేరెంట్స్ పట్టించుకోని పరిస్థితుల మీదనే ప్రత్యేకించి దోహదపడతాయని అనిపిస్తుంది. ఈ మధ్య అన్నమయ్య జిల్లా రాయచోటి జడ్పీ హైస్కూల్లో ఇద్దరు 9వ తరగతి విద్యార్థులు తమను మందలించాడనే సాకుతో టీచర్‌పై దాడి చేసి గాయపరచిన సంఘటన ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశమైంది. ఆలోచనలోకి వచ్చింది. తరగతి గదిలో కుప్పకూలిన ఆ ఉపాధ్యాయుడు ఆసుపత్రిలో మరణించాడు. ఈ దోషం ఎవరిది!? అల్లరిచేస్తున్న విద్యార్థులను మందలించే అవకాశం లేకపోతే అసలీ ఉపాధ్యాయులు పాఠం ఎవరికి చెప్పాలి? అనే నిస్పృహ చాలామందిలోకలిగింది. ఎన్నో నిరసనలు వ్యక్తమయ్యాయి. పసివాళ్లైనా వాళ్ళను అరెస్టు చేసి కేసులు పెట్టాలని డిమాండ్‌లు కూడా వచ్చాయి. చిన్న వయసులో నేరాలు కేసులంటే వారి భవిష్యత్ మీద ముద్ర పడిపోతుంది. వారి బతుకంతా చిందరవందర అవుతుందనేది నిర్వివాదాంశం. అలా అని వదిలేస్తే అరాచకధోరణి ప్రబలుతుంది. శాసనచట్టాల్లో కూడా విద్యార్థులను మంచి ఉద్దేశ్యంతో మందలించేందుకు ఉపాధ్యాయునికి అవకాశంకల్పించారు. ఇక్కడ మొక్కైవంగనిది మానై వంగునా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. అలాంటి తార్కాణాలు కూడా లేకపోలేదు. చిన్ననాడే మంచి చెడులు తెలియ చెప్పాలి. అది తల్లితండ్రులకు, గురువులకు కూడా బాధ్యతే. ఇప్పుడు కొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాల్లో తల్లితండ్రులతో టీచర్ల సంయుక్త సమావేశాల్లో ఎదురైన ప్రశ్నల గురించి తెలుసుకోవాలి. ప్రస్తుత సమాజంలో విద్యార్థుల్లో ఇలాంటి ప్రవృత్తిలో మార్పు అనేది ఎందుకు వచ్చిందనే విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఏం జరిగినా, ఎక్కడ జరిగినా సోషల్ మీడియా ప్రభావం నుంచివాళ్ళని తప్పించాల్సినపరిస్థితిని ఏకరువు పెడుతున్నారు. చివరకు తేలిందేమిటంటే పిల్లలకు చిన్నతనంలో తల్లి విద్యాబుద్ధులు నేర్పుతుంది కనుక వారు సలక్షణమైన భావిభారత పౌరులుగా ఎదుగుతారు. ఆ బాధ్యతను వారు పెద్దయ్యాక ఎవరు తీసుకుంటారు? ఎలా తీసుకుంటారు? అనే విషయంలో పూర్వానికి ఇప్పటికీ చాలా తేడాలున్నాయి. అప్పుడైతేగురువులు చెప్పింది పిల్లలు వినేవారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఇప్పటి పిల్లలు మాట వినరు. సమాజ మంతా ఇదే అంశం మీద చర్చించుకుంటోంది. మూడు నాలుగు దశాబ్దాలుగా పిల్లల ప్రవర్తన, వైఖరిలో వచ్చిన మార్పులుగమనిస్తే తల్లిదండ్రులకు కూడా లొంగని పరిస్థితి అయిపోయింది. అయినప్పటికీ తల్లిదండ్రులు జనతః గురుతర బాధ్యత ఉంటుంది. కనుక వారు ఈ బాధ్యతను నెరవేర్చవలసిందే. దానికి తోడు ఇప్పుడు గురువులు కూడా పిల్లల్ని మందలించాలంటే భయపడే పరిస్థితివచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎందుకు వచ్చింది ఎలా వచ్చిందని!? అంటే ఇదంతా తాజాగా జనాన్ని విషతుల్యం చేస్తున్న సోషల్ మీడియా ప్రభావమేనన్నది తేటతెల్లమే. వీటన్నిటిని పూర్తిగాఅవగాహన చేసుకున్న సమాజం ఇంట్లో తల్లి తప్ప ఈబాధ్యతలను వేరొకరు నిర్వర్తించలేరని తేల్చేసింది. కష్టమో, నష్టమో తల్లి మాత్రమే పిల్లల్ని మందలించగలదు. ఆమెదే ఈగురుతర బాధ్యత. అయితే ఇప్పుడే చిన్న చిక్కొచ్చిపడింది. తల్లులు తమ పిల్లలకు గురు ముఖతా మాత్రమే నేర్పించాలనే ధోరణిలో ఉన్నారు. తమపిల్లల్ని అదుపాజ్ఞల్లో ఉంచుకొని క్రమశిక్షణ కలిగిన భావిభారత పౌరులుగా మార్చి సమాజాన్ని తీర్చిదిద్దే గురుతర బాధ్యతను తీసుకోవాలి. గత ఐదారేళ్లలో మైనర్లపై నమోదైన కేసుల సంఖ్య బాగా ఎక్కువే. అంటే పరిణతిలేని వయసులోనే యువత చెడు దారి పట్టే అవకాశం ఉంది. పిల్లలమీద ఎక్కువ నమ్మకం పెట్టుకుని వారి మానాన వాణ్ని వదిలివేయ కుండా విద్యా విషయాల్లోనూ వారికి సరైన సలహాలు, సూచనలు ఇస్తూ వారిని అంటిపెట్టుకుని ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే!విద్యార్థి దశలో బాగా ప్రభావితం చేసేవి కుటుంబం, సమాజం, పరిసరాలు, పాఠశాల అందుకే పాఠశాల దశలోనే ప్రతి విద్యార్థికి నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతలను నేర్పే అంశంపై పాఠశాలలు శ్రద్ధ పెట్టాలి. సమాజ రుగ్మతల నీడ కూడా వారి మీద పడనీయ రాదు. వారిపై చెడు ప్రభావాన్ని చూపే స్మార్ట్ ఫోన్లను వారికి అందకుండా చూడాలి.అప్పుడే వారి భవితకు బంగారు బాట ఏర్పడుతుంది.

> దేశానికి గాని, సమాజానికి గాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.
>
> అంబేద్కర్



> ఒక పని అంటే కాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.
>
> మహాత్మాగాంధీ



# ప్రభావాన్ని కోల్పోతున్న పశ్చిమ బెంగాల్

**ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించి ఓటు బ్యాంకు రాజకీయాలతో కేవలం అధికారంలో కొనసాగడమే ఏకైక లక్ష్యంగాకొనసాగినంత కాలం పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కేంద్రంగా దాని పునర్వైభావాన్ని సాధించడం అసాధ్యమనేచెప్పవచ్చు. శాసన సభఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో అయినా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణతో దీదీగా పిలువబడే మమతా బెనర్జీ రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి ఇప్పటికైనా రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తూ ప్రగతి నిరోధకులుగా మారిన మతోన్మాద,సంఘవ్యతిరేక శక్తులను ఉక్కుపాదంతో అణచి వేయడంతోపాటు బంగ్లాదేశ్ నుండి యధేచ్ఛగా వలస వస్తున్న అక్రమచొరబాటుదార్లకు అడ్డుకట్టవేసి రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎంతో కొంత ఫలితం తప్పకుండా ఉంటుంది.**

**యేచన్ చంద్ర శేఖర్**

ఒకప్పుడు వ్యవసాయ వస్తువులు, వస్త్రాల ప్రధాన ఉత్పత్తిదారుగా భాసిల్లిన పశ్చిమ బెంగాల్ భారత ఉపఖండంలోనే సుసంపన్నమైన ప్రాంతం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ ప్రాంతంలోని సుసంపన్నమైన సంపద, వాణిజ్యావకాశాల కారణంగా మొఘల్ చక్రవర్తులు దీనిని 'ప్యారడైజ్ ఆఫ్ నేషన్స్' అని అభివర్ణించారు. స్వాతంత్ర్యానంతరం, 1950ల ప్రారంభం వరకు కూడా దేశ పారిశ్రామికీకరణలో పశ్చిమ బెంగాల్ సహకారం ఇతోధికంగా ఉంది. ఏది ఏమైనప్పటికీ, ఆ తరువాత మారిన ఆర్థిక ముఖచిత్రం నేపథ్యంలో దేశంలోని ఇతర నగరాల్లో కొత్త ఆర్థిక కేంద్రాలు ఆవిర్భవించాయి. 1960లో జాతీయ సగటులో 127.5 శాతం ఉన్న పశ్చిమ బెంగాల్ తలసరి ఆదాయం 2024లో 83.7శాతానికి క్షీణించింది.1947లో పారిశ్రామిక ఉత్పత్తిలో పశ్చిమ బెంగాల్ వాటా 24శాతం కాగా అది 2021 నాటికి 3.5 శాతానికి క్షీణించింది. ఈ క్షీణతకు విధానపరమైన స్తబ్దత, క్షీణించిన పారిశ్రామికీకరణ, రాజకీయ అస్థిరత,నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల వలసలు కారణమని చెప్పవచ్చు. 20వ శతాబ్దపు మధ్య కాలంలో, పశ్చిమ బెంగాల్ భారతదేశ ఆర్థిక రంగానికి ఎంతో గర్వకారణంగాఉండేది. ఒకప్పుడు దేశంలోని నాలుగు మెట్రో నగరాలలో ఒకటిగానే కాక భారతదేశ పారిశ్రామిక శక్తికి గుండెకాయగా పరిగణించబడిన కోల్‌కతా రాష్ట్రం నేడు గణనీయమైన ఆర్థిక మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. 1960 61లో 10.5 శాతం స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) వాటాతో ఆర్థికంగా అగ్రగామిగాఉన్న ఈ రాష్ట్రంజిడిపి 2023-24లో 5.6 శాతానికి దిగజారింది. పశ్చిమబెంగాల్ ఆర్థిక మందగమనానికి అనేక కారణాలున్నాయి. ఆర్థిక సరళీకరణకు అనుగుణంగా పోరాడినప్పటికీ వాటి ఫలాలను సొమ్ము చేసుకోవడంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం విఫలమైంది. అదే సమయంలో కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ వంటి ఇతరరాష్ట్రాలు ఆర్థికశక్తి కేంద్రాలుగా మారాయి. భారతదేశ విభజన పశ్చిమ బెంగాల్‌లోని జనపనార పరిశ్రమకు తీవ్ర విఘాతం కలిగించింది. పేలవమైన మౌలిక సదుపాయాలు, ఉత్పాదకతలో క్షీణత, మితిమీరిన కార్మిక సంఘాల జోక్యం, కార్మిక అశాంతి, సమ్మెలు, అధిక వడ్డీరేట్లు, ప్రభుత్వ ప్రతికూల పారిశ్రామిక విధానాలు తదితర కారణాలు స్వదేశీ, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంలో పశ్చిమ బెంగాల్ బాగా వెనకబడింది. 1977నుండి 2011వరకు 34సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న సిపిఐ(ఎం) కానీ ఆ తరువాత వరుసగా అధికారం చేజిక్కించుకుని నేటికీ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న మమతా బెనర్జీ కానీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టడంలో మాత్రం విజయం సాధించలేకపోయారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్న పరిశ్రమలలో జనపనార, తేయాకు, లెదర్ ప్రాసెసింగ్, ఉక్కు, అల్లాయ్ స్టీల్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్,రత్నాలు,నగల కర్మాగారాలున్నాయి. పశ్చిమ బెంగాల్ వాతావరణం జనపనార,తేయాకు అత్యంత అనువైనది. ఈ ఉత్పత్తులు,సంబంధిత పరిశ్రమలకు ఇది ప్రధాన కేంద్రం. దాదాపు 666 లెదర్, లెదర్ సంబంధిత వస్తువులను ఉత్పత్తి చేసే యూనిట్లతో లెదర్ ప్రాసెసింగ్,తయారీలో పశ్చిమ బెంగాల్ అగ్రగామిగా ఉంది. దుర్గాపూర్‌లోని అల్లాయ్ స్టీల్ ప్లాంట్‌తో సహా అనేక స్టీల్ ప్లాంట్‌లు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతం ప్రసిద్ధ క్రీమ్ అయిన బోరోలిన్‌ను ఉత్పత్తి చేసే అనేక ఔషధ కంపెనీలకు నిలయం. పశ్చిమ బెంగాల్ సెక్టార్‌జులో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హబ్‌ఉంది. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్, బయోటెక్నాలజీ, రత్నాలు నగల పరిశ్రమలు కూడా ఆ రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి దోహదమవుతున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలు ప్రధానంగా కోల్‌కతా నగర పరిసరాలు, ఖనిజాలు అధికంగా ఉండే పశ్చిమ పర్వత ప్రాంతాలు



హల్దియా ఓడరేవు ప్రాంతంలో ఉన్నాయి. అయినప్పటికీ భూ వినియోగం,ఆర్థిక వ్యవస్థ రెండింటిలోనూ వ్యవసాయం ఆధిపత్యం చెలాయిస్తుంది. పశ్చిమ బెంగాల్‌లో పెట్టుబడులను ఆకర్షించడంలో ఆ రాష్ట్ర పారిశ్రామిక విధానం వైఫల్యం కూడా ఆ రాష్ట్ర పారిశ్రామిక క్షీణతకు ప్రధాన కారణం అని చెప్పవచ్చు.లఘు,కుటీర పరిశ్రమలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన ఆ రాష్ట్ర ప్రభుత్వం 1978 నాటి పారిశ్రామిక విధానం రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించడంలో విజయవంతం కాలేదు. ఈవిధానాన్ని అమలు చేయవలసిన అధికారుల పేలవమైన పనితీరు, బాధ్యతారాహిత్యం, కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వైఖరి, కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానం ఇతర ప్రాంతాలకు అనుకూలంగా ఉండడం వల్ల అనేక మంది పారిశ్రామిక వేత్తలు పశ్చిమ బెంగాల్ వెలుపల పెట్టుబడులుపెట్టేందుకు సిద్ధపడ్డారు. ఇందుకు ఉదాహరణగా 3 అక్టోబర్ 2008న, అప్పటి ముఖ్యమంత్రితో క్లుప్త సమావేశం తర్వాత, దివంగత రతన్ టాటా పశ్చిమ బెంగాల్ నుండి నానో ప్రాజెక్ట్‌ను తరలించాలని తీసుకున్న నిర్ణయాన్ని పేర్కొనవచ్చు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి మమతా బెనర్జీ నేతృత్వంలోని సింగూర్ ప్రాజెక్ట్ వద్ద ప్రతిపక్షాల ఉద్యమంపట్ల తన నిరాశను ప్రస్తావించడం అందరికీ తెలుసు. దాదాపు ఐదేళ్ల విరామం తర్వాత 2023నవంబర్ 21, 22వ తేదీల్లో కోల్‌కతాలో జరిగిన 7వ బెంగాల్ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ (బిజిబిఎస్)కి ముందు సెప్టెంబర్11, 2023న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పెట్టుబడులను ఆకర్షించేందుకు స్పెయిన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో 12రోజుల సుదీర్ఘ పర్యటనకు ఆ రాష్ట్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్తలతో పాటు ముఖ్య ప్రభుత్వ అధికారులతో కలిసి వెళ్లారు. అక్కడ ఆమె వరుస వ్యాపార సమావేశాలను నిర్వహించారు. ఈపర్యటనలో భాగంగా ఆమె మాడ్రిడ్ బార్సిలోనాలను సందర్శించారు.ఇది 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు రాష్ట్రంలో జరిగిన చివరి వ్యాపార శిఖరాగ్ర సమావేశం కావడం విశేషం. గత కొన్ని సంవత్సరాలుగా తృణమూల్ కాంగ్రెస్ నాయకత్వం పశ్చిమ దేశాలు తమ రాష్ట్రాన్ని గమ్యస్థానంగా చేసుకునేలా ప్రోత్సహించడానికి ఎంతో ఆసక్తి చూపినప్పటికీ ఆ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో మాత్రం ఫలించలేదు. అంతేకాదు విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఆమె గతంలో చేపట్టిన సింగపూర్, యునైటెడ్ కింగ్‌డమ్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్ పర్యటనలు కూడా నిష్ప్రయోజన మయ్యాయి. నవంబర్ 25 నుండి డిసెంబర్ 20 వరకు జరుగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా భారతీయజనతాపార్టీ పార్లమెంటు సభ్యుడు సమిక్ భట్టాచార్య అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా, 2019 నుండి 2024మధ్య కాలంలో 39లిస్టెడ్ కంపెనీలతో సహా2,277 వ్యాపారాలు తమ రిజిస్టర్డ్ కార్యాలయాలను పశ్చిమబెంగాల్ నుండి ఇతర రాష్ట్రాలకు తరలించాయని కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ డిసెంబర్ 3న రాజ్యసభలో అధికారికంగా తెలియచేసింది. అధికారంలో ఉన్నతృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కంపెనీల పునరావాసానికిగల కార ణాలను గుర్తించడంతోపాటు పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించడానికి, నిలుపుకోవడానికి ఏమైనా ప్రయత్నాలు చేపడుతున్నదా అనికూడా భట్టాచార్య ఆరాతీశారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందచేసిన సమాచారం ఆ రాష్ట్రంలోనెలకొన్న పారిశ్రామిక ప్రతికూల వాతావరణాన్ని ప్రస్ఫుటంగా తెలియచేస్తుంది. ప్రస్తుతం అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధిని విస్మరించి ఓటు బ్యాంకు రాజకీయాలతో కేవలం అధికారంలో కొనసా గడమే ఏకైక లక్ష్యంగా కొనసాగినంత కాలం పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక కేంద్రంగా దాని పునర్వైభావాన్ని సాధించడం అసాధ్యమనేచెప్పవచ్చు. శాసన సభ ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో అయినా పశ్చి మ బెంగాల్ రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణతో దీదీగా పిలువబడే మమతాబెనర్జీ రాజకీయ ప్రయోజనాలను పక్కనబెట్టి ఇప్పటికైనా రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తూ ప్రగతి నిరోధకులుగా మారినమతోన్మాద,సంఘవ్యతిరేక శక్తులను ఉక్కుపాదంతో అణచివేయడంతోపాటు బంగ్లాదేశ్ నుండి యధేచ్ఛగా వలస వస్తున్న అక్రమచొరబాటుదార్లకు అడ్డుకట్టవేసి రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎంతోకొంత ఫలితం తప్పకుండా ఉంటుంది. ●

# క్రమశిక్షణ లోపిస్తే భవిష్యత్తు అంధకారమే..

**తరిగోపుల నారాయణస్వామి**

మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ ఇది అనాదిగా భారతదేశంలో ఆరాధిస్తున్నటువంటి సమాజంలో ఉన్న అత్యున్నతమైన ఆరాధనో స్తోత్రం. మరి నేడు ఈ అత్యున్నతమైన భావన చాలామందిలో కనిపించడం లేదు. దీనికి కారణాలను అన్వేషిస్తే ఇందులో ప్రధానంగా తల్లిదండ్రులు, చదువు చెబుతున్నటువంటి ఉపాధ్యాయులు చదువును అభ్యసిస్తున్నటువంటి విద్యార్థుల పాఠశాల వాతావరణం. ఆ వాతావరణం చుట్టూ ఉన్నసమాజం, కారణాలుగా చెప్పవచ్చు. నేడు తల్లిదండ్రులలో సంతానం తక్కువ, పిల్లలపట్ల సున్నితత్వం ఎక్కువగా కనిపిస్తున్నది. ఈ సున్నితత్వ భావనే అనేక అపకారాలకు కారణము అవుతున్నది. తల్లిదండ్రులు తమ సంతానం పట్ల, విపరీతమైన వాచల్యా భావన కలిగి ఉండటంవలన, పాఠశాలల్లో ప్రవేశం కల్పించినప్పటి నుంచి, వారు ఏమి చేసినప్పటికీ ఉపాధ్యాయులు ఏమీ చేయలేని స్థితికివెళ్లారు. దీనికి కారణం తల్లిదండ్రులే. ఉదాహరణకు తెలంగాణ రాష్ట్రంలో ఒక విద్యార్థి తల జుట్టు విషయంలో, ఇతర విద్యార్థుల కన్నా భిన్నంగా ఉండడం, కొద్దిగా అసహ్యంగా ఉండడం వలన, ఆ ఉపాధ్యాయురాలు విద్యార్థుల క్రమశిక్షణ కొరకు,కొద్దిగా కఠినంగా వ్యవహరిస్తే విద్యార్థిని తల్లిదండ్రులను మందలించవలసిన ప్రభుత్వ అధికారులు, సదరు ఉపాధ్యాయుల మీదే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఆశ్చర్యం. మా పిల్లలకు చదువు సంధ్యలు పెద్దగా రాకున్నాపర్వాలేదు, క్రమశిక్షణ లేకున్నాపరవాలేదు, కానీ మా పిల్లలు పట్ల ఉపాధ్యాయులు కఠినంగా ఉండవలసిన పనిలేదు, అనే భావన ఉన్న తల్లిదండ్రులు ఎక్కువ శాతం ఉన్నారు. ఈ భావన వల్లనే విద్యార్థులలో క్రమశిక్షణ లోపించి, సమాజంలో జరుగుతున్న అనేక అనర్థాలకు కారణాలు అవుతున్నాయి. సమాజం చుట్టూ అనేక అనర్థాలు కారణమవుతున్న గంజాయి, మద్యపానం,జూదం, ధూమపానం,ఇలాంటివన్నీ సమాజంలో అనేకమంది చూస్తున్నప్పటికీ, మనకేమిటి అనే భావన వలన,సమాజము మొత్తం నష్టపోతున్నది. గంజాయిని సేవించే అలవాటు, పాఠశాల విద్యార్థుల వరకు వచ్చినది అంటే, ఈ వ్యసనాన్ని ప్రేరేపిస్తున్న వ్యవస్థను ఎంత ప్రమాదకరంగా తయారు అయినదో ప్రభుత్వాలు గ్రహించాలి. అలాగే అమ్మాయిలు ప్రేమించలేదని ఇంటికి వెళ్లి హత్యలు చేసే వరకు వెళ్లినది అంటే ,దీనికి ప్రధాన కారణం సున్నిత భావం కలిగిన తల్లిదండ్రులు,కఠిన శిక్షలు వద్దంటున్న ప్రభుత్వము,ఏదో పాఠం చెప్పి వస్తే సరిపోతుంది అనే భావన ఉన్న ఉపాధ్యాయులు ,సమాజానిదే బాధ్యత. గతంలో ఎంతోమంది ఉన్నత స్థానంలోకి వెళ్ళిన వారు చెపుతున్న మాటేమిటంటే నాటి గురువులు అమలు పరిచినటువంటి క్రమశిక్షణ ఫలితంగానే ఈస్థాయిఎదగడానికి కారణమని. పాలకులు సమసమాజ నిర్మాణం కోసం,మంచి క్రమశిక్షణగల నియమనిబంధన రూపొందించి, నైతిక విలువలుగలపాఠ్యాంశాలను పొందుపరిచి, క్రమశిక్షణకు పాఠశాల కాలనిర్ణయ పట్టికలో తగినస్థానంఇచ్చి,ప్రత్యేక చర్యలుతీసుకొనకపోతే,బాలబాలికల భవిష్యత్తుఅంధకారం అవుతుంది. ●

## ప్రజావాక్కు



### వందే భారత్ నడపాలి

ఏపీ రాజధాని ప్రాంతాన్ని ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలకు అనుసంధానంచేసే అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్టుకు రూ.2,245కోట్లతో ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వానికి, రైల్వేశాఖ మంత్రికి కృతజ్ఞతలు. త్వరితగతిన నరసరావుపేటలో స్టాపేజితో గుంటూరు, బెంగుళూరు మధ్య వందే భారత్ ట్రైన్‌నడపాలని ఇదే విషయంపై లోక్‌సభలో బుధవారం జరిగిన చర్చలో టి.డి.పీ ఫ్లోర్‌లీడర్, ఎంపీ ఈ బిల్లును స్వాగతించారు.అలాగే ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న నర్సాపురం బెంగుళూరు మధ్య కూడా వందే భారత్ ట్రైన్ ప్రవేశ పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి. కోవిడ్ టైంలో నిలిపివేసిన ఎక్స్‌ప్రెస్ రైళ్ల స్టాఫ్‌లను పునరుద్ధరించి సీనియర్ సిటిజన్స్ ప్రయాణ రాయితీలను కూడా వెంటనే పునరుద్ధరించాలి. కావున ఆ దిశగా రైల్వే శాఖ చర్యలు చేపట్టాలి.

-దాసం వెంకటరెడ్డి,బెంగుళూరు

### ప్రాణాలు తీస్తున్న సినిమాపిచ్చి

డిసెంబరు 5వ తారీఖున హైదరాబాద్‌లోనున్న సంధ్య థియేటర్ వద్ద పుష్ప2 సినిమా ప్రీమియర్ షో చూడటానికి వచ్చిన రేవతి అనే ఆమె తన ఒక్కగానొక్క కుమారుడు తేజతోరాగా అక్కడ సంభవించిన తొక్కిసలాటలో తల్లి చనిపోగా కుమారునికి తీవ్ర గాయాలయ్యాయి. కారణమేంటి అంటే ఆ థియేటర్లో సినిమా చూడడానికి వచ్చిన హీరో అల్లు అర్జునే అని వార్తలొచ్చాయి. గతంలో కూడా సినిమా హీరోలు, నిర్మాతలు, దర్శకులు థియేటర్లకు వచ్చి ప్రేక్షకుల మధ్య కూర్చుని సినిమా ఏలా ఉందని తెలుసుకునేవారు. అల్లు అర్జున్ తదితరులు ఇలానేవచ్చారు. దురదృష్టవశాత్తు విషాద సంఘటన జరగడం విచారకరం.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### బస్సులకు అనుమతి ఇవ్వాలి

హన్మకొండ జిల్లా నయీమ్‌నగర్ పెద్ద మోరీపై ఏడు కోట్లతోనిర్మితమైన బ్రిడ్జిపనులు పూర్తయి ఆటోలు, కార్లు, ప్రైవేట్ వాహనాలు నెలరోజుల నుండి రాకపోకలు సాగిస్తున్నాయి. కానీ అధికారులు ఆర్టీసీ బస్సులను ఈ బ్రిడ్జి మీద నుండి నడపకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అన్ని వాహనాలు నడుస్తుంటే ఆర్టీసీ బస్సులు ఎందుకు అనుమతించడం లేదు.

-కె.సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజ్యాంగ విలువల్ని అర్థం చేసుకోవాలి

ఇదిరాజ్యాంగ దినోత్సవానికి అమృతోత్సవ సంవత్సరం. నవంబర్ 26,1949లో రాజ్యాంగసభ రాజ్యాంగాన్ని ఆమోదించి నందున ఈఏడు 75సంవత్సరాలు నిండినట్లు.ఈ సందర్భంగా లోక్ సభ, రాజ్యసభల్లో రాజ్యాంగం పై చర్చ జరగడం ముదావహం.సందర్భానికి తగ్గట్టుగా అర్థవంతమైన చర్చ జరిగి, దేశానికి పార్లమెంటుదిశానిర్దేశం చేయగలదని ఆశ. పార్లమెంటు చర్చించాల్సింది రాజ్యాంగం ప్రాతిపదికగా దేశ ప్రయోజనాల్ని. పార్టీలు,సభ్యులు తమ భావజాలాన్ని ప్రాతినిధ్యం వహించినా, వాటికన్నా దేశానికి,ప్రజలకు మేలుచేసే వాటిపై ఏకాభి ప్రాయానికిరావాలి.అదేగీటురాయికావాలి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం రాజ్యాంగ నిర్మాతలు భావించినట్టుగానే మన దేశానికి సూట్ అయ్యింది. చిన్నచిన్న సమస్యలున్నా విజయవంతంగా నడుస్తోంది.అయితే ఎన్నికల విధానం ధన ప్రభావంతో సామాన్యులకు అందకుండా తయారైంది.విప్ విధానం తో పార్టీలో సభ్యుల అభిప్రాయాలకు స్వేచ్ఛతగ్గింది. అంతర్గత ప్రజాస్వామ్యం, ఫిరాయింపులు తదితర అంశాలపై చర్చ జరగాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, విజయనగరం

### వ్యాయామ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రస్తుత సమాజంలోఊబకాయం ఎంతో ప్రమాదకరంగా మారుతుంది. పలుఆరోగ్య సమస్యలకు, ముఖ్యంగా అనేక దీర్ఘకాలిక వ్యాధులకు కారణమవుతుంది. మారుతున్న జీవన విధానం, ముఖ్యంగాఆహారపు అలవాట్లు మారుతుండడం ఊబకాయానికి ప్రధాన కారణమని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. బడి ఈడుపిల్లల్లో ఈసమస్య పెరగడం ఆందోళన కలిగించే అంశం. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, పాఠశాల, కళాశాలల స్థాయిలో వ్యాయామ విద్యకు ప్రాధాన్యతనివ్వడం లాంటి చర్యలతో దీని నుంచి బయటపడవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, సిద్ధిపేటజిల్లా

### పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి


కేంద్రప్రభుత్వంలోనే అన్ని శాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలా కాలం నుండి వార్త గానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టు తీర్పు ఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకు రిఫరెన్స్‌తో కాలయాపన జరుగుతుంది. ఒకటో తారీఖుకు ముందే ఎదురు చూపులు తప్పడంలేదు. ఒకపక్క ధరలు,ఛార్జీలు,వగైరా పెంపు తెలిసినదే.ఈ స్థితిలో పెన్షన్‌దారులు ఆర్థికభారంతో ఉన్నారు.

-ఎన్.సాగర్, నల్గొండజిల్లా

# కూటమి ప్రభుత్వం కానుక విద్యుత్ ఛార్జిల పెంపు!

**బొల్లిముంత సాంబశివరావు**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఛార్జిల పెంపుకి ఈఆర్సీ ఆమోదం తెలిపింది. 2022-23 సంవత్సరానికి ఫ్యూయల్ అండ్‌పవర్ పర్చేజ్స్ అడ్జస్టెమెంట్ ద్వారా 8,114కోట్ల సర్దుబాటుకు( ట్రూఅప్ ఛార్జిలు) అనుమతించాలని డిస్కమ్లు కోరగా 6,072 కోట్లకు అనుమతించింది.2014-19 మధ్య చంద్రబాబు పాలనలో జరిగిన నష్టాలను తీర్చటానికి వైసీపీ పాలనలో ఉన్న డిస్కంలు సర్దుబాటు ఛార్జిలు వసూలుకు అనుమతి కోరగా 3,103 కోట్లకు అనుమతించింది. సర్దుబాటు ఛార్జిలు (ట్రూఆఫ్చార్జీలు) అంటే, రిటైల్విద్యుత్ సరఫరాకు సంబంధించి డిస్కంల్ల ద్వారా జరిగిన లావాదేవీల్లో వచ్చిన నష్టాల సర్దుబాటుగానూ ప్రజలనుంచి అదనపు వసూళ్లను ట్రూఆఫ్చార్జీలు అంటారు. ఏపీలో మూడురకాల సర్దుబాటు ఛార్జిలు డిస్కంలు వసూలుచేస్తున్నాయి. 2014 19లో కరెంట్ బిల్లుపై యూనిట్‌కు 40 పైసలు,2020 21లో65పైసల చొప్పున సర్దుబాటు భారంపడగా, ఇప్పుడు యూనిట్‌కు రూ.1.21పైసల భారంపడుతుంది. మూడు కలిపితే రెండురూపాయల, ఇరవైఆరుపైసల సర్దుబాటు భారం ప్రజలుభరించాలి. ప్రజలపై మొత్తంభారం 15,484 కోట్లరూపాయలు.ఆంధ్రప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలు నష్టాలు, అప్పుల్లో కూరుకుపోయాయి. 2014లో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడే నాటికి డిస్కంల నికరనష్టం 4,315 కోట్లుకాగా, 2019లోటిడిపి ప్రభుత్వం దిగిపోయేనాటికి20 వేలకోట్లకు చేరుకున్నాయి. జెన్కో, ట్రాన్స్కో, డిస్కంల అప్పులు, విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు, పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన అప్పులు మార్చి 2014 నాటికి 29,551 కోట్లుకాగా, చంద్రబాబుదిగిపోయే నాటికి 86,215 కోట్లకు పెరిగాయి. చంద్రబాబుపాలనలో పెరిగిన అప్పు56,663 కోట్లు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ఈ అప్పు 1,22,518 కోట్లకుచేరుకుంది. పెరిగిన అప్పు36,303 కోట్లు. విద్యుత్ సంస్థల నష్టాలకు, అప్పులకు విద్యుత్ కొనుగోళ్ల రేటు ఎక్కువ కావటం ప్రధానకారణం.2014 19మధ్య యూనిటుకు 7రూపాయలకుపైగా విద్యుత్ కొనుగోలుకు ప్రైవేట్ సంస్థలతో20 సంవత్సరాలపాటు చంద్రబాబు ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇదిచాలా ఎక్కువ. ఇంతకన్నా తక్కువ రేటుకి కొన్ని విద్యుత్ సంస్థలు సప్లయి చేస్తున్నా వాటితో మాత్రం ఒప్పందం చేసుకోలేదు. ప్రపంచవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి, వినియోగంలో చైనా తర్వాత భారతదేశం రెండవస్థానంలో ఉంది. దేశంలో ఇంధనఉత్పత్తిలో బొగ్గువాటా70పైగా ఉంది. 1973లోబొగ్గు గనులను జాతీయం చేయటం జరిగింది. అప్పటి నుంచి ప్రభుత్వసంస్థలే అత్యధికంగా బొగ్గును ఉత్పత్తి చేస్తున్నాయి. దేశంలో 31,900 కోట్ల టన్నుల బొగ్గునిల్వలున్నాయని బొగ్గుమంత్రిత్వ శాఖ తెలిపింది. 2019-20లో 73.08 కోట్లటన్నులు,2020-21లో 71.60 కోట్లటన్నుల బొగ్గు తవ్వకాలు జరిగాయి. మిగిలి ఉన్న బొగ్గునిల్వలు దేశ అవసరాలకు సరిపోతుంది. ప్రభుత్వ రంగ సంస్థ కోల్ ఇండియా 2019లో దేశంలో ఉత్పత్తి అయిన మొత్తం



బొగ్గులో 80 శాతంపైగా ఉత్పత్తి చేసింది. 2లక్షల,70 వేలమంది ఉద్యోగులను కలిగి ఉంది. 500 బిలియన్ రూపాయలకుపైగా పన్నులు, రాయల్టీల రూపంలో కేంద్ర, రాష్ట్ర,స్థానికప్రభుత్వాలకు చెల్లించింది. ఇది కేంద్రప్రభుత్వ వార్షికఆదాయంలో 3శాతం. 53శాతం పైగా విద్యుత్ఉత్పత్తి బొగ్గుద్వారానే జరుగుతున్నది. దేశంలో అవసరమైన బొగ్గు ఉన్నా దాన్ని విద్యుత్ఉత్పత్తి సంస్థలకు అందించే చర్యలు తీసుకోకుండా అధిక ధరలకు బొగ్గు దిగుమతి వల్ల విదుత్ సంస్థలు నష్టపోతున్నాయి. ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపిజన్కో) పరిధి లోపలు విద్యుత్ సంస్థలు పనిచేస్తున్నాయి. మొత్తం 41.628 మిలియన్ యూనిట్ల విద్యుత్ జరుగుతుంటే అందులో అత్యధిక భాగం బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్‌కేంద్రాల నుంచే ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకి 80 వేలటన్నుల బొగ్గుఅవసరం.ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ లోతులో నాణ్యమైన బొగ్గుగనులు ఉన్నట్లు కేంద్ర జియోలాజికల్ సర్వేసంస్థ 2015లో ప్రకటించినా సొంత బొగ్గుగనుల ఏర్పాటుకి టిడిపి,వైసిపి ప్రభుత్వాలు చర్యలు చేపట్టలేదు. సొంతబొగ్గు గనులు లేకపోవటంతో ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ బొగ్గు దిగుమతి చేసుకుంటున్నది. రాష్ట్రంలోఉన్నబొగ్గును తవ్వేపనులు చేపట్టకుండా, వేరే బొగ్గుగనులు కేటాయించాలని 2019లో వైసీపీ ప్రభుత్వ ప్రధానికిలేఖ వాయటం, సొంతగనుల ఏర్పాటు ఉద్దేశం లేదని చెప్పకనేచెప్పింది. గనుల ఏర్పాటు చేయమని లేఖ రాసినా ఇప్పటివరకు కేంద్రప్రభుత్వంనుంచి స్పందనలేదు. దేశ అవసరాలకు సరిపడా బొగ్గునిల్వలున్నా, వాటిని తవ్వి తీయకుండా కేంద్ర ప్రభుత్వం థర్మల్ విద్యుత్ సంస్థలకు బొగ్గుకొరతను సృష్టించింది. బొగ్గుకొరత పేరుతో విదేశాల నుంచి పెద్దఎత్తున దిగుమతులు చేసుకుంటున్నది. ఈ దిగుమతులపై ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ఫెడరేషన్ అనేక అనుమానాలు వ్యక్తంచేసింది.ఆమేరకు ప్రకటనకూడాచేసింది. బొగ్గు దిగు మతులద్వారా కొన్నిసంస్థలు అనుచిత లబ్ధిపొందుతున్నాయని, అంతర్జాతీయ మార్కెట్లో బొగ్గుధర పెరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్రప్రభుత్వం విద్యుత్ చట్టం 2003 కింద అసాధారణ అధికారాలు ఉపయోగించి దిగుమతి బొగ్గును తప్పనిసరిగా కొనుగోలుచేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వటం రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని పేర్కొంది. దిగుమతి బొగ్గుఆధారంగా పనిచేసే విద్యుత్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేయాలని ఆదేశాలివ్వటం, దేశీయ బొగ్గు ఆధారిత ప్లాంట్లు దిగుమతి బొగ్గుమిశ్రమాన్ని 4 నుంచి పదిశాతానికి పెంచాలని 2022 లోకేంద్ర ప్రభుత్వం సూచనలు చేయటంవల్ల దిగుమతులు భారీగా పెరిగాయని ఏఐపీఈఎఫ్ పేర్కొన్నది.2022 జూన్లోపు విదేశీబొగ్గు కొనుగోలు చేయకపోతే, దేశీయ బొగ్గు సరఫరాలో 15శాతం కోతవిధిస్తామని విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు కేంద్రప్రభుత్వం హెచ్చరిక చేసింది.బొగ్గువినియోగంలో కేంద్రప్రభుత్వ నిబంధనలు విద్యుత్ సంస్థలపై ఆర్థికభారం పడినష్టపోతున్నాయి. సింగరేణిసంస్థ తెలంగాణ థర్మల్ విద్యుత్ సంస్థలకు టన్నుబొగ్గును4 వేలలోపు ఇస్తుంటే,అదానీగ్రూపుటన్నుబొగ్గు ధర24,500.ఈ ధరకు31 లక్షల టన్నుల బొగ్గునువిదేశాల నుంచి దిగుమతి కోసం అదానీగ్రూపుతో గతజగన్‌ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అది నేడు కూడా కొనసాగుతున్నది. ఇది విద్యుత్ సంస్థలపై పెనుభారంగా మారింది. బొగ్గు కొనుగోలు చేయటానికి ప్రభుత్వసంస్థల అప్పులు చేస్తున్నాయి.సబ్సిడీల బకాయిలను ప్రభుత్వం చెల్లించి, పెద్దమొత్తంలో సంస్థలకు రావాల్సిన బకాయిలు రాబట్టం, అధికారుల అవినీతిని అరికట్టడం,దిగుమతులను ఆపి,రాష్ట్రంలోని బొగ్గును వినియోగిస్తే అప్పులు తీర్చవచ్చు. ●

మనవి

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మమతకు పెరుగుతున్న మద్దతు!

## ఇండియా కూటమికి నేతృత్వం వహించాలని కోరుతున్న పలువురు నేతలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తానని చెప్పగానే తనకు కూటమినుంచి అన్ని పార్టీల నేతలు మద్దతు ఇవ్వడంపై టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ స్పందించారు. కూటమిలోని పార్టీల నేతలు తన నాయకత్వంపై ఎంతో విశ్వాసంతో మద్దతు పలకడం పట్ల అందరికీ ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఆర్జేడి అధినేత లాలూప్రసాద్ యాదవ్ సైతం మమతా బెనర్జీ నాయకత్వానికి మద్దతు ప్రకటించారు. తనపట్ల ఎంతో గౌరవం ఉంచినందుకు ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యంతో కొన సాగాలని ఆకాక్షిస్తున్నట్లు తెలిపారు. తాను ఇండియా కూటమి సజావుగా ముందుకువెళ్లాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వంపై ఇదే అదనుగా విమర్శలు కూడా గుప్పించారు. ఇండో బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఒక అంగుళం కూడా మూతపడదని అలాగే జరిగితే మనకు ముందస్తు సూచనలుండేవని, ఇప్పటివరకూ అలాంటివేమీ లేవని ఈ అంశం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలోనిదని, ఆదేశంలో మైనార్టీలుగా ఉన్న మన భారతీయులను రక్షించుకోవాల్సిన అవసరం మనపై ఉందని మమతా పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల తర్వాత ఇండియా కూటమి నేతలందరూ మరోసారి భేటీ కావాలని నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే మొట్టమొదటిసమావేశం కావడంతో ఖచ్చితంగా అందరూ హాజరవుతారని భావిస్తున్నారు. హర్యానా, మహారాష్ట్రల్లో జరిగిన కాంగ్రెస్ ఓటమి తర్వాత ఇదే మొదటిసమావేశం అవుతుంది. బిజెపికి మద్దతుగాను ఎన్డీయేకు బయటినుంచి మద్దతిస్తూ వచ్చిన వైఎస్ఆర్‌సి



పార్టీకూడా మమతా బెనర్జీకి మద్దతుపలకడంతో ఇండియా కూటమిలో మమతా నేతృత్వానికి భారీ మద్దతే లభిస్తున్నట్లు తెలుస్తోంది. శివసేన థాకరే నేత ప్రియాంక చతుర్వేది వ్యాఖ్యలతో మమతా నాయకత్వం తెరపైకి వచ్చింది. పశ్చిమబెంగాల్‌లో ఆమె విజయవంతంగా కొనసాగుతున్నారని, మంచి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని, ఆమె ఎన్నికల అనుభవం, పోరాట స్ఫూర్తి వంటివి కూటమికి అవసరం అవుతాయని అన్నారు.

థాకరే శివసేన ఎంపి సంజయ్‌రౌత్‌కూడా ఇదే వ్యాఖ్యలుచేసారు. కూటమిలో కీలక పాత్ర పోషించాలని కోరుతున్నామని అన్నారు. ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్‌పవార్ కూడా మమతా దీదీకే వత్తాసుపలికారు. దేశంలో ఆమె ఒక ప్రముఖ నాయకురాలు అని అన్నారు. ఆమె పార్లమెంటుకు పంపించిననాయకులు కూడా ఎంతో సమర్థులని అన్నారు. లాలూప్రసాద్ కూడా తాము మమతా బెనర్జీకి మద్దతిస్తామని ప్రకటించారు.



## సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి చర్యలు తీసుకొంటాం

### తైవాన్ చుట్టూ సైనిక మొహరింపులపై స్పందించిన చైనా

**బీజింగ్, డిసెంబరు 11:** తైవాన్ ద్వీపం చుట్టుపక్కల సముద్ర జలాల్లో చైనా దూకుడు పెరిగింది. మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో డ్రాగన్ తన బలగాలను తైవాన్ చుట్టుపక్కల మోహరించింది. దీంతో తైవాన్ జలసంధిలో సైనిక కార్యకలాపాలు పెరిగాయి. తాజాగా చైనా తన మోహరింపులపై బుధవారం స్పందించింది. తమ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకొంటామని చెప్పింది. వేర్పాటు వాద కార్యకలాపాలను ఏ మాత్రం సహించమని పేర్కొంది. చైనాలోని తైవాన్ అఫైర్స్ ఆఫీస్ విభాగం ప్రతినిధి ఝుఫెంగ్లియాన్ మాట్లాడుతూతైవాన్ వేర్పాటువాదులు బాహ్యశక్తులతో కుమ్మక్కయ్యే చర్యలపై బీజింగ్ అత్యంత అప్రమత్తమంగా ఉంది. మా దృష్టిలోకి రానిది ఏదీ జరగనీయం. దేశసార్వభౌమత్వాన్ని కాపాడటానికి, తైవాన్ జలసంధిలో సుస్థిరత నెలకొల్పడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటాం అన్నారు. మరోవైపు ఈ మోహరింపులు ఎందుకోసమనే అంశంపై పిఎల్ఎ ఎటువంటి ప్రకటన చేయలేదు. ఇటీవల తైవాన్ అధ్యక్షుడు లాయ్ చింగ్ తె అమెరికాకు చెందిన హవాయి, గువామ్‌లో పర్యటించారు. ఈ చర్యలు బీజింగ్‌కు తీవ్ర ఆగ్రహం కలిగించాయి. ఈ నేపథ్యంలో తైవాన్ చుట్టుపక్కల భారీగా సైనిక మోహరింపులు మొదలుపెట్టింది. దీనిపై తైవాన్ సీనియర్ అధికారి ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ అమెరికాలో కొత్తగా బాధ్యతలు స్వీకరించనున్న కార్యవర్గానికి ఓ రాజకీయ సందేశం పంపడం కోసం బీజింగ్ ఇలా చేస్తోందని అభిప్రాయపడ్డారు. దాదాపు 70 రోజులపాటు చైనా సైన్యం ప్లానింగ్ చేసి ఆ మేరకు తాజాగా మోహరింపులు చేపట్టిందని తైవాన్ మిలిటరీ అంచనావేసింది. ఇప్పటికే తైవాన్ అధ్యక్షుడు లాయ్ ప్రభుత్వం తమ దేశంపై బీజింగ్ సార్వభౌమ హక్కులను కొట్టి పారేసింది. తైవాన్ రక్షణ మంత్రి స్పందిస్తూ గత మూడు దశాబ్దాల్లో ఎన్నడూ లేని స్థాయిలో బీజింగ్ తన నౌకాదళాన్ని మోహరించిందని వెల్లడించింది. గతంలో చైనా చేసిన యుద్ధ విన్యాసాల కంటే ఇది తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొంది.

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఒంటరిపోటీ

### కాంగ్రెస్‌తో పొత్తులు లేనేలేవ్!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ఢిల్లీ అసెంబ్లీకి వచ్చేఏడాది తొలినాళ్లలోజరిగే ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ ఒంటరిగానే పోటీచేస్తుందని ఆప్ జాతీయ కార్యదర్శివెల్లడించారు. కాంగ్రెస్ పార్టీతో తాము ఎలాంటి పొత్తులు, అవగాహన లేకుండానే ఒంటరిగా పోటీచేస్తామని జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ వెల్లడించారు. పొత్తులు, అవగాహనకు ఎలాంటి ఆస్కారం లేదని ఆప్ తేల్చింది. మీడియాలో వస్తున్న వార్తలపై ఆప్ స్పందించింది. కాంగ్రెస్ పార్టీకి 15 స్థానాలు, ఒకటిరెండు స్థానాలు ఇతర ఇండియా కూటమి సభ్యులు, మిగిలిన స్థానాలు ఆప్‌కు కేటాయించినట్లుగా వార్తలు వచ్చాయి. అయితే వీటిని తీవ్రంగా పరిగణించిన ఆప్ అలాంటిదేమీ లేదని తేల్చిచెప్పింది. ఇండియా కూటమిలో ఆప్ సభ్యపార్టీగానే చేరింది. లోక్‌సభ ఎన్నికల్లో కలిసపి పోటీచేసినా అసెంబ్లీ ఎన్నికలకు మాత్రం స్వతంత్రంగా ఒంటరిగానే పోటీచేయాలనినిర్ణయించింది.లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ కాంగ్రెస్‌తోకలిసి పోటీచేసి ఒక్కసీటు కూడా గెలవలేకపోయింది. ఆప్ వోట్‌షేరు 54.34 శాతంగా బిజెపికి సమాంతరంగా ఉన్నప్పటికీ గెలుపు సాధించలేకపోయింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికలపరంగా ఆప్ కాంగ్రెస్ పార్టీలు వేరువేరుగా పోటీచేసాయి. బిజెపి మొత్తం 48 స్థానాలను గెలిచింది.

## ప్రతిపక్ష వ్యతిరేకిగా రాజ్యసభ చైర్మన్



### పక్షపాత వైఖరివల్లే విధిలేక అవిశ్వాసం నోటీస్

### ఎఐసిసి అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** రాజ్యసభ చైర్మన్ స్థానంలో జగదీప్ ధనకర్‌ప్రతిపక్షాలకు వ్యతిరేకిగా మారారని అందువల్లనే తప్పనిపరిస్థితుల్లోనే ఆయనపై అవిశ్వాసం నోటీసులు జారీచేసనట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే తెలిపారు. సభలో పక్షపాత ధోరణితో పనిచేస్తున్నారని అందువల్లనే ఈచర్యలకు రావాల్సి వచ్చిందని అన్నారు. ధన్‌కర్ చర్యలు ఏకపక్షంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. రాజ్యసభ చైర్మన్‌పై తమకు వ్యక్తిగత కక్ష ఎంతమాత్రం లేదని ఆయన ఏకపక్ష పోకడలవల్లనే తాము ఈచర్యలు తీసుకోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికే మేం నోటీసులు ఇచ్చామని, ప్రతిపక్షం ఇపుడు మాట్లాడేందుకు సిద్ధంగానే ఉందని, అందరం సమిష్టిగానే నిర్ణయం తీసుకున్నామని, చైర్మన్ తమకు ఎలాంటి ఆప్షన్ ఇవ్వకుండా వెళ్లిపోయారన్నారు. కీలక అంశాలు లేవనెత్తేందుకు గడచిన మూడేళ్లుగా ఆయన కనీసం తమకు అవకాశం ఇవ్వలేదని, అదే అధికార పార్టీ సభ్యుల నోటీసులను మాత్రం అనుమతిస్తున్నారని అన్నారు. చైర్మన్‌నుంచి మాకు రక్షణ లభిస్తుందని ఆశించామని, అధికార పార్టీ ఎంపిలకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని చైర్మన్ స్థానంలో ఉండి ప్రభుత్వానికి వత్తాసు పలుకుతుంటే ఇక ప్రతిపక్ష వాణి ఎక్కడ వినిపిస్తుందని ఖర్గే అన్నారు.

వ్యక్తిగత అజెండాలకోసమో, వ్యక్తి గత సమస్యలు పరిష్కారం కోసమో నోటీసులు ఇవ్వలేదని ఆయన అన్నారు. నోటీసు ఇచ్చిన వెంటనే పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. ఎన్‌డిఎకు రాజ్యసభలో మెజార్టీ ఉందని, ఈ నోటీసును తిరస్కరిస్తామని అన్నారు. రాజ్యసభ చైర్మన్ తమకు మార్గదర్శి వంటివారని కాంగ్రెస్ పార్టీ కావాలనే పదేపదే ధన్‌కడ్ చైర్మన్ పదవిని కించపరుస్తూ వచ్చిందని అన్నారు. అలాగే బిజినెస్‌మాన్ జార్జిసోరోస్, సోనియాగాంధీకి ఉన్న లింకులను కూడా స్పష్టం చేయాలంటూ అధికారపక్షం నోటీసులు ఇస్తే అనుమతించారని ఇదెక్కడి పక్షపాతమని ఖర్గే ప్రత్యారోపణలు చేసారు. అధికారపక్షంనుంచి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపినడ్డా అయితే సభలో కాంగ్రెస్ పార్టీ విదేశీ శక్తులకు ఒక పరికరంగా ఉపయోగపడుతోందని దుమ్మెత్తిపోసారు. భారత ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ శంకించలేరని అన్నారు.

నడ్డాచేస్తున్నవన్నీ నిరా ధారమైన ఆరోపణలు విమర్శలని, ప్రజలను పక్కదారిపట్టించేందుకు బిజెపి ఆడుతున్న నాటక మని మండిపడ్డారు. జార్జిసోరోస్, సోనియా లింకులపై చర్చించేందుకు ఇచ్చిన అధికారపక్ష నోటీసును అనుమతించిన ధన్‌కఢ్ మణిపూర్ హింస, మసీదు సర్వే హింస, రైతుల నిరస నలపై చర్చించేందుకు నోటీసు ఇస్తే తిరస్కరిం చారని ఇదెక్కడి వివక్ష అని మండిపడ్డారు. మరో మార్గం లేనందువల్లనే మేం అవిశ్వాసం నోటీ సును అందచేసామని అన్నారు. నోటీసు ఇచ్చేందుకు 14 రోజుల వ్యవధి అవసరం అవుతుందని ఈ ఓటింగ్‌కు ఈ గడువులోపు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని అన్నారు.

## ‘శాంతి’ విజేత నడుపుతున్న దేశంలో అశాంతి



### బంగ్లాదేశ్ పరిస్థితులపై ఆరెస్సెస్ నేత సునీల్ అంబేకర్

**ముంబయి, డిసెంబరు11:** బంగ్లాదేశ్‌లో హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరుగుతుండటంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంప్రదింపులతోనే అక్కడి సమస్య పరిష్కారం కాదని ఆరెస్సెస్ నేత సునీల్ అంబేకర్ పేర్కొన్నారు. నాగ్‌పూర్‌లో నిర్వహించిన సకల హిందూ సమాజ్ సభలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. కేంద్రం గట్టిగా ప్రయత్నించి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలి. చర్చలతో సమస్యను పరిష్కరించవచ్చని నేను ఆశిస్తున్నా. అలా కుదరకపోతే మరొక పరిష్కారాన్ని కనుగొనండి. నోబెల్ శాంతి బహుమతి అందుకున్న వ్యక్తి నడుపుతున్న దేశంలో శాంతి లేదు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులను ఆయన ప్రస్తావించారు. బంగ్లాదేశ్ జెండాను అగౌరపరిచారనే ఆరోపణలపై చిన్మయ్ కృష్ణదాస్‌ను ఢాకా పోలీసులు అరెస్ట్ చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దానితీసింది. ఈ అరెస్టును వ్యతిరేకిస్తూ అక్కడి హిందువులూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. ఈ నిరసనల్లో ఓ న్యాయవాది మరణించారు. ఈ క్రమంలో అక్కడి హిందువులు, ఇతర మైనారిటీలపై జరుగుతున్న దాడులపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇదే విషయాన్ని భారత్ విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ అక్కడి ప్రభుత్వానికి తెలియజేశారు.

ఇటీవల ఢాకా వెళ్లిన ఆయన ఆ దేశ విదేశాంగ శాఖ కార్యదర్శి మహమ్మద్ జషీమ్ ఉద్దీన్‌తో సమావేశమయ్యారు. తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్‌తోనూ మిస్రీ భేటీ అయ్యారు. ఈ భేటీ మరుసటి రోజే బంగ్లాదేశ్ దాడులకు సంబంధించిన నివేదికను బయట పెట్టింది. షేక్ హసీనా రాజీనామా అనంతరం ఆగస్టు 5 నుంచి అక్టోబర్ 22 మధ్య కాలంలో మైనారిటీలపై 88 మతపరమైన హింసాత్మక ఘటనలు జరిగినట్లు బంగ్లాదేశ్ పేర్కొంది. ఈ ఘటనకు సంబంధించిన కేసుల్లో 70 మందిని అరెస్టు చేసినట్లు వెల్లడించింది.

## పారిశ్రామికవేత్తలకు బ్యాంకులు ప్రైవేటు ఫైనాన్షియర్లా?

### బ్యాంక్ అధికారుల సమాఖ్య ప్రతినిధులతో రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** అదానీ అంశంపై పార్లమెంటులో చర్చజరగాలన్న డిమాండ్‌తో కొద్దిరోజులుగా విపక్షాలు చేస్తున్న ఆందోళనలు వినూత్న నిరసనలతో కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ ఎంపి లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌మాట్లాడుతూ కేంద్రంపై మళ్లీ విమర్శల దాడిచేసారు. తమ స్నేహితులకోసంమోడీ సర్కారు ప్రభుత్వ రంగ బ్యాంకులను అపరిమిత నిధుల వనరుగా ఉపయోగించడం ఇకనైనా నిలిపివేయాలని కోరారు.

అఖిలభారత బ్యాంకింగ్ అధికారుల సమాఖ్యకు చెందిన ప్రతినిధులతో రాహుల్ బుధవారం సమావేశం అయ్యారు. ఇందుకు సంబంధించి ఆయన ఎక్స్‌లో పోస్టు చేస్తూ ప్రజాప్రయోజనాల కంటే లాభాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వ రంగ బ్యాంకులను ఒత్తిడికి గురిచేస్తున్నారని, దీనితో వారు సమర్థంగా ప్రజలకు సేవ చేయలేకపోతున్నారని అన్నారు. సిబ్బంది కొరత, క్లిష్టమైన పని వాతావరణం మధ్య నలుగుతున్న వారిని అసాధ్యమైన లక్ష్యాలు చేరుకోవాలని డిమాండ్‌చేస్తున్నారు. మహిళా ఉద్యోగులకు సమాన అవకాశాలు ఉద్యోగంలో పురోగతి కల్పించడంలేదని రాహుల్ ఆరోపించారు. ప్రతిభారతీయుడికోసం ప్రభుత్వరంగ బ్యాంకులు సేవలు అందించాలి. ఎంతోమందికి జీవనాడిలాంటి ఈ బ్యాంకులను మోడీ సర్కారు మాత్రం కొన్ని ధనిక శక్తివంతమైన సంస్థలకు ప్రైవేటు ఫైనాన్షియర్లుగా మార్చేసిందని, వారి మోసపూరిత స్నేహితులకు అపరిమిత నిధులు ఇచ్చే వనరులుగా ప్రభుత్వరంగ బ్యాంకులను చూడటాన్ని మోడీ ప్రభుత్వం ఇకనైనా మానుకోవాలని రాహుల్ దుయ్యబట్టారు. మరోపక్క రాహుల్ పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసారు. సభలో తనపై బిజెపినేతలు చేసిన అవమానకర వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలనికోరారు. ఇందుకు ఆయన సాను



కూలంగా స్పందించినట్లు కాంగ్రెస్ ఎంపి మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. సభా కార్యకలాపాలు కొనసాగాలనే మేం కోరుకుంటున్నామని సభలో చర్చ జరగాలని కానీ బిజెపి నేతలు మాత్రం ప్రతిపక్షంపై ఆరోపణలు చేస్తూనే ఉన్నారన్నారు. నాకు వ్యతిరేకంగా వారు ఏమైనా చేసుకోనివ్వండి 13వ తేదీ పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరగాలని రాహుల్ పేర్కొన్నారు.

## బాలివుడ్ నటుడి కిడ్నాప్, హింసలు

### రూ.2 లక్షలు కాజేసిన కిడ్నాపర్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** బాలివుడ్ నటుడు ముస్తాక్ ఖాన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఆతని వద్దనుంచి రెండు లక్షలు కాజేసారు. వివరాల్లోకి వెళితే వెల్కమ్, స్త్రీ2 చిత్రాల్లో నటించిన ముస్తాక్‌ఖాన్‌కు మంచి గుర్తింపు ఉన్నది. అయితే మీరట్‌లో నిర్వహించే ఈవెంట్‌కు హాజరుకావాలంటూ ముస్తాక్‌ఖాన్‌కు ఆహ్వానం అందింది. ఢిల్లీవరకూ ఫ్లయిట్ ఛార్జిలు చెల్లిస్తామని చెప్పారు. దీనిలో భాగంగా ఆతని ఖాతాలో కొంత పేమెంట్‌చేసారు. నవంబరు 20వ తేదీ మీరట్‌లోజరిగే అవార్డుఫంక్షన్‌కు ఆహ్వానిస్తున్నామని చెప్పి నటుడు ముస్తాక్‌ను ఢిల్లీకి రప్పించారు. ఢిల్లీలోముస్తాక్‌ఖాన్ విమానం దిగిన తర్వాత సీన్ మారింది. ఓ వాహనంలో నటుడిని తీసుకుని కొంతదూరం వెళ్లారు. అక్కడ మరో వాహనంలోకి ఎక్కించారు. ఆ తర్వాత 12 గంటలపాటు కిడ్నాపర్లు ఆతడిని బంధించారు. కోటి ఇవ్వాలంటూ చిత్రహింసలు పెట్టారు. కానీ ఖాన్ ఆతని కుమారుడి అకౌంట్లనుంచి కేవలం రెండు లక్షలుమాత్రమే బదలీచేసినట్లు తేలింది. కిడ్నాపర్ల వద్ద ఉన్న సమయంలో మసీదు అజా విన్న ఆతడు అక్కడికి పారిపోయాడు. ఆ తర్వాత స్థానికులకు తనపరిస్థితి చెప్పి సాయం కోరాడు. పోలీసుల సాయంతో ఆతడు సొంత ఇంటికి వెళ్లాడు. ప్రస్తుతం ముస్తాక్ క్షేమంగా ఉన్నాడు. ఆ ఘటనపట్ల త్వరలో ఆయన మీడియాకు సైతం వివరాలు వెల్లడిస్తానని చెప్పాడు.



## 172 దేశాల జిడిపి కంటే ట్రంప్ కార్యవర్గ సభ్యుల ఆస్తులే ఎక్కువ!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** ప్రపంచంలోనే సంపన్న దేశమైన అమెరికా తొలిసారి అత్యంత ధనికులైన పాలకులను చూస్తోంది. తాజాగా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ తన కార్యవర్గంలో కీలక పదవుల్లో చాలా మంది బిలియనీర్లు స్థానం పొందారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన మస్క్ కూడా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అధిపతిగా బాధ్యతలు చూస్తున్నారు. ఇక యూఎస్ న్యూస్ సంస్థ మస్క్ ఆస్తులవిలువ 363.3 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టి ట్రంప్ కార్యవర్గంలో కుబేరుల సంపదను కలిపి చూస్తే 382.2 బిలియన్ డాలర్లు అని తేలింది. ప్రపంచంలో 172 దేశాల జిడిపి కంటే ట్రంప్ కార్యవర్గంలోని బిలియనీర్ల ఆస్తులే ఎక్కువ. 2016లో ట్రంప్ పదవిలోకి వచ్చిన వేళ ఆయన కార్యవర్గంలోని సభ్యులు ఆస్తుల విలువ కేవలం 6.2 బిలియన్ డాలర్లే. ఇక అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా కుబేరుడు. ఆయనకు రియల్ ఎస్టేట్, హోటల్స్, సోషల్ మీడియా ఇలా పలురకాల వ్యాపారాలు న్నాయి. డిసెంబర్ 10 నాటికి ఆయన సంపద 6.2 బిలియన్ డాలర్లు. తాజాగా బ్లూమ్‌బెర్గ్ సూచీ ప్రకారం మస్క్ సంపద ఒక్క రోజులోనే 8 బిలియన్ డాలర్లు పెరిగి 384 బిలియన్ డాలర్లకు చేరింది. మరో 16 బిలియన్ డాలర్లు పెరిగి 384 బిలియన్ డాలర్లకు చేరింది. మరో 16 బిలియన్ డాలర్లు పెరిగితే అతడు 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన మొట్టమొదటి సంపన్నుడిగా రికార్డు సృష్టించనున్నారు. ఈ ఒక్క సంవత్సరమే మస్క్ సంపద దాదాపు 155 బిలియన్ డాలర్లకు పెరిగింది. వారెన్ స్టీఫెన్స్ ఆస్తుల విలువ 3.4 బిలియన్ డాలర్లు. విద్యాశాఖ మంత్రి లిండామెక్‌మాన్ వరల్డ్ రెజ్లింగ్ ఫెడరేషన్ సహ వ్యవస్థాపకురాలు. నాసా అడ్మినిస్ట్రేటర్‌గా ట్రంప్ ఎంపిక చేసిన జరాడ్ ఇస్సాక్‌మన్ ఓ క్రెడిట్ కార్డ్ ప్రాసెసింగ్ కంపెనీ సిఇఒ. వాణిజ్య మంత్రి హోవర్డ్ లుత్నిక్ బ్రోకరేజ్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ కాంటోర్ ఫిట్జెర్లాండ్ అధిపతి. వివేక్ రామస్వామి సంపద 1 బిలియన్ డాలర్లు. మిడిల్ ఈస్ట్‌కు ప్రత్యేక ప్రతినిధిగా ట్రంప్ నియమించిన స్టీవెన్ విట్‌కాఫ్ రియల్ ఎస్టేట్ దిగ్గజం. అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటీరియర్‌కు నేతృత్వం వహించనున్న డౌగ్ బర్గమ్ ఆస్తి 1 బిలియన్ డాలర్లు.



## గీతాపారాయణంతో గిన్నిస్ రికార్డు

**భోపాల్, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్‌లోని భోపాల్, ఉజ్జయినిలో రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన గీతాపారాయణానికి ప్రపంచ గిన్నిస్ రికార్డు లభించింది. దీనికి లాల్‌ఫెరేడ్ మైదానం వేదిక అయింది. ఈ భగవద్గీత పారాయణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ హాజరయ్యారు. గీతా పారాయణానికి సుమారు ఐదువేల మంది భక్తులు హాజరయి గీతాపఠనం చేయడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో నమోదయింది. 11న గీతాజయంతి సందర్భంగా ఈకార్యక్రమం చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. ఇందులోభాగంగా ముఖ్యమంత్రి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం సాంస్కృతిక మంత్రిత్వ శాఖ గీతా జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంపై హర్షం వ్యక్తంచేసారు. భారత దేశంలో మాత్రమే కాకుండాప్రపంచ వ్యాప్తంగా ప్రజలు గీతాబోధనలు పాటిస్తున్నారని తెలిపారు. వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో గీతాభవన్‌లు నిర్మిస్తామని అన్నారు. ఇకపై రాష్ట్రంలోని గోశాలలను రాష్ట్రప్రభుత్వమే నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాది జరిగే అంతర్జాతీయ గీతా మహోత్సవ్‌లో మధ్యప్రదేశ్‌ను భాగస్వామిగా చేయాలని సిఎం కోరారు.

## గాజాపై ఇజ్రాయెల్ దాడులు

### 26 మంది మృతి



**జెరూసలెం, డిసెంబరు 11:** ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఇజ్రాయెల్ వరుస దాడులు పాలస్తీనా పౌరుల ప్రాణాలను బలి తీసుకుంటున్నాయి. తాజాగా గాజాలో టెల్‌అవీవ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 26 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ మేరకు పాలస్తీనా వైద్య అధికారులు వెల్లడించారు. అర్ధరాత్రి ఇజ్రాయెల్ సరిహద్దులోని బీట్ లాహియాలో దాడులు జరిగాయి. దీంతో ప్రజలు స్థానభ్రంశం అయ్యారు. ఈ క్రమంలో ఆయా ప్రజలు ఆశ్రయం పొందుతున్న ఓ ఇంటిపైనా కూడా దాడి జరగడంతో 19 మంది మరణించారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ఉండటం గమనార్హం. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై దాడి జరిగింది. ఈ దాడిలో ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు కమాల్ అద్వాన్ ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. అయితే ఈ దాడికి సంబంధించి టెల్ అవీల్ ఎలాంటి ప్రకటన చేయలేదు. గత యేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది. దాంతో ఇజ్రాయెల్ ప్రతీకార దాడులు చేస్తోంది. టెల్‌అవీవ్ దాడులతో ఇప్పటివరకు 44 వేల మంది పాలస్తీనియన్లు మృతి చెందినట్లు అక్కడి ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

## కోర్టులోనే మహిళా జడ్జిపై నిందితుడి దాడి

### గరిష్టంగా 65 యేళ్లు జైలు శిక్ష విధించిన కోర్టు

**లాస్‌వెగాస్(అమెరికా), డిసెంబరు 11:** అమెరికాలోని లాస్‌వెగాస్ కోర్టులో ఒక కేసులో వాదనలు వింటున్న మహిళా జడ్జిపై నిందితుడు దాడికి పాల్పడ్డాడు. జనవరిలో ఈసంఘటన చోటుచేసుకోగా తాజాగా ఆ నిందితుడికి కఠిన శిక్ష విధిస్తూ ఈన్యాయస్థానం తీర్పు చెప్పింది. డియోబ్రా రెడెన్ అనే వ్యక్తి ఒక కేసులో అరెస్టు అయ్యాడు. ఆ కేసులో వాదనలు వింటున్న జడ్జి మేరీ కే హోల్డస్‌పై నిందితుడు దాడిచేసారు. తాజాగా ఆ దాడికి సంబంధించిన కేసును న్యాయస్థానం విచారించింది. నిందితుడు డియోబ్రా సైతం నేరాన్ని అంగీకరించాడు. దాడికిముందు ఆతనిపై ఉన్న కేసుల కారణంగా డియోబ్రా మానసిక అనారోగ్యానికి గురయ్యాడని వాదనల సమయంలో అందుకు సంబంధించిన మందులు వేసుకోలేదని ఆతడి తరపున న్యాయవాదులు వాదించారు. దాడి సమయంలో తాను ఎంతో భయభ్రాంతులకు గురయ్యానని జడ్జి హోల్డస్ తెలిపారు. అంతేకాకుండా ఆ సమయంలో




మహిళా న్యాయమూర్తితో సహా కోర్టు సిబ్బందికి గాయాలయ్యాయని ప్రతివాదులు అన్నారు. ఈ క్రమంలోనే నిందితుడు గరిష్టంగా 65 ఏళ్లు జైలులోనే గడపాలని న్యాయస్థానం ఆదేశించింది. ఒక వ్యక్తిపై దాడికి పాల్పడిన కేసులో డియోబ్రా రెడెన్ అరెస్టు అయ్యాడు. ఈ కేసుకు సంబంధించి కౌంటీ డిస్ట్రిక్ట్‌లో జడ్జి మేరీ కే హోల్డస్ వాదనలు వింటున్నారు. ఈ క్రమంలోనే డియోబ్రా ఆమెపై దాడికి పాల్పడ్డాడు.

# రానున్న ఫిబ్రవరికి భక్తులకు అందుబాటులోకి పిఎసి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఉన్న అన్ని గదులు 7వేలు ....రోజుకు వస్తున్న భక్తుల సంఖ్య సరాసరి లక్షమందివరకు....దర్శనం చేసుకొంటున్న భక్తుల



సంఖ్య 70వేలమందివరకు......ప్రస్తుతం ఉన్న వీలుబట్టి సుమారు 30వేలమంది నుండి 40వేలమంది వరకు భక్తులకు వసతి కల్పించే అవకాశం ఉంది.సిఆర్ఒ పరిధిలో 6వేలగదులు, పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలో 670గదులు, ఎంబిసి పరిధిలో 683గదులు ఉన్నాయి. కొండపై పెరుగుతున్న రద్దీకి తగ్గట్లు సామాన్యభక్తులకు వసతి కల్పించడం తిరుమల తిరుపతిదేవస్థానానికి తలనొప్పి వ్యవహారమే. చాలావరకు పాత కాటేజీలను ఆధునీకరించి ఒకటి, రెండు గదులున్న కాటేజీలను దాతల సహకారంతో 12గదులు వరకు పున:నిర్మిస్తున్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో మరో 20వేలమందివరకు భక్తులకు వసతి కల్పించే వీలుకలుగుతుంది. ఇదే సమయంలో తిరుమలలో నూతనంగా యాత్రికుల వసతి సముదాయం-5ను నిర్మిస్తున్న టిటిడి ఈ పనులను జనవరి నెలాఖరులోపు పూర్తిచేసి ఫిబ్రవరిలో ప్రారంభించాలని నిర్ణయించారు. అయితే ఈ యాత్రికుల వసతి సముదాయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే మరో 5వేలమందివరకు భక్తులకు లాకర్లు,పెద్దపెద్ద విశాలమైన హాళ్ళు, అన్నప్రసాదాల హాళ్ళు, మరుగుదొడ్లు ,స్నానపుగదులు అందుబాటులో ఉంటాయి. ఇప్పటికే తిరుమలలో ఉన్న నాలుగు యాత్రికుల వసతి సముదాయాల్లో 15వేలమంది వరకు యాత్రికులకు వసతి కల్పిస్తున్నారు. ఇదీ కూడా సరిపోవడం లేదు. సాధారణరోజుల్లోనే తిరుమలలో లక్షమందివరకు భక్తులు ఉండటం, అధికశాతంమంది భక్తులు వసతి దొరక్క గదులు లేక ఆరుబయట, చెట్లక్రింద, పుట్‌పాత్‌లపై,పార్కుల్లో నిద్రిస్తున్నారు. మరీ చలికాలంలో వర్షం కురిసినా, చలికి యాత్రికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా నూతనంగా భవనాలను నిర్మించేందుకు వీలులేదు. ఇప్పటికే ఈ విషయంపై హైకోర్టు కూడా కీలకంగా ఆదేశించింది. దీంతో యాత్రికులకు పూర్తిస్థాయిలో వసతి కల్పించడం మాటమాత్రం టిటిడికి కష్టమే. ఇప్పుడు తిరుపతిలోనూ చాలావరకు తమిళనాడు, తెలంగాణా, కర్నాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ముంబై ప్రాంత భక్తులు టిటిడి వసతి సముదాయాల్లో, అతిథిగృహాల్లో, ప్రైవేటు లాడ్జీలు, హోటళ్ళపై ఆధారపడుతున్నారు. ప్రత్యేక పర్వదినాలు, విశేషమైన రోజులతోబాటు వేసవిసెలవుల్లో భక్తులు తిరుమలకు చేరుకుంటే గది లేక అవస్థలు పడుతున్నారు. ఇందుకు నూతనంగా ఆర్టీసిబస్టాండుకు కూతవేటు దూరంలో యాత్రికుల వసతి సముదాయం -5నిర్మాణం జరుగుతోంది. 8అంతస్థులతో ఉన్న ఈ భవనంలో నాలుగు అంతస్థులు భక్తులు వేచివుండే అవకాశం కలుగుతుంది. ఈ భవనం పనులు పూర్తిచేయడానికి స్వయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యాచౌదరి పర్యవేక్షిస్తున్నారు. ఇందులో దాదాపు 5వేలమంది వరకు యాత్రికులకు సౌకర్యాలు కలగనున్నాయి.



రైల్వే ఎన్నికల కౌంటింగ్ జరిగే కేంద్రం

# నేడు రైల్వే ఎన్నికల ఫలితాలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 11,ప్రభాతవార్త** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైన అంతిమ ఘట్టం ఎన్నికల కౌంటింగ్,ఫలితాల వెల్లడి ప్రక్రియ. మహిమాన్విత భారతావణి రైల్వే మంత్రిత్వ శాఖలో ఈ నెల 4నుంచి 6వ తేదీ వరకు జరిగిన రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై ప్రతిష్టాత్మక ఎన్నికల-3-2024ఓట్ల లెక్కింపు ప్రక్రియ మరికొద్ది గంటల్లో ప్రారంభకానుంది. ఎంపి,ఎంఎల్ఏల సార్వత్రిక ఎన్నికల కంటే కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్మిక సంఘాలు ఈ ఎన్నికలలో తమ ఉనికిని,అధిక్యతలను నిలుపుకోవడం కోసం ఒకిరికి మించి ఒకరు భారీ స్థాయిలో వ్యయప్రయాసాలతో హోరాహోరీగా పోటీపడ్డాయి. ఇందుకు సంబంధించిన ఓట్లు లెక్కింపు(కౌంటింగ్)కి రైల్వే శాఖ ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ముఖ్యంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో 10ప్రాంతాల్లో కౌంటింగ్ కేంద్రాలను,సిబ్బందిని బందోబస్తును ఏర్పాటు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ దఫా పోలింగ్ భారీస్థాయిలో నమోదు కావడంతో సర్వత్రా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. క్షేత్రస్థాయి,డివిజన్/వర్క్‌షాపు స్థాయిల్లో పోలైన ఓట్లను కలిపి లెక్కించనుండగా జోన్‌లో ఏ కార్మిక సంఘానికి అధికంగా ఓట్లు పోలైన ఓట్ల ఆధిక్యతను బట్టి జయాపజయాలు అనడం కంటే కూడా(ఫస్ట్ ప్లేస్/సెకెండ్ ప్లేస్)అనడం సబబేమో. గతంలో రైల్వేలో జరిగిన ఎన్నికల కంటే ఈ దఫా జరిగిన ఎన్నికల్లో ఓటర్లలో విషయ పరిజ్ఞానం,భావ సారుప్యకత,చైతన్యం బాగా పెరిగింది. ఇందుకు నిదర్శనం ప్రస్తుతం ప్రతి రైల్వే డివిజన్‌లో కూడా ఉన్నత విద్యావంతుల సంఖ్య నిర్మాణాత్మక స్థానంలో ఉండటమే పోలింగ్ భారీగా నమోదు కావడమే ఇందుకు నిదర్శనమని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.

# 14న కలశజ్యోతులు, భవానీ దీక్షల విరమణపై సమీక్ష



భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లపై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 11, ప్రభాత'వార్త' :** ఈనెల 14 వ తేదీన విజయవాడ సత్య నారా యణపురంలోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) వద్ద ప్రారం భమయ్యే కలశజ్యోతుల ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లు ఎటువంటి అసౌకర్యం లేకుండా పూర్తి చేయాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులకు ఆదేశాలిచ్చారు. సత్యనారాయణపురం శివరామకోటి నుండి ప్రారంభమై గాంధీనగర్ మీదుగా దుర్గమ్మవారి ఆలయానికి చేరుకోడానికి రూట్‌మాప్ గురించి ఈఓ బుధవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ దారిపొడవునా ఎటువంటి ట్రాఫిక్ అవరోధాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే లైటింగ్, సౌండ్‌సిస్టం ఏర్పాటు, దారిలో కరెంటుతీగలు తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భక్తులకు తాగునీరు, ప్రసాదాల పంపిణీ, సిసిటివి కెమేరాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ఈనెల 21 నుండి 25 వరకు జరగబోయే భవానీ దీక్షాపరుల మాల విసర్జనకు సంబంధించిన ఏర్పాట్లపై ఈఓ సమీక్ష చేశారు. పెద్దఎత్తున భవానీలు తరలివస్తారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భద్రతాపరమైన చర్యలు, మాలవిరమణకు ఇరుముడి పాయింట్లు, కొబ్బరికాయలు కొట్టే ఏర్పాటు, గిరిప్రదక్షణ ఏర్పాట్లు, తాగునీరు, శానిటేషన్, ప్రసాదం కౌంటర్లు, కేశఖండనశాలల ఏర్పాట్లు, క్లోక్‌రూం, చెప్పులస్టాండ్ల ఏర్పాటు, బ్యారికేడ్లఏర్పాట్లు, అనౌన్స్‌మెంట్, స్నానఘాట్ల వద్ద ఏర్పాట్లు, అత్యవసర వైద్యసేవల ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించిన అనంతరం మాట్లాడుతూ విద్యుత్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ తదితర అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేసి ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. దుర్గమ్మవారి భక్తులు ఎంతో దూరంనుండి మాలధారణ చేసి విరమణకోసం వస్తారని వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ, ఎఇఒలు, ఇంజనీరింగ్ అధికారులతో పాటు అమ్మవారిఆలయంలో పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ప్రచార రథానికి అపూర్వ ఆదరణ భక్తులనుండి లభిస్తోంది. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నేతృత్వంలో శ్రీ దుర్గమ్మవారి ప్రచార రథం పలు గ్రామాలకు చేరుకోగా బుధవారం ఆయా పల్లెలకు చెందిన భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికి భక్తులు రథం వెంబడి నడుస్తూ పలు ప్రదర్శనలు నిర్వహించారు.

# సీమ రైల్వే సీనియర్ డిపిఒ బదలీ

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 11,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలోని దక్షిణ మధ్య రైల్వే పర్సనల్ విభాగం ఉన్నతాధికారులకు స్థానచలనం కల్పిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ డిపిఓగా పనిచేస్తున్న జెఎస్ చౌహాన్‌ను సిపిఓ కార్యాలయంలో వెల్ఫేర్ విభాగం డిప్యూటీ సిపిఓగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం గుంతకల్లు డివిజన్‌లో సీనియర్ స్కేల్ హోదాలో డిపిఓగా పనిచేస్తున్న 2018 ఐఆర్‌పిఎస్ బ్యాచ్‌కు చెందిన క్యాప్రిల్ అరోరాను గుంతకల్లు సీనియర్ డిపిఓగా నియమించారు. గతంలో 1998-99లో ప్రమీల భార్గవ గుంతకల్లు డివిజన్‌లో పనిచేసిన తొలి మహిళా సీనియర్ డిపిఓ కాగా ప్రస్తుతం క్యాప్రిల్ అరోరా రెండో మహిళా సీనియర్ డిపిఓగా నియమితులయ్యారు.



కలెక్టర్ల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్, పక్కన మంత్రులు నారా లోకేష్,అచ్చెన్నాయుడు

# ఎపికి మంత్రి లోకేష్ బ్రాండ్ అంబాసిడర్

## - రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

విజయవాడ,డిసెంబరు 10,ప్రభాతవార్తప్రతినిధి: భూకబ్జాదారుల బడతం పట్టేందుకు నూతన విధానంలో చట్టాన్ని తీసుకుని వచ్చినట్లు రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. జిల్లా కలెక్టర్లు సమావేశంలో మంత్రి అనగాని ప్రారంభంలోనే మాట్లాడుతూ మంత్రులు, డీజీపీ, కలెక్టర్లు, శాఖాధిపతులు, ఇతర సిబ్బంది అందరికీ స్వాగతమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, ఆలోచనలను చర్చించుకోవడానికే ఈ సమావేశం.. సీఎం చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా విజన్ ఆంధ్రా 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. పేదవాడికి మెరుగైన జీవనం కల్పించాలని తపన పడే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఆంధ్రాకు మంత్రి నారా లోకేష్ ఒక బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.ఈ రాష్ట్రానికి వారసత్వంగా అప్పులు, భూకబ్జాలు, డ్రగ్స్ మాఫియా వచ్చాయి. కాని అందరికీ వారసత్వంగా వచ్చే భూమిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అలాంటి భూమి కబ్జాకు గురి అయ్యిందంటే ఆ బాధ వర్ణనాతీతం. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఎన్నో భూకబ్జాలు జరిగాయి.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూఅక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టించేలా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేశాం.. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దుపై అసెంబ్లీలో ఆమోదం లభించింది.. త్వరలోనే చట్టం కాబోతోంది.. ల్యాండ్ గ్రాబింగ్ కు పాల్పడితే పదేళ్ల జైలు శిక్ష వంటి కఠిన నిర్ణయాలు తీసుకోబోతున్నాం.. రాబోయే రోజుల్లో పేదవాడికి తన భూమిపై హక్కులు కల్పించేలా చేస్తాం.గత ప్రభుత్వంలో 9.26 లక్షల ఎకరాలు ఫ్రీ హోల్డ్ పేరుతో చేశారు.. అందులో 4.21 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయి అంటే 45 శాతం భూములు కబ్జా చేశారని తేలింది. వీరందరికీ నూతన చట్టంతో గుణపాఠం చెప్పబోతున్నాం. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాల పేరుతో మరో స్కాం చేశారు.. ప్లాట్లను తీసుకున్నవారు అమ్ముకోవచ్చని చెప్పారు. అలా చేసిన వారందరిపై చర్యలు తీసుకుంటాం. 45 వేల ఎకరాలను వారి అనుయాయులకే అసైన్డ్ చేశారు.. గ్రీవెన్స్ లో రెవెన్యూ శాఖలోనే అత్యధిక ఫిర్యాదులు వచ్చాయి. భూ సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నాం. వస్తున్న ఫిర్యాదులపై అక్కడికక్కడే పరిష్కరించే చర్యలు చేపడుతున్నాం. అక్రమాలకు పాల్పడిన అధికారులపైనా చర్యలు తీసుకుంటాం. ఇప్పటివరకు 31,324 గ్రీవెన్స్ వస్తే వాటిలో 400 సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాం. మిగతా వాటిని వెంటనే ఎందుకు పరిష్కరించలేకపోయామనే దానిపై పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది.రీసర్వేపై ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించాల్సిన అవసరం ఉంది. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లు, భూహక్కు పత్రాలపై కూడా వాళ్ల బొమ్మలు వేయించుకున్నారు.. ఇప్పుడు రూ.12 కోట్లు వెచ్చించి వాటిని తొలగిస్తున్నాం. గ్రీవెన్స్ లో వస్తున్న ఫిర్యాదులను పరిష్కరించాకే రాజముద్ర, క్యూఆర్ కోడ్, ల్యాండ్ మ్యాప్ తో కూడిన భూహక్కు పత్రాలు అందిస్తాం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచేది కలెక్టర్లు. రాష్ట్రాభివృద్ధిలో ఐఏఎస్ ఆఫీసర్లకు ఇదొక మంచి అవకాశం.. రాబోయే రోజుల్లో ఎలాంటి భూసమస్యలు లేకుండా చేద్దాం. సమస్యలకు పరిష్కారం చూపించేలా చర్చిద్దాం.

# ఏడు గంగమ్మల జాతరలో వేయికళ్ల దుత్తలతో మొక్కులు తీర్చుకున్న భక్తులు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తిలో వేడుకగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరను ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకంగా వ్యవహరించింది. ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఆలయ ఇఓ టి.బాపిరెడ్డి చక్కటి ఏర్పాట్లు నిర్వహించారు.కొత్త కమిటిలు చక్కగా ఏర్పాట్లు చేసారు. మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత ముత్యాలమ్మగుడి నుంచి బయలుదేరిన ఏడు గంగమ్మలు స్థావరాలకు బుధవారం ఉదయం 8గంటలకు ముందే చేరాయి.గతంలో స్థావరాలు చేరే సమయానికి ఉదయం 9గంటలయ్యేది. ఈ సారి సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. భక్తి శ్రద్దలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. డివైయస్‌పి నరసింహామూర్తి, సిఐ డి.గోపిల సారథ్యంలో పోలీసులు చక్కగా బందోబస్తు నిర్వహించారు. అయితే ట్రాఫిక్‌కు, జనాలకు ఇబ్బంది లేకుండా కట్టడి విధించారు. మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత స్థానిక ఆచార వ్యవహారాల మేరకు ఏడుగంగమ్మలు నిల్చు ఆలయం వద్ద పసుపు ముద్దలతో అమ్మవారి రూపాలను అలంకరించారు. అభిషేకం జరిపించారు. తరువాత ఏ గంగమ్మ కమిటి నిర్వాహకులో వారు పసుపు ముద్దలను నెత్తిన పెట్టుకొని స్థావరాలకు ఏకాంతంగా భక్తుల సందడి లేకుండా చేర్చుకున్నారు. అక్కడ వేసిన పందిళ్ళలో అమ్మవారి పసుపుముద్దలను ప్రతిష్టించి దీపాలు వెలిగించారు. పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏగుగంగమ్మల ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. కుంభంచుట్టు గుమ్మడికాయల్ని ఏర్పాటుచేశారు. వాటిని ఒకే వేటులో నరికి బలిదానం చేశారు. అనంతరం అఖండహం తులిచ్చారు. ఈసందర్భంగా కుమ్మరులు చెందిన వారు బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేశారు. ఈసందర్భంగా ఇక్కడ జాతర ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? అనే అంశాలకు సంబందించి వివరించారు.తర్వాత భక్తిశ్రద్దలతో తయారుచేసిన పసుపుముద్దల చొప్పున ఇచ్చారు. వాటిని ఆయా గంగమ్మల కమిటీ నిర్వాహకులు తీసుకుని భద్రపరచారు. అమ్మవారికి ఎదురుగా అఖండదీపాన్ని వెలిగించారు. కాగా దేవస్థానం సమర్పించిన సారెను ఆలయం నుంచి అందించారు. అనంతరం వేకవజాము నాలుగుగంటల సమయంలో మేళతాళాలు, మంగళవాయిద్యాలు పంబజోళ్లమోత, తప్పెట్లతో గంగమ్మలను(పసుపు ముద్దలను). ముత్యాలమ్మగుడివీధిలో గంగమ్మలు బయలుదేరే సమయంలో మొదట ప్రతి అమ్మవారి విగ్రహం వద్ద గుమ్మడికాయలు, టెంకాయలు కొట్టి అఖండ కర్పూరహారతులిచ్చారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరలో ఏడు



స్థావరాల్లో అమ్మవార్లకు వివిధ రూపాల్లో అలంకరిస్తున్నారు. పెండ్లి మండపం పొన్నాలమ్మకు పుష్పప్రభ సింహావానంపై అమ్మవారికి శ్రీమహాకాళీ అలంకరణ. బేరివారి మండపం అమ్మవారిని ముత్యాలమ్మగా పిలుస్తారు.చంద్రప్రభ లో మయూర వాహనంను రూపొందిస్తున్నారు. భవాని అలంకారం చేస్తున్నారు. జయరామారావు వీధిలో అమ్మవారిని కావమ్మగా తీర్చి దిద్దుతున్నారు.సూర్యప్రభలో చిలుక వాహనంపై ప్రతిష్టించారు. మహాసింహవాహనంపై మాధవేశ్వరి దేవి అలంకారం. సన్నిధివీధి గంగమ్మను గోపురంలో ప్రతిష్టిస్తున్నారు.

# జనవరి తరువాత ద్వారపాలకుల తలుపులకు బంగారుమలాం!

## - బాలాజీరిజర్వాయర్‌పై 28న బోర్డు సమావేశంలో సమీక్షించే అవకాశం

## - సామాన్యభక్తులకు క్యూలైన్ల కుదింపుపై చర్చ



### వైకుంఠద్వార దర్శనాలపై నిర్ణయం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార ్తప్రతినిధి:** నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ద్వారపాలకులు జయవిజయులు కొలువైన తలుపులు బంగారుతాపడం చేయాలని తీసుకున్న నిర్ణయంపై జనవరి తరువాత ప్రస్తుత టిటిడి దర్మకర్తలమండలి ఆలోచన చేసే అవకాశం కనిపిస్తోంది. దీనికి సంబంధించి ఈనెల 28వతేదీ శనివారం బిఆర్‌నాయుడు ఛైర్మన్ నేతృత్వంలో జరగనున్న రెండవసారి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా అజెండా రూపొందిస్తున్నారు.

ఇప్పటికే గతనెల 18వతేదీ తొలిసారిగా నూతన ధర్మకర్తలమండలి సమావేశమైన విషయం విదితమే.

అనేకసంచలన అంశాలు ఆమోదించారు. ప్రస్తుతం 28వతేదీ జరగనున్న రెండవ ధర్మకర్తలమండలి సమావేశంలో ఆలయంలో జయవిజయుల తలుపులకు బంగారు తాపడం పనులు, తిరుమలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారంపై, జనవరి 10వతేదీ నుండి వైకుంఠ ఏకాదశి, 11న ద్వాదశి పర్వదినాలతోబాటు మరో 8రోజులు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన దర్శన టిక్కెట్లు జారీకి సంబంధించిన అంశాలపై చర్చించనున్నారు. ఇంకా టిటిడి ఆస్పత్రుల్లో, ప్రధాన వైద్యశాలల్లో అవసరమైన మందులు కొనుగోళ్ళు, వైద్యుల భర్తీ , తిరుమలలో అనధికార హాకర్లు, దుకాణాల తొలగింపు తదితర అంశాలకు సంబంధించి కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.

శ్రీవారి ఆలయంలో బంగారువాకిలిలో జయవిజయులు కొలువై ఉన్నారు. బంగారుతాపడం పనులు చేపట్టేందుకు గత ధర్మకర్తలమండలి 1.69కోట్ల రూపాయలు వ్యయం కూడా మంజురుచేసింది.

అయితే ఈ పనులు ఇంతవరకు ఆచరణకు రాలేదు.

తిరుమలేశుని ఆలయంలోపల మహద్వారం వాకిలి, గోపురం, ఆనందనిలయం బంగారుమయం వంటి బంగారుతాపడం పనులు చేపట్టాలని గతంలో అనేక పాలకమండళ్ళు నిర్ణయించినా ఆ దిశగా ఇప్పటివరకు పనులు మొదలుకాలేదు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు అన్ని రకాల దర్శనాలలో మహాలఘు విధానం జయవిజయుల వరకే అనుమతిస్తున్నారు. భక్తులు తదేకంగా గోవిందా.

..గోవింద నామాలతో కులశేఖరపడికి సమీపంలో కొలువైన దివ్యమంగళరూపాన్ని వీక్షించి తమ జీవితం ధన్యంచేసుకుంటున్నారు. వీరంతా కూడా జయవిజయుల వరకే అనుమతించబడుతున్నారు. ఇక్కడ తలుపులు కూడా కొంత బంగారుపూత తగ్గిందనేది భక్తుల సమాచారం. ఈ నేపధ్యంలో ఈ తలుపులు బంగారుతాపడం చేపట్టే అంశంపై బోర్డు సమావేశంలో పున:సమీక్షచేస్తారనేది తెలుస్తోంది.

ఇంకా తిరుపతిలోని శ్రవణం పాఠశాల భవనాలు మరమ్మతులు, ఆధునిక వసతులు కల్పనకు కూడా చర్చించనున్నారు. తిరుమలకు శాశ్వత నీటిసమస్య పరిష్కారానికి గత తెలుగుదేశం ప్రభుత్వంలోని 2014లో అప్పటి ధర్మకర్తలమండలి ఛైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాలాజీరిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. కొంతవరకు పనులు మొదలుపెట్టారు.

2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్దం చేయాలని అప్పటి ప్రభుత్వం టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు పూర్తిగా ఆగిపోయాయి.

మరీ ఈ విషయంపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

సామాన్యభక్తులకు తక్కువ సమయంలో స్వామివారి దర్శనం చేయించడం, క్యూలైన్లు కుదింపు

తదితర సౌకర్యాలు మెరుగుపరచడం వంటివాటికి ప్రాధాన్యతనిచ్చే దిశగా ఛైర్మన్ బిఆర్ నాయుడు ఆలోచనతో పాలకమండలి సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నారు.

# పంట ఉత్పత్తిని పెంచడంపై కలెక్టర్లు దృష్టి సారించాలి

## - వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్

**సచివాలయం,డిసెంబర్ 11,ప్రభాతవార్త :** పంట ఉతా ్పదకత,ఉత్పత్తిని మెరుగుపరచడంపై దృష్టి పెట్టడంతో 15శాతం వృద్ధిరేటు సాధించడం జరిగింది.ఏపిసిఎన్ఎఫ్,ఐఐఎస్ఎస్,ఐసిఏఆర్,భోపాల్ ద్వారా విశ్లేషణ కోసం నవంబర్ 4వ తేదిన అలా ్ఫ ఎంఐఆర్ స్పెక్ట్రో ఫోటోమీటర్ కెవికే,ఎల్ఏఎం వద్ద ప్రారంభించబడింది. పిఎంఎఫ్‌బివై కింద కేంద్రప్రభుత్వం అందించే భీమాపై రైతులకు అవగాహన..పిఎంఎఫ్‌బివై కింద 2024-25బడ్జెట్‌లో రూ.1,023కోట్లు కేటాయించడం జరిగింది.పురుగుమందులు మరియు బయో ఇనాక్యులేట్‌లను పిచికారీ చేయడానికి డ్రోన్‌ల విస్తృత వినియోగం, గుంటూరు, కర్నూలు,రాజమండ్రి, వైజాగ్, అమలాపురంలో ప్రాంతీయస్థాయి సమావేశాలు నిర్వహించగా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు. వ్యవసాయరంగంలో అగ్రి డీప్ టెక్నాలజీ వినియోగం,కౌలు రైతులకు మరింత మంచి చేకూర్చేలా, అందరి సలహాలు, సూచనలు స్వీకరించి నూతన కౌలు రైతు చట్టం అమలు. -పొలం పిలుసో ్తంది కార్యక్రమం ద్వారా 28,754గ్రామాల్లో పర్యటించి 9.44లక్షల మంది రైతులతో ఇంటరాక్ట్ అవడం జరిగింది. -రెండు విడతల్లో 1.85లక్షలమంది రైతులకు రూ.284.56కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ కింద విడుదల చేయడం జరిగింది.

-5072కి ్వంటాళ్ళ విత్తనాలను 1.97లక్షల మందికి 80శాతం సబ్సిడీతో అందించడం జరిగింది. -9.10లక్షల సిసిఆర్సి కార్డులు మంజూరు చేయడం ద్వారా 2024-25సంవత్సరానికి గాను కౌలు రైతులు రూ.2848.77కోట్లు పొందేందుకు అర్హులయ్యారు.

## పర్లకొండలో విషాదం

# యువకుడి దారుణ హత్య

**కలువాయి (నెల్లూరు), డిసెంబర్ 11, ప్రభావార్త :** రోజు వారి లాగానే వ్యవసాయ పనులు నిమిత్తం తోట వద్దకు వెళుతుండగా తోట మార్గ మధ్యంలో కాపుకాసి కత్తులతో వేటాడి,వేటాడి గోరాతి ఘోరంగా హత్య చేసిన సంఘటన కలువాయి మండలంలోని పర్లకొండ గ్రామంలో చోటు చేసుకుంది. కలువాయి మండల ప్రజానీకం భయబ్రాంతులకు గురై ఉలిక్కిపడ్డారు. పర్లకొండ గ్రామానికి చెందిన కొల్లూరు మోహన్‌రావు,భాగ్యమ్మ రెండో సంతానమైన కొల్లూరు గోపి (26) బుధవారం ఉదయం ఏడు గంటల సమయంలో ఎరువులు చల్లేందుకు తోట వద్దకు వెళ్లాడు. ఈనేపద్యంలో ఎంత సేపటికి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు సమాచారం తెలుసుకోగా తోట సమీపంలో దారుణ హత్యకు గురైన గోపిని చూసి జరిగిన సంఘటనపై పోలీసులకు సమాచారం అందించారు. కలువాయి ఎస్ఐ సుమన్ హుటాహుటీన సంఘటనా స్థలాన్ని చేరుకున్నారు.అలాగే రాపూరు సిఐ, ఆత్మకూరు డిఎస్‌పి విజయ్‌కృష్ణ, వేణుగోపాలు సమాచారం అదుకొని సంఘటన జరిగిన స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టరం నిమిత్తం రాపూరుకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటన పల్లకొండ పల్లెటూరులో జరగడంతో అందరు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. గోపి తరచు త్రైత సిద్దాంత భగవద్గీత ప్రచార కార్యక్రమాలతో పాటు, పుత్తూరు కట్టుకు సంబందించి కార్యక్రమంలో కూడా ఉంటుంటాడు.

## అదానీతో విద్యుత్ ఒప్పందాలపై హైకోర్టులో పిల్, విచారణ

**విజయవాడ డిసెంబర్ 11 ప్రభాతవార్త ప్రతినిధి:** అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలకు సంబంధించి దాఖలైన పిల్‌పై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను ఉన్నత న్యాయస్తానం సంక్రాంతి సెలవుల తర్వాతకు వాయిదా వేసింది.

విద్యుత్ ఒప్పందం వల్ల రాష్ట్ర ఆదాయానికి నష్టమని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు.

అదానీ సెకీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై విచారణ చేయాలని గతంలో పిల్ దాఖలైంది. దీన్ని మంత్రి పయ్యావుల కేశవ్ సీపీఐ నేత రామకృష్ణ దాఖలు చేశారు.



బుధవారం సచివాలయంలో వరంగల్ నగరాభివృద్ధిపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి పొంగులేటి

# వరంగల్ నగరాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

## ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టి గడువులోపు పూర్తి చేయాలి

### వరంగల్ నగరాభివృద్ధిపై సమీక్షలో రెవెన్యూ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త :** వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ప్రాధాన్యతా క్రమంలో యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం తెలంగాణ సచివాలయంలోని తన కార్యాలయంలో జిల్లా మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీ క్షలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఓఆర్ఆర్, భద్రకాళి చెరువు, విమా నాశ్రయం తదితర అంశాలపై చర్చించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలనీ, ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణా నికి అవసరమైన యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్ధీకరణ పనులు వేగవం తంగా చేపట్టాలనీ, ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి దానకిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద, పి.ప్రావీణ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 70 రోజుల్లో 50శాతం లక్ష్యం పూర్తి

## సత్ఫలితాలిస్తున్న సివరేజ్ స్పెషల్ డ్రైవ్

### 70 రోజుల్లో 1062 కిలోమీటర్ల సివరేజ్ పూర్తి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నిరంతర పకడ్బందీ పర్యవేక్షణతో 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎండి అశోక్ రెడ్డి తెలిపారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో బుధవారం ఆయన సమావేశమై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సివరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటి హైదరాబాద్ లక్ష్యంగా 90 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం ప్రారంభించి నేటికి 70 రోజులు పూర్తయిందన్నారు. ఈ 90 రోజుల్లో 3600 కిలోమీటర్ల సివరేజ్ పైపు లైన్, 3 లక్షల మ్యాన్ హోళ్లలో డీసిల్టింగ్ చేయడంతో పాటు సివరేజ్‌పై రోజూ వచ్చే ఫిర్యాదుల్ని 30శాతం తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని 50శాతం చేరుకున్నట్లు తెలిపారు. బుధవారం నాటికి 12673 ప్రాంతాల్లో 1602 కిలోమీటర్ల మేర సివరేజ్ పైపు లైన్, 1.22 లక్షల మ్యాన్ హోళ్లలో పూడికతీత పనులు చేసినట్లు చెప్పారు. ఈ 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో జలమండలికి రోజువారీగా వచ్చే ఫిర్యాదుల్ని పరిష్కరించడంతో పాటు ఒక్కో టీమ్ 100 నుంచి 200 మీటర్ల మేర పైపులైన్, 20 నుంచి 25 మ్యాన్ హోళ్లను శుభ్రం చేస్తున్నట్లు ఎండి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అదనంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఎండి తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో రోజూవారీగా ఉపయోగించే 220 ఎయిర్ టెక్ మిషన్లు, 146 సిల్ట్ తరలింపు వాహనాలు, సివరేజ్ సిబ్బందినే ఇందులోనూ వాడుకునేలా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ఇది సత్ఫలితాన్నిస్తే భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్ 2 స్వామి, డైరెక్టర్ ఆపరేషన్స్ 2 అమరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ హామీలు ఏమయ్యాయి?

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఏమయ్యాయని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 9తో కాంగ్రెస్ ప్రజాపాలన సంబరాలు, విజయోత్సవాల అలజడి పూర్తయిందని, ఆ తర్వాత ఒక్కరోజు అసెంబ్లీ సమావేశాలతో ముఖ్యమంత్రి, మంత్రులు, ఆ పార్టీ నాయకులు రెస్ట్ తీసుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం బాకీపడ్డ పైసలపై స్పష్టతనివ్వలేదన్నారు. ఎన్నికలకు ముందు 100 రోజుల టార్గెట్ పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో తయారు చేసుకుందన్నారు. హామీల అమలును విస్మరించి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది. దీనిపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందన్నారు. కాంగ్రెస్ 6 అబద్ధాలు, 66 మోసాలు ప్రజలకు తెలిపేలా, ప్రజల పక్షాన బిజెపి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విజయోత్సవాలకు ఎంత ఖర్చు చేశారనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేయడం లేదని, కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాలకు చేసిన ఖర్చు వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలను జాగ్రత్తగా సేకరించాలి

### రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**నల్గొండ, డిసెంబరు11 ప్రతినిధి ప్రభాతవార్త :** హైదరాబాద్ నుండి బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి, సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ, సంక్షేమ హాస్టల్లలో పెంచిన డైట్ చార్జీల ప్రారంభం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడి యో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు , ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలను విజయవంతంగా నిర్వహించినందుకు గాను ఆయన జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికార యంత్రంగాలను అభినందించారు. ప్రజా పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరా లన్నింటిని ఈ నెలాఖరు లోగా పకడ్బందీగా సేకరించాలని , ఇందిరమ్మ ఇండ్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల దరఖాస్తులు రాగా, యాప్ ద్వారా 80లక్షల దరఖాస్తులకు సంబంధించి సంపూర్ణ వివరాలు ఈ నెలాఖరు లోపు సేకరించాలని, ప్రతి 500 ఇండ్ల దరఖాస్తుల సర్వే కోసం ఒక సర్వేయర్ ను ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. ఈనెల 15 ,16 తేదీలలో నిర్వహించనున్న గ్రూప్ 2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్ చార్జీలపై మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థులకు అందించే డైట్ చార్జీలను 40 శాతం పెంచిందని, డిసెంబర్ 14న జిల్లాలలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవి లో 40 డైట్ చార్జీల పెంపు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ లను భాగస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, అడిషనల్ ఎస్పి రాములు నాయక్, గృహ నిర్మాణం పీడీ రాజ్ కుమార్ ,జిల్లా అధి కారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.



బుధవారం ముత్యాలమ్మను దర్శించుకున్న పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్

# ఆందోళనతోనే అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ: ఎంపి ఈటల

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 10 ప్రభాతవార్త:** హిందు ధర్మానికి వ్యతిరేకంగా కొంతమంది దుర్మార్గులు హిందు ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయం మీద దాడిచేసిందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు దుర్మార్గులు అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన తరువాత స్థానికులు వాళ్లను పట్టుకొని పోలీసులకు అప్పగిస్తే చాలా రోజుల పాటు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించారన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఆందోళనలతో ప్రభుత్వం దిగి వచ్చి ఆలయ నిర్మాణం, అమ్మవారి విగ్రహ ప్రతిష్టకు ముందుకు వచ్చిందని చెప్పారు. ప్రజల విశ్వాసాలతో ప్రభుత్వం చెలగాటమాడొద్దని, పోలీసులు ఉన్నారని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఈటల రాజేందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బుధవారం వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పరిగి తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్సును వీక్షిస్తున్న గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్, కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల అప్లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి ముఖ్య కార్యదర్శి శాం తకుమారి, ప్రభుత్వ సలహాదారు వేమ నరేందర్ రెడ్డి లతో కలిసి ప్రజాపాలన లో వచ్చిన ఇండ్ల దరఖాస్తుల యాప్ అప్లోడ్ ప్రక్రియ, వసతి గృహాల్లోని వసతులు, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ, వసతి గృహాల్లో డైట్ చార్జీల పెంపు అమలుపై జిల్లా కలెక్టర్లు, హౌసింగ్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజాపాలనలో ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్హులైన వారి వివరాలను అప్లోడ్ చేయాలని ఆయన సూచించారు. గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సంబందిత అధికారులకు సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం డైట్ చార్జీల పెంచినందున డిసెంబర్ 14 న అన్ని కేంద్రాల్లో కొత్త మెనుతో భోజనాన్ని ప్రారంభించాలని మంత్రి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పరిగి తహసిల్దార్ కార్యాలయం నుండి గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ కలెక్టరేట్ నుండి జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# 19 నుంచి హైదరాబాద్ బుక్‌ఫెయిర్

**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 11 ప్రభాత వార్త:** ప్రతి యేడాది వలే ఈ ఏడాది కూడా' 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్'ను ఈ నెల 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకు ఇందిరాపార్కు ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని హైదరాబాద్ బుక్‌ఫెయిర్ సొసైటి తెలిపింది. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు డా.షేక్ యాకూబ్, ఆర్.శ్రీనివాస్, కోశాధికారి పి.నారాయణరెడ్డి, వైస్-ప్రెసిడెంట్ కె.బాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ బుక్‌ఫెయిర్ ప్రాంగణానికి దాశరథి కృష్ణమాచార్యగా నామకరణ చేయడం జరిగిందని, సభా కార్యక్రమాల వేదికకు బోయి విజయభారతి, పుస్తకాల ఆవిష్కరణ వేదికకు తోపుడు బండి సాధిక్‌గా పేర్లు ఖారారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ బుక్‌ఫెయిర్‌ను ప్రారంభించాలని కోరుతూ ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించామన్నారు. ఈ బుక్‌ఫెయిర్‌లో రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి 210కి పైగా ప్రచురణకర్తలు, పంపిణిదారులు తమ పుస్తకాలను 320కిపైగా స్టాల్స్‌లో ప్రదర్శిస్తారని, తమ సొంత రచనలు, ప్రచురణలను పాఠకులకు పరిచయం చేయడానికి ప్రత్యేకంగా రైటర్ స్టాల్స్ కేటాయించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఈ బుక్‌ఫెయిర్ కొనసాగుతుందన్నారు.

## హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి మూలస్తంభం

# వినూత్నమైన డెవలపర్ల సంస్థగా క్రెడాయ్ రజతోత్సవం

### క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి.రాజశేఖర్ రెడ్డి




**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నగర రియల్ ఎస్టేట్ రంగాన్ని ఒక వ్యవస్థీకృత, నీతివంతమైన, నగర స్వరూపాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్న వినూత్నమైన డెవలపర్‌ల సంస్థగా మారుస్తూ రజతోత్సవాన్ని జరుపుకుంటున్న క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి అన్నారు. నగరం యొక్క రియల్ ఎస్టేట్ అభివృద్ధికి మూలస్తంభంగా నిలుస్తున్న క్రెడాయ్ హైదరాబాద్, నైతిక, వృత్తిపరమైన మరియు ఆవిష్కరణ ఆధారిత పరిశ్రమగా ఈ రంగాన్ని పునర్నిర్మిస్తూ 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టటాన్ని పురస్కరించుకుని తమ రజతోత్సవాన్ని జరుపుకుంటుందన్నారు. 1997లో ప్రారంభమైనప్పటి నుంచి 28 మంది సభ్యులతో కూడిన బిల్డర్స్ ఫోరమ్ నుండి 330పైగా సభ్యులతో నిలవటం వరకు క్రెడాయ్ హైదరాబాద్, నగరం యొక్క అభివృద్ధిలో సానుకూల మార్పును తీసుకురావడం, నమ్మకాన్ని పెంపొందించడం మరియు నిర్మాణ పద్ధతులను పెంచడంలో ముందంజలో ఉందన్నారు. ఈ మైలురాయి సందర్భంగా, హైదరాబాద్‌ను రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కేంద్రంగా మార్చిన తమ దార్శనిక నాయకత్వం, తిరుగులేని నిబద్ధత ను చాటిన సంస్థ వ్యవస్థాపక సభ్యులను సత్కరించిందన్నారు. జిఓ86 వంటి కార్యాచరణలతో సహా భవిష్యత్ ఆలోచనా విధానాలను ముందుకు తీసుకువెళ్ళటానికి క్రెడాయ్ హైదరాబాద్ స్థిరంగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తోందన్నారు. ఆమోద ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం, వ్యాపారాన్ని సులభతరం చేయడం మరియు ఈ రంగం అంతటా పారదర్శకతను నిర్ధారించడం వంటి వినూత్న చర్యలను కూడా ప్రవేశపెట్టింది. క్రెడాయ్ హైదరాబాద్ ప్రెసిడెంట్ వి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, "మేము క్రెడాయ్ హైదరాబాద్ 25వ వార్షికోత్సవాన్ని వేడుక జరుపుకుంటున్న సందర్భంగా, కస్టమర్‌లతో న్యాయమైన రీతిలో మరియు పారదర్శకంగా వ్యవహరించేలా డెవలపర్‌లను ప్రేరేపించి, రియల్ ఎస్టేట్ రంగానికి ఖ్యాతిని తెచ్చిపెట్టిన మా వ్యవస్థాపక సభ్యులు, గత నాయకుల స్ఫూర్తిదాయకమైన, దృఢమైన సహకారాన్ని తాము గుర్తించడం సముచితం. డెవలపర్‌లను కొత్త సాంకేతికతలను అవలంబించేలా ప్రోత్సహించడంలో, నిర్మాణ కార్యకలాపాల్లో సామర్థ్యాలను పెంచడంలో వారి చురుకైన పని డెవలపర్‌లు నగరంలో అభివృద్ధిని కొనసాగించడానికి, పెంచడానికి వీలు కల్పించింది. కస్టమర్‌లు మరియు డెవలపర్‌ల ప్రయోజనాలను పరిరక్షించే రీతిలో భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ విధానాన్ని అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి క్రెడాయ్ హైదరాబాద్ పనిచేసిందన్నారు. ఆమోద ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించేలా ప్రచారం చేయటంతో పాటుగా నగరం యొక్క వృద్ధికి తోడ్పడే అనేక ఇతర కార్యక్రమాలను సమర్థించడం ద్వారా నగర అభివృద్ధి లో కీలక పాత్ర పోషించింది" అని అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్, ప్రెసిడెంట్ ఎలెక్ట్, ఎన్ జైదీప్ రెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాల వేడుక క్రెడాయ్ హైదరాబాద్ యొక్క విజయాలను గుర్తించడమే కాదు, శ్రేష్ఠత మరియు ఆవిష్కరణల పట్ల దాని సభ్యుల నిబద్ధతకు నిదర్శనం అన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ బి. జగన్నాథరావు మాట్లాడుతూ గత 25 ఏళ్లలో మేము మరింత విశ్వసనీయమైన, పారదర్శకమైన రియల్ఎస్టేట్ రంగాన్ని నిర్ధారించడానికి కృషి చేయటం మాత్రమే కాదు, ప్రాపర్టీని కొనుగోలు చేసేటప్పుడు అవసరమైన ముఖ్యమైన పరిశీలనలపై కస్టమర్‌లకు అవగాహన కూడా కల్పిస్తున్నామన్నారు. క్రెడాయ్ హైదరాబాద్ తన తదుపరి దశలో అడుగుపెడుతున్నప్పుడు, నమ్మకాన్ని పెంపొందించడం, విలువను అందించడం మరియు రియల్ ఎస్టేట్ రంగాన్ని భారతదేశ వృద్ధి కథనానికి చోదక శక్తిగా మార్చే వారసత్వాన్ని కొనసాగించడం అనే మా లక్ష్యంగా స్థిరంగా ఉంది" అని అన్నారు.

# బిగ్‌సి వార్షికోత్సవం సందర్భంగా కొనుగోళ్లపై ఆకర్షణీయ ఆఫర్లు

**హైదరాబాద్, డిసెంబరు 11,ప్రభాతవార్త:** బిగ్‌సి 22వ వార్షికోత్సవం సందర్భంగా స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్ళపై ఆకర్షణీయమైన ఆఫర్లు బహుమతులు ప్రకటించామని వ్యవస్థాపక సిఎండి బాలుచౌదరి తెలిపారు. ప్రతి స్మార్ట్‌ఫోన్ కొనుగోలుపై స్మార్ట్‌వాచ్ రూ.5999, ఇయర్ బడ్ రూ.1799 విలువగలవి రూ.22 విక్రయిస్తామని తెలిపారు.పదిశాతం ఇన్‌స్టాంట్‌క్యాష్ బ్యాక్, జిరోడౌన్‌పేమెంట్,నోకాస్ట్ ఇఎంఐ పద్ధతిలో కూడా మోబైల్ విక్రయాలు ఉంటాయని వాటికి కూడా ఆకర్షణీయమైన ఆఫర్లు, బహుమతులు పొందవచ్చని ఆయన తెలిపారు.వివో,ఒప్పో,ఎంఐ,రిలీమ్ వన్‌ప్లస్ మోబైల్ ఫోన్‌లు ఇన్‌స్టాంట్ క్యాష్ బ్యాక్‌తో పొందే అవకాశం ఉందని తెలిపారు. సామ్‌సంగ్‌ఫోన్ మోబైల్‌పై ఇన్‌స్టాంట్ క్యాష్‌బ్యాక్ 20,000 ఉంటుందని తెలిపారు. ఐఫోన్ మోబైల్‌కు రూ.7000, బ్రాండెడ్ ఆక్ససరీస్‌పై 51శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. స్మార్ట్ టీవి, లాప్‌టాప్, ఎసి,ఐపాడ్ ఎలాంటి ఇంరెస్ట్ లేకుండా ఇస్తామని తెలిపారు.




# ఆర్థిక ఇబ్బందులతో ఓ కుటుంబం ఆత్మహత్య

### ముగ్గురు మృతి, మరొకరికి చికిత్స అందిస్తున్న వైద్యులు

**వరంగల్ క్రైం ప్రభాతవార్త :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం కాసిపేట గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా ఎంజీఎం వైద్యులు అత్యవసర విభాగంలో కాకుండా జనరల్ మెడికల్ వార్డులో చికిత్స అందించడంతోనే ముగ్గురు మృతి చెందారని వార్త ప్రచారం మాధ్యమాలలో చక్కర్లు కొడుతున్నాయి. వీరు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో కుటుంబం మొత్తం ఆత్మహత్య కు పాల్పడినట్లు తెలుస్తోంది. మృతి చెందిన వారిలో సముద్రాల మెండయ్యా (60) సముద్రాల శ్రీదేవి( 50) కూతురు చైతన్య (30) గా గుర్తించారు. ఈ సందర్భంగా ప్రాణాపాయ స్థితిలో రోగులకు తిలీది వార్డులో చికిత్స అందించాల్సిన వీరికి జనరల్ వార్డుకు తరలించడంతో ముగ్గురు మృతి చెందినట్లు బంధువులు ఆరోపిస్తున్నారు.

ప్రస్తుతం ప్రాణాలతో ఉన్న శివప్రసాద్ కు కూడా జనరల్ వార్డులోనే చికిత్స అందిస్తున్న పరిస్థితి నెలకొందని మృతుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికీ శివ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉన్న వైద్యులు జనరల్ వార్డులోనే వైద్య సేవలు అందించడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.



# శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్ సెంటర్‌లలో ఉత్తమ ఫలితాలు

### విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్‌తో విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు దీటైన ప్రోగ్రాములను అందిస్తున్నామని విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్ సుష్మ అన్నారు. విద్యార్థులకు సమాయాన్ని ఆదా చేస్తూ టాప్ ర్యాంకులు సాధించగలిగే కరిక్యూలమ్ అందిస్తున్నామన్నారు. తాము మా నాలెడ్జ్ షాప్ ద్వారా విజయాలు శ్రీ చైతన్య అసమాన బోధన, నిర్మాణాత్మక, పాఠ్యాంశాలు, ఉన్నత శిక్షణ పొందిన మా అధ్యాపకుల నిర్విరామ కృషి నిదర్శనం అన్నారు.

విద్యారంగంలో 40 సంవత్సరాలుగా సంచలనాల విజయాలు సాధిస్తూ ఎందరో విద్యార్థులను ఇంజనీర్లుగా, డాక్టర్లుగా జాతికి అందించిన ఘన చరిత్ర కలిగిన శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రత్యేక విభాగమే శ్రీ చైతన్య నాలెడ్జ్ హబ్ అన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులకు కొత్త పాలకవర్గాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని పలు వ్యవసాయ మార్కెట్ యార్డులకు నూతన పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు వీటికి సంబంధించి బుధవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని నల్గొండ జిల్లా చిట్యాల అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, నకిరేకల్ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు, కామారెడ్డి జిల్లా బాన్స్‌వాడ అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు,నారాయణపేట్ జిల్లా మక్తల్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డు, జిల్లా కేంద్రం నాగర్ కర్నూల్ అగ్రికల్చర్ మార్కెట్ యార్డులకు చైర్ పర్సన్లను, వైస్ చైర్ పర్సన్లను మరియు నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. వీటితో కలిపి ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 139మార్కెట్ యార్డులకు నూతనపాలకవర్గాన్ని నియమించడం జరిగిందని పేర్కొన్నారు.

# సూపర్‌హిట్ మూవీ 'బచ్చలమల్లి'



హీరో అల్లరి నరేష్ అప్ కమింగ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ బచ్చల మల్లి. సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు మంగాదేవి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. సామజవరగమన, ఊరు పేరు భైరవకోన బ్లాక్ బస్టర్స్ తర్వాత హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా, బాలాజీ గుత్తా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇప్పటికే విడుదలై టీజర్, పాటలకు ట్రెమెండస్ రెస్పాన్స్ వచ్చింది. బచ్చల మల్లి డిసెంబర్ 20న క్రిస్మస్ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అమృత అయ్యర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**బచ్చలమల్లి ప్రాజెక్ట్‌లోకి ఎలా వచ్చారు?** హనుమాన్ షూట్ చేస్తున్నపుడు ఈ కథ విన్నాను. స్క్రిప్ట్, క్యారెక్టర్ చాలా నచ్చింది. ఇందులో క్యారెక్టర్ కి కథలో చాలా ఇంపార్టెన్స్ వుంది. **ఇందులో మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?** 80ఎస్‌లో బ్యాక్ డ్రాప్‌లో జరిగే కథ ఇది. టౌన్ అమ్మాయి అయినప్పటికీ సిటీ కల్చర్ వున్న క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను చాలా సెన్సిటివ్, వెరీ ఎమోషనల్ క్యారెక్టర్. ఫ్యామిలీకి చాలా ఇంపార్టెన్స్ ఇచ్చే అమ్మాయి. ఇందులో నాకు, నరేష్ మధ్య మంచి ఎమోషనల్ సీన్స్ వున్నాయి. ఇప్పటివరకూ నేను చేసిన క్యారెక్టర్స్‌కి డిఫరెంట్‌గా ఉంటుంది. **నరేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** నరేష్ అద్భుతమైన యాక్టర్. ఎలాంటి ఎమోషనైనా పండించ గలరు. అన్ స్క్రీన్ అగ్రెసివ్ క్యారెక్టర్ వుంటుంది. కానీ అఫ్ స్క్రీన్ ఆయన చాలా సాఫ్ట్ పర్సన్. చాలా ఫ్రెండ్లీ. ఆయనతో వర్క్ చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్. **హనుమాన్ తర్వాత మీ కథ ఎంపిక ఎలాంటి మార్పు వచ్చింది?** మొదటి నుంచి మీనింగ్ ఫుల్ క్యారెక్టర్స్ చేయాలనేదే నా ఆలోచన. బచ్చలమల్లి లో కూడా చాలా మంచి పాత్ర. చాలా మంచి ఎమోషన్స్, కంటెంట్ వున్న సినిమా ఇది. తప్పకుండా మంచి హిట్ అవుతుంది. **డైరెక్టర్ సుబ్బు గురించి?** సుబ్బు చాలా క్లియర్ విజన్ వున్న డైరెక్టర్. చాలా ఫోకస్‌గా వుంటారు. ఎమోషన్స్‌ని చాలా అద్భుతంగా తీశారు. బచ్చల మల్లి ఎమోషనల్ డ్రామా. ఖచ్చితంగా అందరికీ నచ్చుతుంది. **బచ్చలమల్లి మ్యూజిక్ గురించి?** సీతారామం ఫేం విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమా మ్యూజిక్. ఆయన మ్యూజిక్ ఇస్తున్నారగానే చాలా ఆనందంగా అనిపించింది. ఇందులో పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సినిమా రిలీజ్ తర్వాత మరింతగా కనెక్ట్ అవుతాయి. **నిర్మాతల గురించి?** రాజేష్ దండాతో ఇదివరకే ఓ సినిమా చేయాలి. కానీ అది కుదరలేదు. ఫైనల్‌గా ఈ సినిమాలో పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది. సినిమా అంటే చాలా పాషన్ వున్న ప్రొడ్యూసర్. వారి ప్రొడక్షన్ లో వర్క్ చేయడం చాలా హ్యాపీగా వుంది. ఈ మూవీ జర్నీ చాలా స్మూత్‌గా జరిగింది. **మీకు డ్రీం రోల్స్ ఏమిటి?** డ్రీమ్ గర్ల్స్, క్వీన్, ప్రిన్సెస్ రోల్స్ చేయాలని వుంది. యాక్షన్ రోల్స్ చేయడం కూడా ఇష్టమే. (నవ్వుతూ) **నెక్ట్స్ ప్రాజెక్ట్స్?** ఓ కన్నడ, తమిళ్ సినిమా చేస్తున్నాను. తెలుగులో స్క్రిప్ట్స్ వింటున్నాను. ఆల్ ది బెస్ట్ థాంక్ యూ.

# ఇండస్ట్రీలో రెండు దశాబ్దాలు పూర్తిచేసుకున్న తమన్న

సినిమా ఇండస్ట్రీలో దాదాపు రెండు దశాబ్దాల క్రితం ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ తమన్నా. తెలుగులో శ్రీ సినిమాతో 2005లో ఎంట్రీ ఇచ్చింది. మొదటి సినిమా నిరాశ పరచినా మరో ఛాన్స్ అన్నట్లుగా శేఖర్ కమ్ముల హ్యాపీడేస్ సినిమాలో నటించే అవకాశం దక్కింది. 2007లో విడుదల అయిన హ్యాపీ డేస్ తర్వాత తమన్నా వెనక్కి తిరిగి చూసుకోకుండా పదేళ్లు సినిమా ఇండస్ట్రీలో చక్రం తిప్పింది. ఆహా ఓహో అనిపించే స్థాయిలో అందాల ఆరబోత చేస్తూ ఆకట్టుకుంది. నటనతో మెప్పించింది, డాన్స్‌తో మైమరపించింది. స్టార్ హీరోల సినిమాలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్గా తమన్నా సినిమాలు వెనక్కి తిరిగి చూడకుండా చేస్తూ వచ్చింది. మిల్కీ బ్యూటీ తమన్నా అంటూ ట్యాగ్‌ను సొంతం చేసుకున్న తమన్నా ఈమధ్య కాలంలో కాస్త జోరు తగ్గింది. బాహుబలి తర్వాత పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్‌గా మారుతుందని అంతా భావించారు. కానీ ఆ సినిమా తర్వాత నుంచి జోరు తగ్గడం మొదలు అయ్యింది. అయితే మరో హీరోయిన్ అయితే ఇప్పటి వరకు కనిపించకుండా కను మరుగు అయ్యే వారు. కానీ తమన్నా చాలా తెలివిగా వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ దూసుకు పోతుంది. ఐటెం సాంగ్స్, మ్యూజిక్ వీడియోలను సైతం వదలకుండా నటిస్తూ ఉంది. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. తద్వారా సినిమాల్లో ఛాన్స్ దక్కించుకుంటూ ఉంది. ఆ మధ్య రజనీకాంత్ తో చేసిన వా కావాలయ్య పాట ఏ స్థాయి విజయాన్ని సొంతం చేసుకుందో తెల్సిందే. స్త్రీ 2 సినిమాలో ఈ అమ్మడు చేసిన ఐటెం సాంగ్ విజయంలో కీలక పాత్ర పోషించింది. ఇలా తనకు ప్రాముఖ్యత ఇచ్చే విధంగా తన ప్రతిభను చూపిస్తూనే ఉంది. మిల్కీ బ్యూటీ తమన్నా తాజాగా మరోసారి తన అందమైన ఫోటో షూట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది.



ఈసారి అందాల పులి అన్నట్లుగా పులి స్కిన్ ఔట్ ఫిట్‌లో కనిపించింది. మూడు పదుల వయసులో ఉన్న మిల్కీ బ్యూటీ తమన్నా పాతికేళ్ల లోపు పడుచు అమ్మాయి అన్నట్లుగా ఈ ఫోటోల్లో ఉంది.

## తెలంగాణ సిఎంకు సిద్ధు జొన్నలగడ్డ రూ.15 లక్షల చెక్కు

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ తన తండ్రి సాయికృష్ణ జొన్నలగడ్డతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ



రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ వరదల సమయంలో సహాయ చర్యలకు మద్దతుగా తెలంగాణ సిఎం రిలీఫ్ ఫండ్‌కి విరాళంగా ప్రకటించిన రూ.15 లక్షల చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. విపత్తు సమయంలో సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి ఔదార్యం చాటిన సిద్ధుజొన్నలగడ్డను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందించారు.

# చీరకట్టులో మెరిసిన నిధి అగర్వాల్

బ్యూటిఫుల్ మేకోవర్‌తో ఎప్పటికప్పుడు తన అభిమానులను, మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ఆమె వెస్ట్రన్, ట్రెడిషనల్ ఏ దుస్తుల్లో అయినా చూపు తిప్పుకోనివ్వకుండా ముస్తాభవుతుంటుంది. రీసెంట్‌గా ఓ ఈవెంట్‌లో చీరకట్టులో మెరిసింది నిధి అగర్వాల్. సోషల్ మీడియాలో నిధి అగర్వాల్ ట్రెడిషనల్ మేకోవర్ ఫొటోస్ వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో నిధి చాలా బాగుందంటూ నెటిజన్స్ కామెంట్స్ రాస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది నిధి అగర్వాల్. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్ సరసన రాజా సాబ్, పవర్ స్టార్‌తో హరి హర వీరమల్లు మూవీస్ చేస్తోంది. ఈ రెండు బిగ్ టికెట్ రిలీజ్‌లతో వచ్చే ఏడాది ప్రేక్షకుల్ని అలరించబోతోంది నిధి అగర్వాల్.



# దూసుకుపోతున్న 'దుగ్గు దుగ్గు బుల్లెట్ బండి'



తెలుగు ప్రేక్షకులకు జయతి పేరును ప్రత్యేకంగా పరిచయం చేయవలసిన అవసరం లేదు. ఒకప్పుడు జెమినీ మ్యూజిక్ లో వెన్నెల అనే షో ద్వారా వీడియో జాకీగా అలరించిన జయతికి అప్పట్లో చాలా ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండేది. విపరీతమైన ఫాలోయింగ్ ఉండటం మాత్రమే కాదు, ఆంధ్ర మాధురి దీక్షిత్ లా ఉంది అంటూ ఆమె అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తూ ఉండేవారు. ఇక వీడియో జాకీగా పనిచేసిన తర్వాత ఆ అమ్మడు సినిమాల్లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. అది కూడా నిర్మాతగా. తన సొంత నిర్మాణ సంస్థలో, లచ్చి అనే హారర్ కామెడీ జానర్ సినిమాను నిర్మిస్తూ అదే సినిమాలో హీరోయిన్గా కూడా నటించింది. ఆ అనంతరం కాస్త గ్యాప్ తీసుకున్న ఆమె ఇప్పుడు ఆల్బమ్ సాంగ్స్ చేస్తూ నటనకు మళ్లీ దగ్గరవుతోంది. తాజాగా దుగ్గు దుగ్గు బుల్లెట్ బండి అనే ఒక ఆల్బమ్ సాంగ్ తో ఆమె ప్రేక్షకుల ముందుకు వచ్చి హిట్టు అందుకుంది. నివృతి వైబ్స్ యూట్యూబ్ ఛానల్ లో రిలీజ్ అయిన ఈ సాంగ్ ట్రెండింగ్ లో ఉంది. తాజాగా రిలీజ్ అయిన ఈ పాట ఏకంగా 2 మిలియన్ వ్యూస్ దక్కించుకోవడం గమనార్హం. పెళ్లి నేపథ్యంలో సాగే ఈ ఫోక్ సాంగ్ లో జయతి తనదైన శైలిలో ఆకట్టుకుంది.

# అయేషా ఖాన్ నయా లుక్



# నా ఫిట్‌నెస్ రహస్యం ఇదే!


తెలుగు ప్రేక్షకులకు ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షిచౌదరి మెల్లమెల్లగా టాలీవుడ్‌లోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో స్టార్ హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకుని దూసుకు పోతుంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో ఇటీవల బ్యాక్ టు బ్యాక్ లక్కీ భాస్కర్, మట్కా, మెకానిక్ రాకీ సినిమాల్లో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ యేడాదిలో ఈమె నటించిన ఆరు సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో లక్కీ భాస్కర్ భారీ విజయాన్ని సొంతం చేసుకోగా ఇతర సినిమాల్లో కొన్ని పర్వాలేదు అనిపిస్తే కొన్ని సినిమాలు ఫ్లాప్ అయ్యాయి. ఈ ఏడాదిలో వరుసగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ అమ్మడు వచ్చే యేడాదిలోనూ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసేందుకు కమిట్ అయ్యింది. సన్నగా నాజూకుగా ఉండే ఈ అమ్మడు చాలా అందంగా కనిపిస్తూ ఉంటుంది.



మోడలింగ్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడి ఫిట్‌నెస్ గురించి, ఫిజిక్ గురించి అంతా మాట్లాడుకుంటూ ఉంటారు. సోషల్ మీడియాలో ఈమెకి ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అందుకు కారణం ఆమె అందం అనడంలో సందేహం లేదు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ తన యొక్క అందం, ముఖ్యంగా ఫిజికల్‌ఫిట్‌నెస్‌కి సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఎక్కువ శాతం మంది నా ఫిట్‌నెస్ గురించి మాట్లాడుతూ ఉంటారు. నా ఫిట్‌నెస్‌కి నూరుశాతం నాతండ్రి కారణం. ఆయన చిన్న పుటి నుంచి నన్ను ఆటల్లో ప్రోత్సహించారు. నా వెంట ఉండి స్పోర్ట్స్‌లో ట్రైనింగ్ ఇప్పించారు. అందుకే నేను స్విమ్మింగ్, బ్యాడ్మింటన్‌లో స్టేట్ లెవల్ ప్లేయర్‌గా చాలా మ్యాచ్‌ల్లో ఆడాను అంది. ఒక స్పోర్ట్స్ పర్సన్‌ని కనుక సహజంగానే నేను ఫిట్‌గాఉండేందుకు వర్కౌట్లు ఎక్కువ చేసే దాన్ని, ఇప్పుడు కూడా అదే అలవాటుతో రెగ్యులర్‌గా తాను ఫిట్‌నెస్ కోసం తాను ఎక్కువగా వర్కౌట్ లు చేస్తూ ఉంటానుఅంది. అందుకే తానుఇంత ఫిట్‌గా ఉన్నానుఅంటూచెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఈఅమ్మడు సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.

# 'దండోరా' షూటింగ్ షురూ

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం కలర్ ఫోటో బ్లాక్‌బస్టర్ మూవీ బెదురులంక 2012 చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని మరో సినిమాకు శ్రీకారం చుట్టారు. ఈ నిర్మాణ సంస్థలో దండోరా సినిమా రూపొందనుంది. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కబోతున్న ఈ మూవీ బుధవారం రోజున ఫిల్మ్ నగర్‌లోని రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలను లాంఛనంగా పూర్తి చేసుకుంది. ఈ కార్యక్రమానికి సినీ పరిశ్రమకు చెందిన పలువురు సెలబ్రిటీలు హాజరై చిత్ర యూనిట్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత సాహు గారపాటి క్లాప్ కొట్టగా బేబీ నిర్మాత ఎస్ కే ఎన్ కెమెరా స్విచ్ ఆన్ చేయగా.. యంగ్ సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గౌరవ దర్శకత్వం వహించారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో దండోరా సినిమాను రూపొందించనున్నారు. మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమా తెరకెక్కనుంది. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, రాహుల్ రామకృష్ణ, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రలతో మెప్పించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ భోగవరపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. నటీనటులు: శివాజీ, నవదీప్, రాహుల్ రామకృష్ణ, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు, సాంకేతిక వర్గం: బ్యానర్: లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్, నిర్మాత: రవీంద్ర బెనర్జీ ముప్పానేని, దర్శకత్వం: మురళీకాంత్ సినిమాటోగ్రఫీ: వెంకట్ ఆర్.శాఖమూరి, ఎడిటర్: గ్యారీ బి.హెచ్ మ్యూజిక్ డైరెక్టర్: మార్క్‌కె.రాబిన్, ఆర్ట్ డైరెక్టర్: క్రాంతి ప్రియం ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజీ, కాస్ట్యూమ్ డిజైనర్: రేఖ భోగవరపు, కో ప్రొడ్యూసర్: అనీష్ మరిశెట్టి, మార్కెటింగ్: టికెట్ ఫ్యాక్టరీ.



# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా 'ఫంకీ'

వైవిధ్యమైన కథలు, పాత్రలతో ప్రేక్షకుల మనసు గెలుచుకుంటున్న మాస్ కా దాస్ విశ్వక్ సేన్, తన తదుపరి చిత్రం కోసం బ్లాక్ బస్టర్ దర్శకుడు అనుదీప్ కె.వితో చేతులు కలిపారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'ఫంకీ' అనే ఆసక్తికర టైటిల్‌ను ఖరారు చేశారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ఈ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది. హైదరాబాద్‌లో నటీనటులు మరియు సాంకేతిక బృందం సమక్షంలో ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. దర్శకుడు నాగ్ అశ్విన్ క్లాప్ కొట్టగా, దర్శకుడు కళ్యాణ్ శంకర్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాత ఎస్. నాగవంశీ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక పోస్టర్ ఆకట్టుకుంటోంది. ప్రేమ గుర్తులతో, చూడగానే అందరి దృష్టిని ఆకర్షించేలా ఫంకీ టైటిల్‌ను డిజైన్ చేసిన తీరు బాగుంది. ఆ టైటిల్ డిజైన్‌తోపాటు, పోస్టర్ మీద రాసి ఉన్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనే పదాలు ప్రత్యేక ఆకర్షణగానిలిచాయి. ఫంకీసినిమా ప్రేమ, వినోదంతో కూడిన ఓ మంచి కుటుంబ కథా చిత్రమనే భావన పోస్టర్ చూస్తే కలుగుతోంది. విశ్వక్ సేన్, అనుదీప్ కలయికపై ఉండే అంచనాలకు తగ్గట్టుగా, ఫంకీ చిత్రం పూర్తిస్థాయిలో ప్రేక్షకులను మెప్పించేలా ఉంటుందని నిర్మాతలు హామీ ఇచ్చారు. వినోదాన్ని పంచడంలో దర్శకుడు అనుదీప్ ది విభిన్న శైలి. అలాంటి అనుదీప్‌కి ఎలాంటి పాత్రలో నైనా ఒదిగిపోగల ప్రతిభ గల నటుడు విశ్వక్ సేన్ తోడయ్యారు. ఈ ఇద్దరు కలిసి చిన్నా పెద్ద అని లేకుండా అన్ని వయసుల ప్రేక్షకులు మనస్ఫూర్తిగా కడుపుబ్బా నవ్వుకునే చిత్రాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు ఫంకీ చిత్రానికి పని చేస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు సురేష్ సారంగం కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. టిల్లుస్క్వేర్, మ్యాడ్ చిత్రాలతో తన సంగీతంతో ఆకట్టుకొని, ప్రస్తుతం మాస్ జాతర, మ్యాడ్ స్క్వేర్ వంటి అద్భుతమైన సినిమాలకు పనిచేస్తున్న సంచ లన సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. 2025 సంక్రాంతి తర్వాత ఫంకీ సినిమా చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయి.





# ఆవు పాలతో కోట్ల ఆదాయం

తమ ముందున్న సవాళ్లకు చేతులెత్తేవాళ్లు కొందరైతే, వాటినే విజయాలుగా మార్చుకునే వారు. మరికొందరు. దీన్లో రెండో కోవకు చెందుతుంది ముంబయికి చెందిన జ్యోతివర్మ. తన బిడ్డకు ఉన్న సమస్యను పరిష్కరిస్తే... తానే పాల వ్యాపారం మొదలు పెట్టింది. కోట్లలో లాభాలు ఆర్జిస్తోంది. ఆ స్ఫూర్తి ప్రయాణం మనమూ తెలుసుకుంటామా..... పొత్తిళ్లలోని శిశువుకు పాలే ఆహారం అలాంటిది అవే తన బిడ్డకు పడలేదని తెలిసి ఎంతో బాధపడింది జ్యోతి. అసలు వాళ్ల కుటుంబాల్లో ఎవరికీ ఈ సమస్య లేదు పాపకు ఎలా వచ్చిందో అర్థం కాలేదామెకు. అయినా సరే... ఎలాగైనా తనకు పాలు అందించాలనే తపనతో అనేక రకాల బ్రాండ్లు ప్రయత్నించాయి. చివరకు ప్యాకెట్లు వద్దని స్థానికంగా పాలు అమ్మే వాళ్ల దగ్గరకు తీసుకుంది. కానీ, ఫలితం అదే అయితే, లఖ్నలోని తన స్నేహితుల్లో ఒకరు ఇంటి అవసరాలకోసం సొంతంగా ఆవును పెంచుకోవాలని తెలుసుకుంది. తన సోదరి కూడా అదే నగరంలో నివసిస్తుండడంతో తానూ అక్కడికి వెళ్లింది. స్నేహితుని దగ్గర నుంచి ఆ పాలని తెప్పించుకుని తన పాప ఐశ్వర్యకూ ఇచ్చింది. ఆ పాలు ఎలాంటి ఇబ్బందీ లేకుండా తేలిగ్గా జీర్ణమయ్యాయి. దాంతో కల్తీ పాలే బిడ్డ అనారోగ్యానికి కారణమని తెలుసుకుంది. అమ్ముతోంది. దాంతో పాటే నెయ్యి అమ్ముతోంది. ఒక్క నేతి అమ్మకాలతోనే ఏడాదికి రూ. 12నుంచి 15లక్షల ఆదాయం పొందుతోంది. పాలు, నెయ్యి ద్వారా ఏడాదికి రూ.కోటికి పైగా ఆర్జిస్తోంది. అంతేకాదు, ఈ అక్టోబరులో కరెన్సీ మోడల్‌నూ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా రూ.లక్ష చెల్లిస్తే, మూడేళ్లపాటు రోజూ 2 లీటర్లు అందిస్తారు. లేదంటే రోజుకి లీటరుపాలు, నెలకి కేజీ నెయ్యి ఇస్తారు. మూడు అయ్యాక రూ.20వేలను తిరిగి ఇచ్చేస్తారు. సరికొత్త ఆలోచనలతో వినూత్న పంథాలో దూసుకెళ్తున్న జ్యోతి ఆదర్శమే కదా!

# ఆమె పట్టు చీరెకు రాష్ట్రపతి ప్రశంస..

సమస్య తెలుసు, పరిష్కారంపైనా అవగాహన ఉంది... కానీ అదంత సులభమైన పని మాత్రం కాదు. శ్రమతోపాటు నైపుణ్యమూ అవసరం. అందుకే ఆ దారిలో వెళ్లేవాళ్లు తక్కువ. అయినా, ఆ సాహసానికి సిద్ధమయ్యారాని వినియోగదారులు మెచ్చేలా.. నాణ్యమైన పట్టువస్త్రాలు అందించేందుకు ఎన్నం మాధవి ఏం చేశారు. ఆపై ఆమెను వెతుక్కుంటూ విజయం ఎలా వచ్చింది. పట్టుచీరలంటే మగువలకు ఎంతో ఆసక్తి.. ఇక్కత్ అంటే ఇంకా మక్కువ చూపిస్తారు. అయితే, పట్టుచీరను అందంగా, నాణ్యంగా తీసుకురావాలంటే మాత్రం మంచి నూలు అవసరం.దానికోసం పెద్ద సాహసమే చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన ఎన్నం మాధవి. ఆమె వస్త్ర దుకాణం నడిపేవారు. నాణ్యత బాగుంటే ధర గురించి ఆలోచించరు. వినియోగదారులు. సుదూరాల నుంచి నమ్మకంతో వచ్చే వారు. అలా కొన్నవాళ్లు కొన్నిసార్లు నాణ్యత బాగాలేదనేవారు. ఎందుకో తెలుసుకునేందుకు కొంత పరిశోధన చేశాం. చేనేత కళాకారుల పట్టువస్త్రాల తయారీకి అవసవరమయ్యే నూలును వ్యాపారుల వద్ద కొనుగోలు చేస్తుంటారు. అది ఎక్కువగా బెంగుళూరు నుంచి దిగుమతి అవుతుంది. అందులో చాలా రకాలు ఉంటాయి. దాంతో వస్త్రాలను అందించాలనుకున్నా అంటారు మాధవి. అందుకు పలు మార్గాలను వెతికారు. ఆపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సిల్క్ సమగ్ర-1 పేరుతో 2022లో యూనిట్ ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లోని రైతుల నుంచి నేరంగా పట్టుగూళ్లు కొనితెచ్చి.. వాటి నుంచి నూలును తీస్తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రీలింగ్, రీరీలింగ్, వైండింగ్, డబ్లింగ్, ట్విస్టింగ్, వెస్ట్ దశల తరవాత నూలును తయారు చేస్తారు. డిజైనింగ్ మీదా దృష్టి పెడుతున్నారు మాధవి. భర్త శివకుమార్ సహకారంతో మంచి డిజైన్లు రూపొందిస్తున్నారు. ఆ చీరల్ని తమ యూనిట్లోనే వేయిస్తారు. వీరి అబ్బాయి టెక్స్టైల్ ఇంజినీరింగ్, అమ్మాయి ఫ్యాషన్ టెక్నాలజీ చేస్తున్నారు. వారూ తమ ఆలోచనల్ని తల్లితో పంచుకుంటారు. 'ఒకప్పుడు ముదురు రంగులు ఎక్కువగా వచ్చేవి. వాటిమీద ఏనుగు, పిట్ట... డిజైన్లు ఉండేవి. నేటితరం లేత రంగుల్నీ, ఫ్లోరల్ డిజైన్లన ఇష్టపడుతున్నారు. సహజ వర్ణాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. వారు కోరిన విధంగా మా యూనిట్లోనే పట్టువస్త్రాలను ఉతయారుచేస్తున్నాం. తరచూ మా దగ్గరకు వచ్చే వినియోగదారుల సూచనల మేరకూ రంగులు, చీర బరువు, డిజైన్లలో మార్పులు తెస్తున్నాం. ఒక్కో డిజైన్ రూపొందించడానికి నాలుగైదు రోజులు పడుతుంది. కొన్నిసార్లు పది రోజులైనా కావొచ్చు. దీంతో మా వ్యాపారం మునుపటికంటేఎన్నో రెట్లు వృద్ధి చెందింది అని చెబుతారు మాధవి.




.రాష్ట్రపతి ద్రౌపదిముర్ము గతేడాది పోచంపల్లి పర్యటనలో భాగంగా ఈ యూనిట్ను సందర్శించారు. ఎంతోమంది మహిళలకు ఉపాధి కల్పిస్తూనే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్న మాధవిని ప్రశంసించారామె. సహజ రంగులతో తయారుచేసిన వస్త్రానికిగానూ తెలంగాణ ప్రభుత్వం చేనేత దినోత్సవం రోజు ప్రతిష్ఠాత్మక 'ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ ఉత్తమ డిజైనర్' అవార్డును 2024కిగానూ మాధవికి అందించింది. ఎరీ, టస్సర్, విస్కోస్, మల్బరీ.. వంటి ప్రత్యేకమైన నూలు దారాతోనట తయారుచేసిన వస్త్రాలకు దేశవిదేశాల నుంచి ఆదరణ లభిస్తోందంటారు మాధవి. ఈ యూనిట్‌ద్వారా ప్రత్యక్షంగా 50 మందికి, పరోక్షంగా ఎంతో మంది రైతులకు ఉపాధి కల్పిస్తున్నారామె.

# నల్లపూసలు ఒక్కటి చాలు !



పెళ్లి అయిన అమ్మాయి మెడలో తాళితోపాటు వచ్చి చేరే ఆభరణం నల్లపూసలు. ఆ దాంపత్యంపై ఎలాంటి చెడు దృష్టి పడదనే కారణం ఒకటైతే... శివపార్వతులు ఆ ఇల్లాలికి వాటి రూపంలో అండగా ఉంటారనేది మరికొందరి నమ్మకం. దాన్ని వేసుకోవడం వెనక కారణమేదైనా... ఎన్ని తరాల నుంచి వస్తున్నా... నేటికీ అమ్మాయిలు ఎంచి, ముచ్చటపడి కొనుక్కునే వాటిల్లో నల్లపూసలూ ఒకటి. వాటిలోనూ రకరకాలుగా సేకరించుకునేవారికి కొదవలేదు. చీరే కట్టుకున్నా... చుడీదార్ వేసుకున్నా... అంతెందుకు షర్ట్‌నే ఎంచుకుంటే ప్రతిదాని మీదకీ నప్పడం ఖాయం. నిన్న మొన్నటిదాకా సన్నగా తీగలా ఉండేవే మెప్పించాయి. కానీ ఇప్పుడు వాటిల్లోనూ భారీ వాటిని మెచ్చుకుంటున్నారీ తరం అమ్మాయిలు. మ్యాటే ఫినిష్, టెంపుల్, కుందన్లు, చాంద్బాలీ, డైమండ్స్, నక్షీ డిజైన్... ఇలా ఎన్నిరకాల భారీ లాకెట్లను జోడిస్తున్నారో! ఎన్ని నగలున్నా మెడలో నల్లపూసలు ఉంటే అదో అందం. అలాంటప్పుడు దాన్నే నగలా చేసుకుంటే పోయేదేముంది అనుకున్నారేమో మందులు... అందుకే ఇలా తీసుకొచ్చారు. చిన్న ఫంక్షన్లు, ఎవరో ఇంటి వేడుకలకు నగలెందుకు అనుకున్నప్పుడు ఆడవాళ్లు వీటితో సిద్ధమవుతున్నారు. ఈ ఒక్కటీ వేస్తే చాలు. అందానికి అందం.... హుందాతనానికి హుందాతనం.. మరి మీ ఎంపిక ఏది?

ఫ్యాషన్ ఫ్యాషన్










# శీతాకాలంలో మెరిసిపోదామా !



చలికాలంలో చర్మం పొడిబారడమే కాదు... మృతకణాలూ పెరిగిపోతాయి. అలాగని అతిగా రసాయన ఉత్పత్తులు వాడితే... మరింత ఇబ్బంది. అలాకాకుండా సహజంగా ఎలా తొలగించుకోవాలో చూద్దామా!

- అరకప్పు పాలల్లో నాలుగు చెంచాల సెనగపిండి, కాస్త బాదం నూనె చేర్చండి. దాన్ని ఒంటికి రాసి నాలుగులా రుద్దేయండి. ఇలా ఈ కాలంలో రోజూ చేస్తుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం కూడా నిగనిగలాడుతుంది.
- చర్మ గరుకుగా మారిందా? అయితే ముందు ఒంటికి కాస్త ఆలివ్ నూనె రాయండి. ఈలోగా గుప్పెడు గులాబీ రేకల్ని నూరుకుని అందులో రెండు చెంచాల పంచదార, కాసిని పాలు చేర్చి చర్మానికి రాసి మృదువుగా రుద్దండి. ఇలా కనీసం ఓ ఇరవై నిమిషాలైనా చేయగలిగితే చాలు. చర్మం మృదువుగా మారుతుంది.
- అకస్మాత్తుగా ఓ వేడుకకి వెళ్లాలి. చర్మమేమో నిర్జీవంగా మారింది ఇలాంటప్పుడు తక్షణ మెరుపుని తెచ్చే రాక్లెట్ ప్రయత్నించండి. మూడు చెంచాల చాక్లెట్ పొడిలో, చెంచా వచ్చి కొబ్బరి, కాస్త బాదం నూనె, కొంచెం నిమ్మరసం కలిపి... ఒంటికి రాసి రుద్దండి. తరవాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే భలేగా మెరిసిపోతుంది.
- రెండు చెంచాల ఓట్లలో కాసిని పాలు, చెంచా ఆలివ్ నూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని ఓట్స్ మెత్తగా అయ్యే వరకూ అలాగే వదిలేసి... తర్వాత కొన్ని చుక్కల రోజ్వాటర్ను కలపాలి. ఈ పేస్ట్ని ముఖానికి రాసి ఆరనివ్వాలి. ఆపై స్క్రాబ్ చేస్తూ కడిగేస్తే సరి. చర్మం. మృదువుగా మారి యౌవనంగా కనిపిస్తాం.

- చేతులు పక్కకుచాచి, కాళ్ళువంచి, పాదాలు నేలమీద అన్నివెల్లకిలా పడుకోండి . నడుము నేలకు తగిలేలా మడవండి అప్పుడు తుంటి ఎముకలు పైలుసాయి. అలా కొద్దిసేను ఆగండి.
- మోకాళ్ళు నుంచి పాదాలు అన్ని చేతులు పక్కలకు తగిలేలా చాపి వెల్లికిలా పడుకోండి. మొదట ఒక మోకాలు తర్వాత మరోక మోకాలు చాతీవరకు యెత్తి మెకాళ్లు వంపుల మధ్య పట్టుకోండి ఒక్కొక్క టిగా రెండు కాళ్ళు దించి విశ్రమించండి.

చెలి చిట్కా

# ప్రేమోన్మాదుల పట్ల జాగ్రత్త అవసరం


వ్యథ

ఆధునిక సమాజంలో ప్రేమోన్మాదులు పెరిగి పోతున్నారు. తమ ప్రేమను తిరస్కరించిన వారిని కొందరు హత మారుస్తున్నారు. నంద్యాల జిల్లా ఓ బాలికపై ఓ ప్రేమోన్మాది ఘోరానికి పాల్పడ్డాడు. ప్రేమించడం లేదంటూ విద్యార్థినిపై పెట్రోల్ పోసి తగల పెట్టాడు. అనంతరం తాను కూడా నిప్పు అంటించుకొన్నాడు. మంటల్లో కాలి బాలిక మృతి చెందగా ఉన్మాదిని ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వైఎస్ఆర్ కడప జిల్లాలో యువతిపై ఒక యువకుడు కత్తితో దాడికి తెగబడ్డారు.ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో ఇంట్లోకి దూరి కత్తితో దారుణంగా పొడిచాడు. ఇంట్లో విగత జీవిగా పడి ఉన్న యువతిని చూసిన కుటుంబ సభ్యులు, ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి ఒంటిపై 11 కత్తి పోట్లు ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. యువకుడు మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. అయితే అతను, ఆమెను కొంతకాలంగా ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని, ఆమె తిరస్కరించి నందున తగిన మత్తులో ఈ దాడికి పాల్పడ్డాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు చూసినపుడు ఆడపిల్లల తల్లి తండ్రులు ఫోబియాకు గురవుతున్నారు. ఇలాంటి పోకడలను నియంత్రించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో తెలపండి

– ఒక సోదరి కడప



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు



ప్రశ్న: అమ్మా, ఇలాంటి సామాజిక సమస్యలకు మానసిక లోపాలు కారణం. కొందరిలో హార్మోన్ల లోపం వల్ల శృంగార తపన అధికంగా ఉంటుంది. అలాంటి వారు మనసు పడ్డవారిని చంపడానికి సిద్ధపడతారు. అలాగే వ్యక్తిత్వ, ప్రవర్తన, ఉద్వేగ,పెంపక లోపాలు కారణం అవుతాయి. కొందరిలో అసాంఘిక ప్రవృత్తి, హింసాత్మక ప్రవర్తన కనిపిస్తాయి. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలు అయిన కొందరు వివేకం కోల్పోయి కిరాతక చర్యలకు పాల్పడుతుంటారు. ఇలాంటి వారిని తల్లి తండ్రులు, స్నేహితులు ముందు గానే గుర్తించి జాగ్రత్త పడాలి తగిన కౌన్సెలింగ్, చికిత్స చేయించాలి. అలాగే అమ్మాయిలు వెంటపడుతున్న వారి వివరాలు ధైర్యంగా, కుటుంబ సభ్యులు, పోలీసులకు తెలియ పరచాలి. పోలీసులు కేవలం మందలించి వదిలి పెట్టకుండా మాన సిక నిపుణుల వద్ద కౌన్సెలింగ్ చేయించాలి. అవసరం అయితే సైకియాట్రిస్ట్ ద్వారా చికిత్స అందించాలి. ప్రభుత్వం కూడా విద్యార్థి దశలో మానసిక ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం కల్పించడానికి కృషి చేయాలి.

# ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

- ★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
- ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
- ★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
- ★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.
- ★ ముగ్గులు క్లీయర్‌గా, రంగులతో కనిపించాలి.
- ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.

Gmail: cheli@vaartha.com

# మీల్ మేకర్ వడలు



తయారీ:
మీల్ మేకర్స్: ఒక కప్పు, ఉల్లిగడ్డ: ఒకటి, పచ్చిమిర్చి: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, వెల్లుల్లి రెబ్బలు: ఐదు, కరివేపాకు: రెండు రెబ్బలు, నూనె: వేయించడానికి సరిపడా, ఉప్పు: తగినంత, కొత్తిమీర తురుము: కొద్దిగా, శనగపప్పు: పావు కప్పు, శనగపిండి: రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్: ఒక టేబుల్ స్పూన్, ధనియాలు: ఒక టీ స్పూన్, జీలకర్ర: ఒక టీస్పూన్, దాల్చిన చెక్క: అంగుళం, లవంగాలు: ఆరు. **తయారీ:** సోయా గ్రాన్యూల్స్‌లో కొద్దిగా ఉప్పువేసి, వేడినీళ్లు పోసి గంటపాటు నానబెట్టి గట్టిగా పిండుకోవాలి. ధనియాలు, దాల్చిన చెక్క, లవంగాలు బరకగా పొడి చేసుకోవాలి. ఒక గిన్నెలో సోయా గ్రాన్యూల్స్, తరిగిన ఉల్లి, పచ్చిమిర్చి, కరివేపాకు, నానబెట్టిన శనగపప్పు, తరిగిన అల్లం, వెల్లుల్లి, కొత్తిమీర, ఉప్పు, జీలకర్ర, మసాలా పొడి వేసి బాగా కలిపి ..శనగపిండి, కార్న్‌ఫ్లోర్ వేసి కొద్దిగా నీళ్లు చల్లి గట్టి ముద్దలా కలుపుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనె పోసుకుని, బాగా వేడయ్యాక మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో ఒత్తుకుని వడలు వేసుకుంటే కరకరలాడే మీల్‌మేకర్ మసాలా వడలు సిద్ధం.

# అవిగో! అక్కడున్నాయిగా!!



ఆధ్యాత్మికం

విజయకృష్ణ గోస్వామి ప్రభు ఆద్వైతాచార్యని వంశంలోని వాడు. నామదేవుడు పాండురంగనితో చనువుగా ఉన్నట్లు. విజయకృష్ణ గోస్వామి శ్యామసుందరినితో చనువుగా ఉండేవాడు. ఒకసారి విజయకృష్ణ గోస్వామి కలకత్తాలో ఉంటున్నప్పుడు శ్యామసుందరుడు స్వప్నంలో సాక్షాత్కరించి నీవు నన్ను బంగారు నగలతో అలంకరించు అని అడిగాడు. విజయకృష్ణుడు నేను బంగారు నగలు చేయించేటంతటి ధనవంతుడిని కాను అన్నాడు ఆ సంగతి శ్యామసుందరునికి తెలియదా! సరే! నీవు నీ అత్త దగ్గరకు పోయి బంగారు నాణేలు తీసుకుని, నాకు నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ అత్త దగ్గర బంగారు నాణేలు ఉన్నాయో లేదో అని సందేహం వెలిబుచ్చాడు. ఆ నాణేలు ఫలానా చోట ఉన్నాయి అని ఆ ప్రదేశం కూడా చెప్పాడు. అడుగు ఆమె ఇస్తుంది. నగలు చేయించు అన్నాడు శ్యామసుందరుడు. విజయకృష్ణ గోస్వామి అత్తను బంగారు నాణేలివ్వ, శ్యామసుందరునికి నగలు చేయిస్తాను. అనగా అత్త నా దగ్గర నాణేలు లేవు. అన్నది. లేకేమి. ఉన్నాయి. ఆ నాణేలు ఎక్కడ ఉన్నాయో శ్యామసుందరుడు చెప్పాడు అని ఆ రహస్య స్థలం చెప్పాడు. ఆమె ఆశ్చర్య పడింది. తరువాత ఆ నాణేలను విజయకృష్ణకు ఇచ్చింది. అతడు నగలు చేయించాడు దైవానికి. 1914 జూన్‌లో సాయి శరణానంద షిరిడి నుండి తన ఇంటికి తిరిగి వెళుతూ, రాధాకృష్ణమాయి ఇంటిలో కొత్త డబ్బును ఒక కంపాస్ పెట్టెలో పెట్టి సాయి సర్వాంతరామి అయితే ఈ డబ్బును తాను స్వీకరించాలి' అని అనుకున్నాడు. ఆ సంగతి రాధాకృష్ణమాయికి కూడా చెప్పలేదు. సాయిబాబా ఆ డబ్బుని ఇవ్వమని రాధాకృష్ణమాయికి కబురు చేసాడు. తన వదనద ఎటువంటి డబ్బు లేదని జవాబు పంపింది. సాయి ఆ డబ్బు ఉన్న స్థలాన్ని చెప్పి మళ్లీ కబురు పంపాడు. రాధాకృష్ణమాయి ఆ స్థలంలో చూడగా అక్కడ డబ్బులున్న కంపాస్ పెట్టె ఉన్నది. ఆమె సాయి సర్వాంతర్యామిత్వానికి అబ్బురపడి, సాయి శరణానందకు ఈ వార్తను పంపింది. ఆ వార్తను విన్న సాయి శరణానంద బాబా సర్వాంతర్యామిత్వాన్ని గ్రహించి సంతసించాడు.

- యం.పి.సాయినాథ్

# భారత్ బ్యాటింగ్ లెక్కలు షాక్

## 5 టెస్టులు.. 20 డకౌట్స్..

### ఆందోళన కలిగిస్తున్న బ్యాటర్ల పనితీరు




**ఢిల్లీ:** భారత్ బ్యాటింగ్ లెక్కలు ఆందోళన కలిగిస్తున్నాయి. బ్రిస్బేన్ టెస్టుకు ముందు టీమిండియా బ్యాటర్లు కొట్టిన షాట్లు షాక్ ఇస్తున్నాయి. ఆస్ట్రేలియా పర్యటనలో అడిలైడ్ టెస్టులో భారత క్రికెట్ జట్టు ఓటమిపాలైంది. దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)-2025 ఫైనల్ ఆడేందుకు కూడా ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఆస్ట్రేలియా ఒక్క ఓటమితో అగ్రస్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. అయితే, భారత బ్యాటర్లు ఘోరంగా విఫలమవ్వడం ఆందోళన కలిగిస్తోంది. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ భారత జట్టు 200 పరుగుల మార్కును కూడా అందుకోలేకపోయింది. తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు మాత్రమే చేయగా, రెండో ఇన్నింగ్స్‌లో 175 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఫలితంగా మూడు రోజుల్లోనే భారత్10 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. దీంతో పెర్త్ టెస్టులో విజయం సాధించి సిరీస్‌లో సాధించిన ఆధిక్యాన్ని భారత్ కోల్పోయింది. ఇప్పుడు మూడో టెస్టు బ్రిస్బేన్‌లో జరగనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ గణాంకాలు వెల్లడయ్యాయి. గత ఐదు టెస్టుల్లో భారత జట్టు బ్యాటింగ్ ఘోరంగా నిరాశపరిచింది. వీటిలో న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు, ఆస్ట్రేలియాతో రెండు టెస్టులు ఉన్నాయి. ఈ ఐదు టెస్టుల్లో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ సగటు 15.28 మాత్రమే. రెండో ఇన్నింగ్స్‌లో స్వల్ప మెరుగుదల ఉన్నప్పటికీ ఈ సగటు 29.84గా ఉంది. గత ఐదు టెస్టుల్లో భారత్10ఇన్నింగ్స్‌ల్లో ఆరింటిలో 200 పరుగులు కూడా చేయలేకపోయింది. ఈ కారణంగానే కివీ జట్టుపై30తో వైట్‌వాష్ అయింది. జస్ప్రీత్ బుమ్రా అద్భుతమైన బౌలింగ్ పెర్త్‌లో విజయానికి దారితీసింది. అయితే, అతను అడిలైడ్‌లో వెనుకబడినప్పుడు, భారత్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. అలాగే ఈ ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్స్ ఎనిమిది అర్ధ సెంచరీలు, మూడు సెంచరీలు మాత్రమే చేయగలిగారు. తొలి ఇన్నింగ్స్‌లో రెండు అర్ధసెంచరీలు నమోదు కాగా ఎలాంటి సెంచరీ నమోదు కాలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మూడు సెంచరీలు, ఆరు హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఈ సెంచరీలను సర్ఫరాజ్ ఖాన్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ నమోదు చేశారు. ఇదే సమయంలో ఐదు టెస్టుల్లో భారత బ్యాట్స్‌మెన్ ఖాతా తెరవకుండానే 20 సార్లు అవుటయ్యారు. ఇందులో తొలి ఇన్నింగ్స్‌లో 15 జీరోలుగా రాగా, రెండో ఇన్నింగ్స్‌లో ఐదు డకౌట్‌లు వచ్చాయి. ఇది టీమిండియా బ్యాటింగ్ పరిస్థితిపై నిరాశను కలిగిస్తున్నాయి. అంతేకాకుండా ఆస్ట్రేలియాతో జరిగిన గత రెండు టెస్టుల్లో 20 మందిలో ఆరు డకౌట్లు వచ్చాయి. టీమిండియా ఈ లెక్కలు ఇప్పుడు భారత్ క్రీడాభిమానుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.

## ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా ఘన విజయం

**ఢిల్లీ:** స్వదేశంలో పాకిస్థాన్‌తో టీ20 సిరీసును దక్షి ణాఫ్రికా విజయంతో ఆరంభించింది. దర్బన్ వేదికగా జరిగిన తొలి టీ20లో 11 పరుగుల తేడాతో పాకిస్థాన్‌పై దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. 184 పరుగుల భారీ లక్ష్యంతో బరిలో కిదిగిన పాకిస్థాన్, నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 172 పరుగులు చేయగలిగింది. ఓ దశలో కెప్టెన్ రిజ్వాన్ క్రీజులో ఉన్నప్పుడు పాకిస్తాన్ సునాయసంగా లక్ష్యాన్ని అందుకుంటుందని అంతా భావించారు. కానీ ఆఖరి ఓవర్లో రిజ్వాన్ ఔట్ కావడం, ఇతరుల నుంచి అతడికి సపోర్ట్ లభించకపోవడంతో పాక్ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. చివరి ఓవర్లో పాక్ విజయానికి 19 పరుగుల అవసరమవ్వగా, సఫారీ యువ పేసర్ మఫాక కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చాడు. పాక్ బ్యాటర్లలో మహ్మద్ రిజ్వాన్ 62 బంతుల్లో 74 పరుగులు, 5 ఫోర్లు, 3 సిక్సులతో టాప్ స్కోరర్గా నిలిచాడు. అలాగే జట్టులోని





అయూబ్ 31 పరుగులతో పర్వాలేదన్పించాడు. ఒక్క పరుగు కూడా చేయని బాబర్ ఆజంతో సహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. ప్రోటీస్ బౌలర్లలో జార్జ్ లిండీ 4 వికెట్లు పడగొట్టగా, మఫాక 2 వికెట్లు, సీమ్‌లేన్, బార్టమన్ తలా వికెట్ సాధించారు. ఇక ఈ మ్యా చ్లో తొలుత బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 183 పరుగులు చేసింది. ప్రోటీస్ టాపర్డర్ విఫలమైనప్పటికి, మిడిలార్డర్ బ్యాట్ డేవిడ్ మిల్లర్ విధ్వంసం సృష్టించాడు. కేవలం 40 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సర్లతో 82 పరుగులు చేసిఔటయ్యాడు. అతడితో పాటు, జార్జ్ లిండే 24 బంతుల్లో 48 పరుగులు, 3 ఫోర్లు, 4 సికులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. పాక్ బౌలర్లలో షాహీన్ అఫ్రిది 3 వికెట్లు, అర్బర్ ఆహ్మద్ 3 వికెట్లు పడగొట్టగా, అబ్బాస్ అఫ్రిది 2 వికెట్లు సాధించారు. ఇక ఇరు జట్ల మధ్య మూడో మ్యాచ్ ఈ నెల 13న సెంచూరియన్ వేదికగా జరగనుంది.



## ప్రొ కబడ్డీ లీగ్‌లో జైపూర్ 9వ విజయం

**ఢిల్లీ:** ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్)-2024, 11వ సీజన్లో జైపూర్ పింక్ పాంథర్స్ తొమ్మిదో విజయం నమోదు చేసుకుంది. స్టార్ రెయిడర్ అర్జున్ దేశ్వాల్ 13 పాయింట్లతో సత్తా చాటాడు. పూణేలో జరిగిన ఈ పోరులో పింక్ పాంథర్స్ 42-29 పాయింట్ల తేడాతో గుజరాత్ జెయింట్స్‌పై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచి సూపర్ రెయిడలతో అర్జున్ అదరగొట్టగా, నీరజ్ నర్వాల్ 8 పాయింట్లు కొట్టి అతడికి సహకరించాడు. గుజరాత్ జెయింట్స్ జట్టు తరఫున గుమాన్ సింగ్, రాకేశ్ చెరో 9 పాయింట్లు సాధించారు. తాజా సీజన్లో 18 మ్యాచ్‌లు ఆడిన జైపూర్ పింక్ పాంథర్స్ 9 విజయాలు, 7 పరాజయాలు, 2 టైలతో 54 పాయింట్లు ఖాతాలో వేసుకొని పాయింట్ల పట్టికలో 6 స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు గుజరాత్ కేవలం ఐదు విజయాలతో పట్టికలో 11వ స్థానంలో ఉంది. ఇక మరో మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 44-29 పాయింట్ల తేడాతో బెంగళూరు బుల్స్‌పై గెలుపొందింది. వారియర్స్ తరఫున విశ్వాస్ 14 పాయింట్లు, ప్రణయ్ 9 పాయింట్లతో రాణించగా, బెంగళూరు తరఫున స్టార్ రెయిడర్, డుబ్కీ కింగ్ ప్రదీ ప్రప్ నర్వాల్ 14 పాయింట్లతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది.

## మహిళల వన్డే సిరీస్ ఆస్ట్రేలియాదే

### 3-0 తేడాతో భారత్ వైట్‌వాష్

**ఢిల్లీ:** స్వదేశంలో భారత మహిళల క్రికెట్ జట్టుతో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆస్ట్రేలియా 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మూడో వన్డేలో ఆస్ట్రేలియా 83 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. పెర్త్ వేదికగా బుధవారం జరిగిన మూడో వన్డేలో సైతం భారత బౌలర్లు తీవ్ర నిరాశపరిచారు.




భారత్ బౌలర్లను ఆస్ట్రేలియా బ్యాటర్లు ఉతికారేశారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 298 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఆసీస్ బ్యాటర్లలో అన్నాబెల్ సదర్లాండ్ 95 బంతుల్లో 110 పరుగులు, 9 ఫోర్లు, 4 సిక్సులతో అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. అలాగే ఆస్ట్రేలియా బ్యాటర్లలో గార్డనర్ 50 పరుగులు, కెప్టెన్ మెక్గ్రాత్ 56 పరుగులతో నాటౌట్‌గా హాఫ్ సెంచరీలు చేసి మెరిశారు. ఈ మ్యాచ్లో ఆసీస్ స్టార్ బ్యాటర్ ఎల్లిస్ పెర్రీ కేవలం 4 పరుగులతో సింగిల్ డిజిట్ స్కోర్‌కే పరిమితమైంది. భారత బౌలర్లలో ఒక్క అరుంధతిరెడ్డి మినహా మిగిలిన అందరూ తీవ్ర నిరాశపరిచారు. అరుంధతి (10-2-26-4) అద్భుతంగా బౌలింగ్ చేయగా, దీప్తి శర్మ ఓ వికెట్ పడగొట్టింది. అరుంధతి తన 10 ఓవర్ల కోటాలో కేవలం 26 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన భారత్ 45.1 ఓవర్లలో 215 పరు గులు మాత్రమే చేసి ఆలౌటైంది. స్మృతి మంధన 105 పరుగులు చేసి సూపర్ సెంచరీతో అదరగొట్టినప్పటికీ.. ఆమెకు మరో ఎండ్ నుంచి ఎవరూ సహకరించలేదు. మంధన ఔటైన అనంతరం భారత ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. మంధనతో పాటు హర్లీన్ డియోల్ 39 పరుగులు చేసి కాసేపు క్రీజ్లో గడిపింది. వీరిద్దరూ రెండో వికెట్‌కు 118 పరుగులు జోడించారు. భారత ఇన్నింగ్స్‌లో మంధన, హర్లీన్‌తో పాటు, హర్మన్ ప్రీత్ కౌర్ 12 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 16 పరుగులతో మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు. ఆసీస్ బౌలర్లలో ఆష్లే గార్డ్నర్ (10-1-30-5) టీమిండియాను దారుణంగా దెబ్బ కొట్టింది. అలానా కింగ్ 2 వికెట్లు, మెగాన్ షట్ 2 వికెట్లు పడగొట్టగా, అన్నాబెల్ సదర్ల్యాండ్ ఓ వికెట్ దక్కించుకుంది. కాగా ఇప్పటికే తొలి రెండు వన్డేల్లో ఘోర ఓటమి చవి చూసిన భారత జట్టు 20 తేడాతో సిరీస్‌ను ఆస్ట్రేలియాకు అప్పగించేసింది. కనీసం ఆఖరి వన్డేలో నైనా గెలిచి వైట్ వాష్ నుంచి బయటపడాలని హర్మాన్ ప్రీత్ కౌర్ సేన భావించినా బ్యాటర్ల వైఫల్యంతో చివరకు దాని నుండి తప్పించుకోలేకపోయింది.

## ఐసిసి ర్యాంకింగ్స్‌లో.. అగ్ర పీఠాన్ని అధిరోహించిన హ్యారీ బ్రూక్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టెస్ట్ బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ యువ ఆటగాడు హ్యారీ బ్రూక్ సత్తా చాటాడు. వరల్డ్ నంబర్ వన్ బ్యాటర్ జో రూట్‌ను రెండో స్థానానికి నెట్టి బ్రూక్ అగ్రపీఠాన్ని అధిరోహించాడు. టెస్ట్ ర్యాంకింగ్స్‌ను బుధవారం ఐసీసీ విడుదల చేసింది. న్యూజిలాండ్‌తో తాజాగా జరిగిన రెండో టెస్ట్‌లో బ్రూక్ సెంచరీ (123), హాఫ్ సెంచరీ (55) చేశాడు. ఈ ప్రదర్శనల ఆధారంగానే బ్రూక్ ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేసుకు చేరుకున్నాడు. ప్రస్తు ప్రస్తుతం బ్రూక్ ఖాతాలో 898 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. రూట్ రేటింగ్ పాయింట్లు (897)కు, బ్రూక్ రేటింగ్ పాయింట్లకు మధ్య వ్యత్యాసం కేవలం ఒక్క పాయింట్ మాత్రమే కావడం విశేషం. ఇక ఈ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ మిడిలార్డర్ బ్యాటర్ ట్రవిస్ హెడ్, సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా కూడా సత్తా చాటారు. అడిలైడ్ టెస్ట్ భారత్‌పై సూపర్ సెంచరీ చేసిన హెడ్ ఆరు స్థానాలు మెరుగు పర్చుకుని ఐదో స్థానానికి ఎగబాకగా, శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో మూడు హాఫ్ సెంచరీలు, సెంచరీ చేసిన బవుమా మూడు స్థానాలు మెరుగు పర్చుకుని ఏడో స్థానానికి చేరుకున్నాడు. కాగా ఆస్ట్రేలియాతో రెండో టెస్ట్‌లో దారుణంగా విఫలమైన విరాట్ కోహ్లి ఆరుస్థానాలు కిందకు దిగజారి 20వస్థానానికి పడిపోయాడు. రిషబ్ పంత్ సైతం మూడు స్థానాలు కోల్పోయి తొమ్మిదోస్థానానికి పడిపోయాడు. యశస్వి జైస్వాల్ తన నాలుగో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. కేన్ విలియమ్సన్ మూడులో, కమిందు మెండిస్ ఆరో స్థానంలో, డారిల్ మిచెల్ ఎనిమిదో ప్లేస్‌లో, సౌద్ షకీల్ పదో స్థానంలో ఉన్నారు. ఇక టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే టాప్ 10లో చెప్పుకోదగ్గ మార్పులేమీ లేవు. బుమ్రా, రబాడ, హాజిల్వుడ్ టాప్ 3లో కొనసాగుతుండగా.. కమిన్స్ ఓ స్థానం మెరుగుపర్చుకుని నాలుగో స్థానానికి చేరుకున్నాడు. అశ్విన్ ఓ స్థానం కోల్పోయి ఐదోప్లేస్కు పడిపోయాడు. రవీంద్ర జడేజా, నాథన్ లియోన్, ప్రభాత్ జయసూర్య, మ్యాట్ హెన్రీ నౌమన్ అలీ ఆరు నుంచి పది స్థానాల్లో ఉన్నారు. అడిలైడ్ టెస్ట్‌లో భారత్‌పై అద్భుత ప్రదర్శన చేసిన మిచెల్ స్టార్క్ మూడు స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికిఎగబాకాడు.

# వాణిజ్యం

# ఒకేరోజు 5 ఐపిఒలు


**ముంబై, డిసెంబరు 11:** మార్కెట్లో ఐపిఒల సందడి నెలకొంది. బుధవారం ఏకంగా 5 ఐపిఒల సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. మెయిన్ బోర్డు కేటగిరీ నుంచి విశాల్ మెగామార్ట్, సాయి లైఫ్ సైన్సెస్, మొబిక్విక్ ఐపిఒలు ఎస్ఎంఈ విభాగంలో పర్పుల్ యునైటెడ్ స్టేట్స్, సుప్రీమ్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ కంపెనీల సబ్‌స్క్రిప్షన్ బుధవారం ప్రారంభమైంది. వీటి పబ్లిక్ ఇష్యూ డిసెంబర్ 13తో ముగియనుంది. వీటిలో మొబిక్విక్ పబ్లిక్ ఇష్యూ తొలి గంటలోనే పూర్తిగా సబ్‌స్క్రైబ్ అవ్వడం విశేషం. విశాల్ మెగామార్ట్ తొలి పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ మొదలైంది. కంపెనీ మార్కెట్ నుంచి రూ.8వేల కోట్లు సమీకరించనుంది. ధరలశ్రేణిని రూ.74-78గా కంపెనీ నిర్ణయించింది. 190 షేర్లు లాట్‌గా నిర్ణయించారు. ఒక్కో లాట్‌కు రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం రూ.14,820వెచ్చించాల్సి ఉంటుంది. ఈ ఐపిఒ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జరగనుంది.సాయి లైఫ్‌స్పైన్సెస్ ధరల శ్రేణిని రూ.522రూ.549గా నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.950 కోట్ల విలువైన షేర్లు, ఆఫర్ ఫర్ సెల్ ద్వారా 3.8 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. కనీసం 27 షేర్లకు (లాట్) దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రూ.14,823 అవసరం అవుతాయి. గురుగావ్‌కు చెందిన ఫిన్టిక్ సంస్థ మొబిక్విక్ ఐపీఓ




ధరల శ్రేణిని రూ.265-278గా నిర్ణయించారు. తాజా షేర్ల జారీ ద్వారా ఈ పబ్లిక్ ఇష్యూ జరగనుంది. ఐపిఒ ద్వారా రూ.572 కోట్లు కంపెనీ సమీకరించనుంది. ఈ నిధులను ఫైనాన్షియల్,పేమెంట్ సర్వీసెస్ వృద్ధికి, మెషిన్ లెర్నింగ్, ఏఐ అందిపుచ్చుకోవడంతో పాటు టెక్నాలజీ మెరుగునకు, సాధారణ సాంకేతిక అవసరాలకు వినియోగం అవుతుంది. అయితే, తొలి గంటలోనే ఈ ఐపీఓ పూర్తిగా సబ్‌స్ట్రైయిట్ అవ్వడంవిశేషం. మొత్తం 1.18 కోట్ల షేర్లకుగానూ 1.39 కోట్ల బిడ్లు దాఖలు కావాల్సి ఉంది. ఫ్యాషన్ బ్రాండ్ సంస్థ పర్పుల్ యూనైటెడ్ సేల్స్ కంపెనీ బుక్ బిల్డ్ ఇష్యూ ద్వారా రూ.32.8 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.121-రూ.126గా నిర్ణయించింది.

## సెన్సెక్స్, నిఫ్టీల్లో మందగమనం


**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు రోజంతా తీవ్ర ఒడుదొడుకులకు లోనయ్యాయి. రెండో రోజూ రోజూ ముగిశాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్ టెల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలవగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్బీఐలో విక్రయాలు సూచీలపై ఒత్తిడి తెచ్చాయి. సెన్సెక్స్ ఉదయం 81,568.39 పాయింట్ల వద్ద ప్రారంభమై కాసేపటికే స్వల్ప నష్టాల్లోకి జారుకొని తర్వాత లాభాల్లో కదలాడింది. ఇంట్రాడేలో 81,742,37 వద్ద గరిష్ఠాన్ని తాకాయి, చివరికి 16 పాయింట్ల లాభంలో 81,526,14 వద్ద ముగిసింది. నిఫ్టీ 31,75 పాయింట్లు లాభంలో 24,641.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84,84 గా ఉంది. సెన్సెక్స్ 30 (సెన్సెక్స్ 30) సూచీలో బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ డిజైన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఇన్ఫోసిస్, మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడ్డాయి. జేఎస్ డబ్ల్యూ




స్టీల్, అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, ఎస్బీఐ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.81 డాలర్లు వద్ద, బంగారం ఔన్సు 2,725.80 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## నిసుస్ ఫైనాన్స్ లిస్టింగ్ భేష్

**ముంబై, డిసెంబరు 11:** నిసుస్ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీ ఐపీవో దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.114.24 కోట్లను విజయవంతంగా సమీకరించింది. ఈ క్రమంలో రూ.101.62 కోట్ల కోసం 56.46 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయగా, మిగిలిన మొత్తాన్ని కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ రూపంలో రైజ్ చేసింది. కంపెనీ ఐపీవో రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం డిసెంబర్ 4 నుంచి 6 వరకు అందుబాటులో ఉంది. అయితే బుధవారం బీఎస్ఈ ఎస్ఎమ్ఈ కేటగిరీలో విజయవంతంగా కంపెనీ షేర్లు 25 శాతం ప్రీమియం ధరకు లిస్ట్‌అయ్యాయి. ఈ క్రమంలో కంపెనీ షేర్లు ఒక్కోటి రూ.225 రేటు వద్ద జాబితా చేయబడ్డాయి. కంపెనీ ఇష్యూ కోసం ఐపీవో ప్రైస్ బ్యాండ్ ధరను రూ.170-180గా నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఎవరైనా రిటైల్ ఇన్వెస్టర్ కంపెనీ ఐపీవోలో పాల్గొనటానికి కనీసం ఒక లాట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇక్కడ లాట్ పరిమాణాన్ని కంపెనీ 800 షేర్లుగా నిర్ణయించటంతో కనీసం రూ.1,44,000 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. అలాగే కంపెనీ ఈ క్రమంలో యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.32.21 కోట్లను విజయవంతంగా సమీకరించింది. యాంకర్ ఇన్వెస్టర్లకు 50 శాతం షేర్ల లాకిన్ పిరియడ్ జనవరి 8, 2025గా ఉంది. కంపెనీ ప్రమోటర్లుగా ఉన్న అమిత్ అనిల్ గోయెంకా, మృదుల అమిత్ గోయెంకా ఉన్నారు. వీరికి కంపెనీలో ఐపీవో ఫ్లోట్ చేయటానికి ముందు 99.74 శాతం వాటా ఉండగా అది ప్రస్తుతం 73.22 శాతానికి తగ్గించబడింది. కంపెనీ ఐపీవో గ్రేమార్కెట్లో 50 శాతానికి పైగా ప్రీమియం రేటుపలకగా.. వాస్తవానికి అంతకంటే తక్కువ వద్ద లిస్ట్ అయ్యింది. నాన్ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 451 రెట్లు, రిటైల్ ఇన్వెస్టర్ల కేటగిరీ 140 సార్లు సబ్‌స్క్రిప్షన్ చూడగా, క్యూఐబిలు తమ కోసం రిజర్వు చేసిన భాగానికి 94 రెట్లు కొనుగోళ్లను చూసింది. కంపెనీ ఐపీవో నుంచి సమీకరించిన మొత్తాన్ని నికర ఆదాయం ఐఎఫ్ఎస్‌సి గిఫ్ట్ సిటీ, డిఐఎఫ్‌సి దుబాయ్, ఎఫ్ఎస్‌సి మారిషస్‌లో ఫండ్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేయడానికి ఉపయోగించాలని చూస్తోంది. అలాగే కొంత భాగాన్ని సాధారణ కార్పొరేట్




ప్రయోజనాలకోసం ఉపయోగించనుంది.కంపెనీ వ్యాపారం 2013లో స్థాపించబడిన నిసుస్ ఫైనాన్స్ సర్వీసెస్ కంపెనీ లావాదేవీల సలహా, ఫండ్ అండ్ అసెట్ మేనేజ్‌మెంట్, ప్రైవేట్ ఈక్విటీ, వెంచర్ డెట్, కేపిటల్ సొల్యూషన్స్ తో సహా ఆర్థిక పరిష్కారాలను అందిస్తోంది.

## ఆర్‌బిఐ కొత్త గవర్నర్ బాధ్యతల స్వీకారం


**రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** నూతన గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా (సంజయ్ మల్హోత్రా) బాధ్యతలు స్వీకరించారు. ఆర్బీఐ 26వ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన సంజయ్, వచ్చే మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గతంలో శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా పనిచేశారు. డిసెంబర్ 10లో ఆర్బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్ పదవీ కాలం ముగిసింది. కొత్త గవర్నర్ నియామకానికి కేబినెట్ నియామకాల కమిటీ ఆమో దం ఆఫర్ సంజయ్‌ని కొత్త గవర్నర్‌గా కేంద్రం నియమించింది. సంజయ్ మల్హోత్రా 1990 బ్యాచ్ రాజస్థాన్ బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి, ఐఐటీ కాన్పూర్‌లో కంప్యూటర్ సైన్స్‌లో ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. ఆయన అమెరికాలోని ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీలో మాస్టర్స్ అభ్యసించారు. విద్యుత్, ఆర్థిక, పన్నులు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సైన్స్ తదితర రంగాల్లో మూడు దశాబ్దాల పాటు సేవలందించారు. ఆర్‌బిఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలోని విభాగం కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక, పన్నుల విషయంలో



అపారమైన అనుభవం ఉంది. ఆర్థిక, ట్యాక్సేషన్‌లోనూ పట్టు ఉంది. ప్రత్యక్ష, పరోక్ష పన్నులకు సంబంధించిన విధాన రూపకల్పనలోనూ ఆయన కీలకంగా వ్యవహరించారు.

## ఢిల్లీలో టెస్లా షోరూమ్!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** టెక్ దిగ్గజం టెస్లా ఢిల్లీలో అడుగుపెట్టేందుకు ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. పోరూమ్ కోసం రాజధానిలో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇప్పటికే అమెరికాకు చెందిన సంస్థ వెల్లడించింది. వాస్తవానికి ఈయేడాది మొదట్లో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను అది పక్కన పెట్టేసింది. కానీ, ఇప్పుడు అది పునరాలోచనలో పడినట్లు తెలిసింది. ఈయేడాది ఏప్రిల్‌లో మాస్క్ (ఎలోన్ మస్క్) ఓ సందర్భంలో మాట్లాడుతూ, తాను భారత్ పర్యటనలో ప్రధానిమోదీతో భేటీ కానున్నట్లు వెల్లడించారు. ఆ సమయంలో భారత్‌లో దాదాపు రూ.25 వేల కోట్ల పెట్టుబడులు ప్రకటించే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. కానీ, ఆ తర్వాత టెస్లా విక్రయాలు కుంగడంతో 10 శాతం మంది సిబ్బందిని తొలగించాలని కంపెనీ నిర్ణయించింది. అదే సమయంలో భారత్‌లో పెట్టుబడుల ప్రణాళికను పక్కన పెట్టింది. తాజాగా కొన్ని నెలల నుంచి ఢిల్లీలో టెస్లా షోరూమ్ కోసం వేట మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అంతేకాదు డీఎల్‌ఎఫ్ కూడా చర్చలు చేపట్టింది. ఇవి ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నాయి. అదే సమయంలో మిగిలిన రియల్ ఎస్టేట్ దిగ్గజాలతో కూడా ఆ సంస్థ సంప్రదింపులు ప్రదర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 3,000 నుండి 5,000 చదరపు మీటర్ల స్పేస్ కోసం ఆ సంస్థ యత్నిస్తోంది. ఇక్కడ కన్జ్యూమర్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తోంది. దీనికి మూడు రెట్ల తేదీ డెలివరీ, సర్వీస్ సెంటర్లు నిర్వహించేందుకు వెతుకుతోందని సమాచారం. దక్షి ణ ఢిల్లీలోని డీఎల్‌ఎఫ్ అవెన్యూ మాల్, సైబర్ హబ్ ఆఫీస్, గురుగావ్‌లోని ఓ రిటైల్ కాంప్లెక్స్ దాని పరిశీలనలోకి వచ్చాయి. అవెన్యూ మాల్లో ఇప్పటికే జపాన్‌కు



చెందిన యూనిక్లో, స్పెయిన్‌కు చెందిన మ్యాంగో, బ్రిటన్‌కు చెందిన మార్క్స్, స్పెన్సర్ ఔట్ లెట్స్ ఉన్నాయి. ఇక్కడ దాదాపు 8,000 చదరపు అడుగుల స్థలం ఉంది. ఈ అంశంపై టెస్లా, డీఎల్‌ఎఫ్ స్పందించలేదు.

## కోకాకోలాలో వాటా సేల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** ప్రముఖ శీతల పానీయాల సంస్థ కోకాకోల సంస్థ దేశీయంగా తమ బాట్లింగ్ సంస్థలో వాటాలను విక్రయించింది. హిందుస్థాన్ కోకాకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 40 (జూబిలెంట్ షార్టిస్ (గ్రూప్) విక్రయించబడింది. ఈ మేరకు ఇరు సంస్థలు బుధవారం ఓ సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. ఈ డీల్‌కు సంబంధించిన ఆర్థిక వివరాలను మాత్రం ఇరు సంస్థలు వెల్లడించలేదు. ఈ ఒప్పందం విలువ సుమారు రూ.10వేల కోట్లు కథనాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా శీతలపానీయాలను విక్రయిస్తున్న కోకాకోలాకు భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్. దేశీయంగా థంబ్సప్, సైట్ వంటి సాఫ్ట్ డింక్లు విక్రయిస్తోంది. ఈ బ్రాండ్ల బాటిలింగ్. విక్రయాలను హెచ్సీబీ ఎల్ చూస్తోంది. అయితే, అంతర్జాతీయంగా అసెట్ లైట్ స్ట్రాటజీని కోకాకోలా అనుసరిస్తోంది. ఇందులో భాగంగా తన




వాటాలను విక్రయిస్తోంది. మరో శీతల పానీయ సంస్థ పెప్సీకో తన బాట్లింగ్ ఆపరేషనను దేశీయంగా వరుడి బేవరేజెలు అప్పగించింది. అదే తరహాలో కోకాకోలా తన వాటాలను విక్రయించడం. జూబిలెంట్ ఫుడ్‌వర్క్స్ పేరుతో దేశీయంగా డామినోస్ పిజ్జా, డంకిన్ వంటి అంతర్జాతీయ బ్రాండ్‌లతో పాటు హాంగ్స్ కిచెన్ వంటి సొంత బ్రాండ్‌లను జూబిలెంట్ భారతీయ గ్రూప్ నిర్వహిస్తోంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.